ప్రజాశక్తి

Vol. 1, no. 346

(Nov. 24, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 346

(Nov. 24, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd No 4486

20 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 24–11–46 ఆదివారం [సంచిక 346

ఈ సంచికలో

కొట్లాటలు విదేశ ప్రభుత్వానికే లాభం

ఆటంబాంబువలె అందరినీ నాశనంచేస్తాయి

కాంగ్రెసు మహాసభలో ఆచార్య కృపలానీ అధ్యక్షోపన్యాసం



మీరట్, నవంబరు 23

ఈవేళ 54వ అఖిలభారత కాంగ్రెసు మహాసభ ఇక్కడ ప్రారంభమైంది. ఆచార్య కృపలానీ తన అధ్యక్షోపన్యాసంలో యిలా చెప్పారు :

"1942 లో కాంగ్రెస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాడిని ఎదుర్కొనియుండకపోతే, యీనాడు మనమింత ఉచ్ఛస్థితిలో ఉండేవారంకాము. సంపూర్ణ స్వాతంత్ర్యం మన కింకా లభించనిమాట నిజమే; కాని, మన నాయకులు అధికారస్థానాల్లో ప్రవేశించారు. విదేశీ పరిపాలన ఇంకా అంతంకానిమాట నిజమే; కాని అది అంతమయేరోజు దగ్గర కొచ్చింది.

పాత వ్యవస్థను నిర్మూలించ నక్కర్లేదట

"మన విప్లవోద్యమం అహింసావిధానం మీద ఆధారపడి ఉంది. చరిత్రలో యింత ఉత్తమవిధానం లేదు. సాధారణంగా, రాజకీయ విప్లవాలు పాత వ్యవస్థను నిర్మూలించడానికి పూనుకున్నాయి. అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని ప్రయత్నించాయి. ఆ తర్వాతనే, నిర్మాణయుతమైన కార్యక్రమం ప్రారంభమవుతూ ఉండేది. కాని, ఈ పద్ధతి వల్ల అనేక కొత్తవిప్లవాలు అవసరమయ్యాయి. వాటి తర్వాతగాని నిర్మాణయుత కార్యక్రమం ప్రారంభంకాలేదు. అంతర్యుద్ధాలకూ నియంత[illegible] ...సింప. వీటి వల్ల [illegible] ...ంగం వా[illegible] ...దొట్లు

తెలివితేటలతో, నైపుణ్యంతో, వుపయోగించుకొంటూంది. హిందువులు, ముస్లింలు వేర్వేరు జాతులనుకోవడం చరిత్రకు, శాస్త్రానికి, ప్రకృతికికూడా విరుద్ధం. వారి వాంఛలు - (సాంఘిక - రాజకీయ - ఆర్థిక -) ఒకేవిధమైనవి. భేదాలేమైనావుంటే, అతి సులభంగా పరిష్కరించుకోవచ్చు.

"నేడు హిందూ – ముస్లిం వైషమ్యాలు చాల తీవ్రదశకు, చాల నీచదశకుకూడా, వచ్చాయి. అయితే వెంటనే ప్రమాదం జరక్కుండా చూడడానికి ప్రజాతంత్ర సూత్రాలకు, జాతీయతకు, విరుద్ధమైన రాజీలు మాత్రం చేసుకోవద్దని నేను నాయకుల్ని హెచ్చరిస్తున్నాను.

హిందూ – ముస్లిం కొట్లాటలు అందరినీ నాశంచేస్తాయి

"ఈమధ్య నేను తూర్పుబెంగాలలోను, బీహారులోను సంచారం చేశాను. తూర్పు బెంగాల్లో జరిగిన ఘాతుక చర్యలకు కారణం దౌర్జన్యం ద్వారా పాకిస్తాన్ సాధించవచ్చుననే అభిప్రాయాన్ని ప్రజల్లో కొందరు ప్రచారంచేయడమే. ఇలాజరిగితే అన్ని మతాలవారికి కూడా ప్రమాదం కలుగుతుంది. అయితే, ప్రతీకారం చేయడం కూడా హానికరమే. బీహారులో యిలాగే జరిగింది. మొదటజరిగే దౌర్జన్యంవల్లగాని, తర్వాత ప్రతీకార చర్యలవల్లగాని, అమాయకులైన బీద ప్రజలే ఎక్కువగా బాధపడతారు. కొట్లాటలను రెచ్చగొట్టిన దుర్మార్గులు మాత్రం స్వేచ్ఛగానే తిరుగుతారు. హిందూ-ముస్లిం సమస్యను పరిష్కరించడానికి దౌర్జన్య విధానం అవలంబిస్తే అది ఆటంబాంబువలె హిందువుల్నీ, ముస్లింలనూకూడా నాశనం చేస్తుంది.

పరిస్థితులిలాగే ఉంటే

"ఇప్పటిమాదిరిగానే దౌర్జన్యం జరుపుకుంటూఉంటే, చివరకు కాంగ్రెస్‌గాని, ముస్లింలీగుగాని తమ అనుచరుల్ని అదుపు ఆజ్ఞలలో పెట్టలేకపోతాయి. బ్రిటిష్‌వాళ్ళు శాశ్వతంగా తుపాకులతో హిందువులమీద, ముస్లింలమీద కూడా పెత్తనం చెలాయిస్తూ ఉంటారు.

పోరాటం ఇక పనికిరాదట

"ఇంతవరకు విదేశీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తూవచ్చిన ఆందోళన పద్ధతులు ఇప్పటి పరిస్థితులకు పనికిరావు. పోరాటం తేవాలని మనమిప్పుడు ఆందోళన చేయకూడదు. ప్రజాప్రతినిధులే అధికారపదవులలో ఉన్నప్పుడు, వారిని చికాకుపెట్టరాదు. సానుభూతితో మన విమర్శనలన్నీ ఉండాలి. అటు ప్రభుత్వసభ్యులుకూడా, తాము ప్రజల సేవకుల మనుకోవాలిగాని, యజమానుల మని భావించకూడదు.

ప్రపంచశాంతికి ఇండియా తోడ్పాటు

"ప్రపంచంలో అన్నిదేశాలు సుహృద్భావంతోను, సహకార బుద్ధితోను, మెలగాలని మనం అంటాం. ఆయుధ విసర్జన, ప్రపంచ శాంతి కావాలంటాం. అయితే, ప్రపంచంలో సామ్రాజ్యవాదం ఉన్నంతకాలం, పై ఆశయాలకై ఎన్ని అంతర్జాతీయ సంస్థలున్నా, బలాఢ్య దేశాల కీలుబొమ్మలుగానే ఆ సంస్థలు ఉండిపోతాయి. పరాధీన దేశాలు ఉన్నంతకాలం యుద్ధాలు, ఘర్షణలు తప్పవు. అయినా మనం శక్తివంచన లేకుండా ప్రపంచశాంతికి అంతర్జాతీయ సమావేశాలద్వారా ప్రయత్నిస్తాం. అన్నిదేశాలతో స్నేహసంబంధాలుంచుకుంటాం."

నైజాం, తిరువాన్కూరు ప్రజలను బలపరచాలి

కాంగ్రెస్ తీర్మానంపై అతివాదుల దృక్పథం

కాంగ్రెస్‌నగర్, నవంబరు 22

మీరట్ కాంగ్రెస్ విషయనిర్ణయ సభ చాల నిరుత్సాహ వాతావరణంలో ఆరంభమయింది. ప్రేక్షకులు లేరు. పెండాల్ బయటకూడ జనం ఎక్కువగాలేరు. వచ్చినవారందరు ఈసమావేశం కేవలం వర్కింగ్ కమిటీ నిర్ణయాలను ఆమోదించడానికేకదా అని అంటున్నారు.

కాంగ్రెస్ తగాదాలపై తీర్మానం

ఈరోజు పండితనెహ్రూ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై పెద్ద తీర్మానాన్ని ప్రతిపాదించాడు. (తీర్మాన పాఠాలు రెండవ పేజీలో ప్రకటిస్తున్నాము.) పూర్వం ఎలా ఐక్యతతో స్వతంత్రానికై పోరాడారో, అలాగే అంతరంగిక విభేదాలన్నీ మాని ఇప్పుడూ పనిచేయాలని కాంగ్రెస్ వాదులను నెహ్రూ కోరాడు. ఆయనింకా ఇలాఅన్నాడు.

"మనలో మనకు అనుమానాలు, భయాలు ఉన్నవి. వీనిని తొలగించుకోవాలి. పరస్పర దూషణలతో మనం కలలుగంటూ వచ్చిన, దరిద్రం బాధలు లేని, భారతదేశాన్ని నిర్మించలేము. విదేశ పాలన పోవడం మాత్రమే మన ఆదర్శంకాదు. అది దేశసౌభాగ్య నిర్మాణమునికి సాధనం మాత్రమే.

పదవీ వ్యామోహంవల్ల తగాదాలు

ఈ తీర్మానంలో మూడు వంతులు జయప్రకాశ అంగీకరించలేనన్నాడు. "ఇప్పుడు కాంగ్రెస్‌లోని తగాదాలకు పదవీవ్యామోహం కారణం కాని, సిద్ధాంత విభేదాలు కావు. ఈ తగాదాలకు సోషలిస్టులు కారణమనుకుంటే, వారిని ఏపదవీ అంగీకరించవద్దని చెబుతాము" అని జయప్రకాశ్ అన్నాడు.

మాస్టర్ మోతాసింగు (పార్వర్డుబ్లాకు) ఇలా అన్నాడు. "తాత్కాలిక ప్రభుత్వంలో నెహ్రూ పటేల్ మొదలైనవారు రాజీనామా ఇవ్వాలి. మా ప్రత్యామ్నాయ ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆమోదించండి."

పోరాటంలేనిదే స్వతంత్రంగాదు

శిబన్‌లాల్ సాక్సేనా (అతివాది) మాట్లాడుతూ "భారతదేశం శాంతిపద్ధతులతో ఎన్నటికీ స్వతంత్రం సాధించలేదు. ప్రభుత్వంనుండి కాంగ్రెస్‌వాదులు రాజీనామాలివ్వా" లన్నాడు.

రాజీపద్ధతికి నెహ్రూ బలం

నెహ్రూ చర్చకు జవాబిస్తూ ఇలాఅన్నాడు. "ఎప్పుడూ రాజీ పనికిరాదంటే కుదరదు. మన పద్ధతిని మార్చుకుంటూ ఉండాలి. మీరు కోరితే 12 గంటల్లోగా మేము రాజీనామా ఇస్తాము. పోరాటం ప్రారంభిస్తాము. వేలమంది మనలను బలపరుస్తారు." అని ఒప్పుకుంటూకూడ అది ఐక్యతాబలాన్ని చేకూర్చదని నెహ్రూ అన్నాడు. వాస్తవంలో పోరాటం మాత్రమే ఐక్యత చేకూర్చగలదని ఈయన గమనించలేదు. తీర్మానం ఆమోదింపబడింది.

మతకలహాల నివారణకు స్వతంత్రమే మందు

తర్వాత మతకలహాలను గూర్చి తీర్మానాన్ని పండిత గోవిందవల్లభపంతు ఉపపాదిస్తూ ఇలా అన్నారు.

"మత కలహాలు పోవాలంటే స్వతంత్రమే మార్గం. ప్రజలు స్వతంత్ర పోరాటాన్ని మతావేశంవైపు మరల్చరాదు. స్వతంత్రం సాధించే సమయంలో మనలో మనం పశుకృత్యాలకు దిగడం సిగ్గుచేటు. ఈతగాదాలు రెచ్చగొట్టేవారు దేశశత్రువులు. పాకిస్తాన్ కాని, అఖండ హిందూస్తాన్ కాని ఖూనీలతో ఏర్పడదు. ఈ కలహాలలోకూడ, హిందూముస్లిం ఐక్యతకు చెందిన ఘ[illegible]...

స్వాతంత్ర్యం సాధించేవరకూ పోరాటం సాగిస్తాం

కాంగ్రెస్ వర్కింగు కమిటీ తీర్మానం

మీరట్, నవం, 21

కాంగ్రెస్ వర్కింగుకమిటీ ఈ దిగువ తీర్మానాలు చేసింది:

"యుద్ధాలు, పోరాటాలు, భీభత్సాలమధ్య గడచిన ఆరు నిండుసంవత్సరాల అనంతరం కాంగ్రెస్ తిరిగి సమావేశం అవుతూంది. భారతదేశం యొక్క, భారతీయులయొక్క స్వాతంత్ర్యంకోసం జరిగిన పోరాటాలలో మరణించినవారికీ, బాధలుపడినవారికీ ఈ సమావేశం సానుభూతిని తెలుపుతూంది.

"ప్రపంచయుద్ధం సాగుతూన్న ఈకాలములో విదేశీ సామ్రాజ్యవాదులు మన భారత ప్రజల స్వాతంత్ర్యకాంక్షను కఠోరపద్ధతులతో అణచివేయడానికే చూసారు. కాని, ప్రజలు ప్రతిఘటించి తమశక్తిని చూపారు. ప్రభుత్వంయొక్క చేతగానితనం దేశంలో కరువుకి కారణమై లక్షలమందిని పొట్టపెట్టుకుంది. యుద్ధం ముగిసినా ప్రపంచానికి శాంతి దొరకలేదు. భయంకరమైన అటంబాంబు ఈనాటి ప్రపంచ వ్యవస్థలోని విధ్వంసక శక్తుల్ని సూచితం చేసింది. జాతుల స్వాతంత్ర్యాన్నీ, మానవుని సమానత్వాన్నీ అంగీకరించలేకుంటే నాగరికతకు ఆఖరు రోజులు సంప్రాప్తమైనాయని చెప్పొచ్చు.

"ఇతర ప్రదేశాలలో మాదిరిగానే భారతదేశంలోకూడా శాంతి, స్వాతంత్ర్యాలు నెలకొనకుండా విద్రోహశక్తులు అడ్డుపడుతున్నాయి. జాతుల స్వాతంత్ర్యాన్నీ, సహకారాన్నీ కాంగ్రెసు కోరుతూంది. పరాధీన జాతుల స్వాతంత్ర్యం నేడు భారతదేశంమీద ఆధారపడివుంది. భారత సమస్యసాధించబడితే ప్రపంచంలో శాంతి అభివృద్ధి నెలకొంటుంది. కావున భారతదేశం సంపూర్ణ స్వాతంత్ర్యంపొందాలి. శాంతి, స్వాతంత్ర్య అభివృద్ధులకై మిగిలిన దేశాలతో సమాన హోదాలో పని చేయగలిగేటందుకై స్వాతంత్ర్యం సంపాదించేవరకూ కాంగ్రెసు పోరాడుతుంది.

"కాంగ్రెసు ఈ ఆదర్శంతోనే గత 60 ఏళ్ళుగా పనిచేసింది. పోరాటాలు నడిపి ప్రజాశక్తిని దృఢపరిచింది. ఈనాడు అంతరిక కలహాలమధ్య ఆదర్శాలు పలచనఅవుతూన్నా కాంగ్రెసు సంస్థ తన విశ్వాసాన్ని కోల్పోవలేదు. బలహీనత, ఆత్మసంతృప్తి, పెద్దవాళ్ల తొక్కుడువలన మనకు అందుబాటులోకి వచ్చినస్వాతంత్ర్యాన్ని చేయిలార పోగొట్టుకోగలం.

"కావున, పరస్పర పోరాటంమాని భారతీయులు ఐకమత్యంతో అంతశ్శత్రువులను, బహిశ్శత్రువులను ఎదుర్కోవాలని కాంగ్రెసు కోరుతూంది. మన పోరాటం ఇంకా ముగియలేదు. ఇంకా ఎన్నో త్యాగాలు చేయవలసివుంది."

సంస్థానాలపై తీర్మానం

"సంస్థానాల సమస్యను భారత సమస్యలో ఒక భాగంగా కాంగ్రెసు ఎప్పుడూ తలుస్తూంది. భారత స్వాతంత్ర్యం సాధించబడబోతూన్న ఈ సమయంలో ఈ సమస్య మరింత ప్రాధాన్యత వహిస్తుంది. భారత సంస్థానాధిపతులలో చాల కొద్దిమంది దేశంలో వస్తూన్న మార్పులకుఅనుగుణంగా కొంతవరకు సర్దుకుపోడుకు ప్రయత్నించేరు.

"కాని చాలమంది సంస్థానాధిపతులు, కాలం కలిగించడానికి బదులు, ప్రజల రాజకీయ వాంఛల్ని అణచివేస్తున్నారు. ఇది సంస్థానప్రజల, భారతప్రజల స్వాతంత్ర్య వాంఛకు వ్యతిరేకం. కొన్ని పెద్ద సంస్థానాలే ఇటువంటి దురంత నీతిని అవలంబిస్తున్నాయి.

"రాజకీయశాఖ భారత ప్రభుత్వం చేతిలో గాక రాజ ప్రతినిధి చేతిలో వుండి సంస్థాన ప్రజల ఇచ్ఛలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూంది.

"రాజకీయశాఖ భారత ప్రభుత్వం అధీనంలోనే పనిచెయ్యాలని కాంగ్రెస్ కోరిక.

"సంస్థానాలు కొన్ని ఫెడరేషన్‌గా చేరాలనేనిర్ణయాలకు సంస్థానప్రజల సమ్మతి లేకపోతే కాంగ్రెసు ఎప్పుడూ అంగీకరించదు. సంస్థానాలకు సంబంధించిన ఏనిర్ణయమైనా సంస్థాన ప్రజాప్రతినిధుల చేతనే జరపబడాలని కాంగ్రెసు అభిప్రాయం. రాజ్యాంగ సభలో పాల్గొనవలసిన సంస్థాన ప్రతినిధులు ప్రజలచేత ఎన్నుకోబడాలి.

"సంస్థానాలలో జయప్రదమౌతున్న స్వాతంత్ర్య పోరాటం భారతదేశం సాగిస్తూన్న మహత్తర పోరాటంలో ఒకభాగమే అని కాంగ్రెసు భావిస్తూంది. అందుచేత సంస్థానాలలో పౌరసత్వహక్కులను, బాధ్యతాయుత ప్రభుత్వాలను స్థాపించడానికై ప్రజలు చేస్తూన్న ప్రయత్నాలకు సానుభూతి తెలుపుతూంది.

కాశ్మీర్ నిర్బంధవిధాన నిరసన

"కాశ్మీర్ అధికారులు ప్రజలకు పౌరసత్వహక్కులు లేకుండాచేసి, వారిని అణచేటందుకై చేస్తూన్న పనులను కాంగ్రెసు ఇదివరకే అనంగీకారం చూపింది. కాశ్మీర వ్యవహారాలను విచారణ చేసేటందుకు వర్కింగ్ కమిటీ ఒక ఉపసంఘాన్ని వేసి, వారికి తోడ్పడవలసిందని సంస్థానాధికారులను కోరింది. కాని, వారి సమాధానం సంతృప్తికరంగా లేదు. పైగా సంస్థానంలో ఎన్నికలు సరిగ్గా జరక్కుండా కాశ్మీర్ జాతీయ మహాసభ వారి ఎన్నికలకమిటీసభ్యులను అరెస్టుచేశారు. ప్రజాభిప్రాయాన్ని ఈవిధంగా ధిక్కరించడాన్ని ఈ కమిటీ ఖండిస్తూవుంది. కమిటీ తన తీర్మానాన్ని ఆచరణలో పెట్టడానికి శీఘ్రంగానే చర్య తీసుకుంటుంది."

రచయితలకు విజ్ఞప్తి

ప్రస్తుతం దేశాన్ని కల్లోలపరుస్తున్న సమస్యలపైన-ముఖ్యంగా కార్మికుల రైతుల పోరాటాలను, సంస్థానప్రజల పోరాటాలను చిత్రించేగేయాలు, హిందూ-ముస్లిం ఐక్యతను ప్రబోధించే గేయాలు కావాలి. ప్రచారానికి సులభంగా అర్థమయ్యే శైలిలో, అందుబాటులో ఉండే పద్ధతిలో గేయాలు ఉండాలి. డిసెంబరు 1వ తేదీలోగా ఈ క్రింది అడ్రసుకు గేయాలు పంపి మాకు సహకార మొనర్పు రచయితలను ప్రార్థిస్తున్నాము. త్వరలో ఈ గేయాలను ఒక సంపుటిగా ప్రచురిస్తాం.

— ఎడిటర్

ప్రజాశక్తి ప్రచురణాలయం,
మొగల్‌రాజపురం - బెజవాడ.

ఆహార సప్లైలు హెచ్చాయి

గ్రామ పట్వారీ తొలగింపబడ్డాడు

వరంగల్ జిల్లా రైతుల విజయం

(మా విలేఖరి)

వరంగల్, నవంబరు 21

వరంగల్ చుట్టుపట్ల గ్రామాల రైతులు నాగరి బిళ్ళలు, బట్ట, బొస్సలు మొదలైన జీవితావసర వస్తువులు లేక యిబ్బందులు పడుతున్నారు. వీటికి తోడుగా గ్రామ పట్వారీలు లెవీ ధాన్యపు వసూళ్ళ డబ్బు ఇవ్వక, వెట్టి చేయించుకుని, భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుని రైతులను పీల్చి పిప్పి చేస్తున్నారు

చివరకు 19-11-46న వరంగల్‌లో [చుట్టుపట్లు 10 గ్రామాలనుంచి] రైతులు ప్రదర్శనం జరిపారు. జోరున వర్షం కురుస్తున్నా 500 మంది ఊరేగింపులో పాల్గొన్నారు. ఇనుము కావాలి, బట్టకావాలి, జొన్న,బియ్యం కావాలి. పట్వారీజులుం నశించాలి. లెవీ డబ్బు చెల్లించాలి, పనికిమాలిన సంస్కరణలు పోవాలి, ఆంధ్రమహాసభకు జై, ఎర్రజండాకు జై అనే నినాదాలిచ్చుకుంటూ జిల్లా అధికారి వద్దకు వెళ్ళారు.

పోలీసులు "ఇనుము వగైరా కావాలంటే అడగరాదా? ఈ ప్రదర్శనా లెందుకూ, ఆంధ్రమహాసభ ఎందుకూ?" అని అడ్డ తగిలారు. కొంతమంది ప్రజావ్యతిరేకులు "మీరు ఈ ఊరేగింపు మానండి. వారే వస్తాయి" అని విరిగిపడి పోయినారు. వీటన్నిటినీ లెక్కచేయక ఊరేగింపు ముందుకు సాగిపోయింది.

జిల్లా ప్రధాన అధికారి లేనందున, రైతులు తహసిల్‌దారువద్దకు వెళ్ళారు. రైతాంగపు ఉత్సాహం, ఐక్యత చూచి తహసిల్‌దారు వెంటనే లొంగివచ్చారు.

మడికొండ గ్రామానికి 150 బస్తాలనుంచి 350కు జొన్నలు, 5000 కట్టలు సప్లయికి వెంటనే హుకుం జారీ చేశారు. అదిగాకనే షాపకపల్లి, ఉనికిచెర్ల, తిమ్మాపురం, మామునూరు గ్రామాలకు కూడా కోటాలను హెచ్చించారు. మలకపల్లిపట్వారీనిసస్పెండు చేశారు. మాడికొండ చెరువులోని నీరును తీసి, పంటవేయకూడదని ఆర్డరు పంపారు.

ఇది ఐక్యతతో రైతాంగం సాధించిన విజయం.

(మొదటి పేజీ తరువాయి)

తీర్మానాన్ని బలపరుస్తూ రాజేంద్రబాబు ఇలాఅన్నారు: "మతగాదాలకు ముఖ్యకారణం రెండుజాతుల సిద్ధాంత ప్రచారం. దేశ నైతికబలం తగ్గిపోయింది. తూర్పు బెంగాలుకు ఎదురు దెబ్బతీసే ప్రయత్నాలను కాంగ్రెసువాదులు ఆపలేకపోయ్యారు. కాంగ్రెసువాదులకిది పరీక్షా సమయం. ఈ మతకలహాలను వారు ఆపాలి. గాంధీ టోపీలతో గాంధీకీజై అంటూ కొందరు మతకలహాలలో పాల్గొన్నారని విన్నాను. వారిని గూర్చివిచారణ జరిపి శిక్షించాలి"

పార్లమెంటరీ కార్యక్రమమే దీనికి కారణం

అన్వార్ హర్వానీ మాట్లాడుతూ మత కలహాలకు కారణం కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యక్రమ మవలంబించడమే. దీనిని వదలి తిరిగి పోరాట కార్యక్రమం ఆరంభించాలి" అన్నారు.

మహేశమిశ్ర, బ్రిటిష్ ప్రభుత్వం పోయేవరకు మతైక్యత సాధ్యంకాదు అన్నారు. ఈ తీర్మానం ఆమోదింపబడింది.

కాశ్మీర్, నైజాములలో నిర్బంధ విధానం

సంస్థానాలలో ప్రజాఉద్యమాలకు సానుభూతి తెలిపేతీర్మానం డాక్టర్ పట్టాభి ప్రవేశపెట్టారు. సంస్థానాలలోని కార్యవర్గాలలో ఒకచోట రాజుగారి కోసరిని ప్రజాప్రతినిధిగా చేర్చారన్నారు.

"సంస్థానాధిపతులలో అభివృద్ధినిరోధకమైన నిర్బంధవిధానం అవలంబిస్తున్నారు. ముఖ్యంగా కాశ్మీర్, హైదరాబాదులలో ఈ నిర్బంధవిధానం మరీ తీవ్రంగా ఉంది. నేటి ప్రజల అసంతృప్తిని సంస్థానాధిపతులు లెక్కచేయడంలేదు వస్తున్న మహోద్యమాన్ని ఆపడానికి వారు వ్యర్థప్రయత్నాలు చేస్తున్నారు. వీరా ప్రవాహంలో కొట్టుకొనిపోతారు."

తిరువాంకూరు ప్రజాపోరాటాలను బలపరచాలి

అరుణ అసఫాలీ ఈ తీర్మానానికి చాలా సవరణలు ప్రతిపాదించింది. కాశ్మీర్, తిరువాంకూరు మొదలయిన ప్రజాపోరాటాలకు నైతికబలమిచ్చి ఆ ప్రజలను బలపరచాలని కోరింది. నెహ్రూ కాశ్మీరంలో జరిగిన ప్రతిష్ఠాభంగాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెసేమీ పనిచేయలేదు. బ్రిటిష్ ప్రభుత్వం సంస్థానాలతో చేరి యిప్పుడు మరింత తీవ్రంగా ప్రజావ్యతిరేక కార్యక్రమం నడుపుతోంది. దాన్ని మనం ఎదుర్కోవాలి. పొలిటికల్ ఏజంట్లను తొలగించి. సార్వభౌమాధికారాలు ప్రజలకు అప్పగించేందుకు మనం పని చేయాలి." అని అరుణా అసఫాలీ కోరింది.

అసఫాలీ సవరణలన్నీ ఓటుకుపెట్టగా ఓడిపోయ్యాయి. పట్టాభి తీర్మానంపాసయింది

కాంగ్రెసు నిబంధనావళి మార్పు

కాంగ్రెసు ... మార్పు
లుచేసేంద ... కి
అధికా...

చిట్టివలసలో మూడువేల కార్మికుల సమ్మె

చిట్టివలస, నవంబరు 23

చిట్టివలస జూట్‌మిల్లు కార్మికులు మూడువేలమంది శుక్రవారం (22వ తే) ఉదయంనుండి సమ్మె చేస్తున్నారు.

జీతాలను నూటికి 40 వంతులు పెంచాలి, రూ 100/- బోనసు ఇవ్వాలి: పనినుండి తొలగించిన కార్మికులను తిరిగిచేర్చుకోవాలి. ఈ వాంఛలను కార్మికులు నవంబరు 8వ తేదీనే యజమానులకు తెలిపి, అవి తీర్చకపోతే సమ్మె చేస్తామని కూడ తెలియజేశారు. యజమానులు పలకనందువల్ల సమ్మె ప్రారంభమయింది.

పీపుల్సు ఏజ్ సంపాదకీయం ★

వజీరిస్థాన్ నాయకులతో మనస్నేహం బ్రిటన్‌కుగిట్టదు

సరిహద్దు ప్రాంతాలకు పండిత నెహ్రూ వెళ్ళి వస్తూనే, లార్డు వేవెల్ పరుగెత్తుక వెళ్ళాడు. ఎందుకీ అవసరం ఏర్పడింది? ఆయన కేం తెలిసింది?

మన పఠాన్ పొరుగు ప్రజలతో స్నేహ సంబంధాలు ఏర్పరచుకొనేందుకని నెహ్రూ వెళ్ళాడు. ముందుగా ఏర్పాట్లు జరిగిన ప్రకారం కొన్ని సంఘటనలు, మూకలు నెహ్రూను ఎదుర్కొన్నవి. పండిత నెహ్రూ సరిహద్దు విధానాన్ని సరిదిద్దాలన్న దృఢనిశ్చయంతోనే తిరిగి వచ్చాడు. మన పొరుగున నున్న సరిహద్దు ప్రజలతో స్నేహ సద్భావ సంబంధాలకు పునాదివేయడంకోసం నిజమైన పఠాన్ కొండజాతుల ప్రతినిధుల మహాసభను జరిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ విషయం న్యూఢిల్లీలో అందరికీ తెలుసు.

అసలు నెహ్రూ సరిహద్దు ప్రాంతానికే రాగూడదన్న సరిహద్దురాష్ట్ర గవర్నర్‌కు ఇదంతా సరిపడలేదు. సామాన్య సరిహద్దు కొండజాతి ప్రజలిలా అనుకుంటున్నారు. బ్రిటిష్ ఉద్యోగులతో కలిసి పండిత నెహ్రూ వచ్చాడెందుకు? అందులోను మాలిక్‌లని పేరు పెట్టుకున్న బ్రిటిష్ ఏజంట్లను కలుసుకోవడమెందుకు. స్నేహభావంతో ఆయన్ని కలుసుకొనేందుకు నిజమైన బ్రిటిష్ వ్యతిరేక పఠాన్ నాయకులు సంసిద్ధత కనబరచారు గదా? ఇదీ పఠాన్‌సామాన్యప్రజలఆందోళన. అలాంటి భావాలు పెరిగిపోకుండా ఆపేందుకు, కొండజాతి ప్రాంతాలలోని బ్రిటిష్ ఏజంట్లను బలపరిచేందుకు, బ్రిటిష్ గవర్నరును ఈ ఇబ్బందినుండి కాపాడేందుకు వైస్రాయి గబగబావెళ్ళాడు.

నెహ్రూ కార్యక్రమం వేవెలుకు ఇష్టంలేదు

బ్రిటిష్ ప్రభుత్వానికి సంస్థానాలుముఖ్యం. లంచాలిచ్చి, విభేదాలు కల్పించి పాలించడం బ్రిటిష్‌విధానంలో ప్రధానవిషయాలు. అందువల్లనేవారు పఠాన్‌నుండి పఠానునుచీల్చారు. ఆఫ్ఘనిస్తాన్‌ను కేవలం తమ కీలుబొమ్మగా చేసారు. సోవియట్‌కు వ్యతిరేకంగాపఠాన్ భూమిని తమ సైనికకేంద్రంగా ఉంచుకోవడమే బ్రిటన్‌కోరిక. ఇక పండిత నెహ్రూ, పఠాన్‌లతోనే కాక, మరికొంత ముందుకుపోయి సోవియట్ రష్యాతోకూడ స్నేహం సంబంధ మేర్పరుచుకోవాలంటున్నాడు. ఇది బ్రిటన్ వాంఛకు పూర్తిగా వ్యతిరేకమైంది.

బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని విడిచిపోతున్నదని, భారతీయులు తమ వారసులౌతున్నారని, భారతదేశ పక్షంగా నెహ్రూ మాట్లాడుతున్నాడని కొండజాతిప్రజలెక్కడ భావిస్తారోఅని వైస్రాయి అక్కడికి పరుగెత్తాడు. పాత బ్రిటిష్ ఏజంట్ల కందరికి కర్తవ్యబోధనం చేసివచ్చాడు.

వైస్రాయి ఉపన్యాసాల ఎత్తులు

వైస్రాయి యధాప్రకారం దర్బారులో ఉపన్యాసాలిచ్చాడు. నెహ్రూ దూషణలు, రాళ్ళవర్షం కురిపించిన బ్రిటిష్ అనుచరుల కార్యాలలాగే, వైస్రాయి మాటలు భారత స్వతంత్రానికి దెబ్బకొట్టడానికే పూనుకున్నాయి. "మీరెంతో గర్వపడుతూ మీ స్వతంత్రాన్ని అనుభవిస్తున్నారు........ మీ పూర్వీకులు బ్రిటిష్ ప్రభుత్వంతో చేసుకున్న ఒడంబడికలలో మీ స్వతంత్రానికి హామీ ఉంది" అని వేవెల్ అన్నాడు. అదెలాంటి స్వతంత్రమో అందరికీ తెలుసు. ఆ ప్రాంతమంతటా సేనానివేశనాలు ఏర్పరచి పఠాన్ గ్రామాలపై విమానదాడులు రోజువారీగా జరపడం మనం చూస్తున్నాము.

బ్రిటిష్ పెన్షన్లు తినే మాలిక్‌ల నాటకం

వైస్రాయి తగాదా రెచ్చగొడుతున్నాడు

తర్వాత యథార్థమేమిటో వేవెల్ చెప్పాడు;

"మిమ్ములను ఏ రాజకీయ పార్టీకో ఇచ్చివేయాలని మా ఉద్దేశ్యం కాదు." మీకు ముందే హెచ్చరిక ఇస్తాము. అప్పుడు మీరు "భావి భారత ప్రభుత్వంతో క్రొత్తఒడంబడిక షరతులవిషయం రాయబారాలు నడపడానికి సిద్ధపడాలి.

బ్రిటిష్‌వైస్రాయి ప్రశ్నించగా స్వతంత్రులన్న పేరుతో పఠాన్‌నాయకులని పిలవబడే ఆ ఏజంట్లందరూ తమ భావాలనే ప్రకటించారని తలలూపారు. తమకు కొన్ని కొత్త మాటలు, కొత్త కార్యక్రమం తమ బ్రిటిష్ యజమాని చూపించాడు.

తాము బ్రిటిష్ ప్రభుత్వంతో మాత్రమే ఒడంబడికలు చేసుకున్నామని, భారత ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించడం తమ కిష్టంలేదని ఆమాలిక్‌లు చెప్పారు. హిందూ-ముస్లిం విభేదాలు సరిగా పరిష్కారమయ్యేవరకు" తాము రాయబారాలకు దిగడం తగదనుకొన్నట్లు చెప్పారు. వైస్రాయి తమ 'వీటో'ను సమర్థించుకున్నట్లే సరీగా చెప్పారు. బ్రిటిష్ కీలుబొమ్మలైన సంస్థానాధిపతులు తాము ఇండియన్‌యూనియన్‌లోచేరకుండా స్వతంత్రంగా బ్రిటిష్ ప్రభుత్వంతో సంబంధం పెట్టుకుంటామని చెబుతున్నట్లే యీ మాటలుకూడ వున్నవి. ఈ కొత్త యుగంలో తమ చేతినుండి భారతదేశం జారిపోకుండా బ్రిటిష్‌రాయబారులు ఈఎత్తుల మీద ఆధారపడే తమ ప్రణాళికను పూర్తిగా తయారుచేశారు.

ముస్లింమిత్రులు పొరబడరాదు

ఒకవేళ ఏముస్లిం మిత్రుడైనా, ఈ మాలికులు లీగువాదులయి పొయ్యారనుకుంటే అది పొరబాటు. ఈ మాలికులు బహిరంగంగా "తమకు బ్రిటన్ ఇచ్చే పెన్షన్లు ఎక్కువచెయ్యాల"ని అడిగారన్న సంగతి ఆ ముస్లిం మిత్రుడు జ్ఞాపకముంచుకోవాలి. మిగతా దర్బారు లన్నింటిలోను యీ మాలికులు తాము బ్రిటిష్ రాజభక్తులమని ప్రకటించారు.

ఇప్పుడు వీరు భారతదేశంలోని హిందూ-ముస్లిం విభేదాలనుగూర్చి మాట్లాడుతున్నారు. అదే మనుషులు, అదే లక్ష్యము, ఒక్కభాష మాత్రమే మారింది, అంతే.

ఈమాలికులు బ్రిటిష్ ఏజంట్లు

ఆమాలికులు "బ్రిటిష్‌వారు భారతదేశాన్ని విడిచివెళ్లేటప్పుడు" కైబర్ కనుమను తిరిగి తమకిచ్చివేయాలని అడిగారు. వైస్రాయి, కైబర్‌కనుమ "అంతర్జాతీయ రహదారి" అన్నాడు. ఈ మాటను బ్రిటన్ ఎలా ఉపయోగించేది మనకు సుపరిచితమే. సూయజ్‌లోని "అంతర్జాతీయ ప్రవాహాన్ని కాపాడడం కోస"మని కైరోలో బ్రిటిష్ సేనా కేంద్రాలు ఎన్నిఏండ్లు స్థిరనివాస మేర్పరుచుకొన్నాయో మనం చూచాము.

ఆమాలికులెంతస్వతంత్రులంటే, నెహ్రూ వచ్చినప్పుడు జరిగిన సంఘటనలకు వారిపై బ్రిటిష్ ఉద్యోగులు సమిష్టి జరిమానాలు వేయ వీలున్నది. తమ స్వతంత్రానికి గర్వపడే ఈ మహానాయకులు, బ్రిటిష్‌వైస్రాయిని ఆ సమిష్టి జరిమానాలను తగ్గించమని ప్రతిమాలారు. వైస్రాయిగారేమో (హిందువులను లాలించాలని) అందుకు అంగీకరించలేదు. ఇక ఈ నాటకమెంత పాడుగా ఆడారో చూడండి. ఆ మాలికులు తమపైవేసిన పన్నులను "భారతదేశ మతకలహాల్లో దెబ్బలుతిన్న ముస్లిముల సహాయార్థం ఉపయోగించమ"ని వైస్రాయిని కోరారు. ఏమి నాటకం! పాపం, ఏమి స్వతంత్రమాలికలు!

వైస్రాయి రెచ్చగొడుతున్నాడు

ఇదంతాస్పష్టంగాతెలుసుకోవడంమంచిది. పండితనెహ్రూ వజీరిస్తాన్ పఠానులతో స్నేహ బాంధవ్య మేర్పరచుకోజూస్తుంటే, లార్డు వేవెల్ తన పఠాన్ ఏజంట్లను తగాదాకు సమీకరిస్తున్నాడు. మనకిలా చెబుతున్నాడు.

1. బ్రిటిష్‌వారు, ఏర్పరచిన జర్గాలతో (పఠాన్ పెద్దలసభ) బ్రిటిష్ పెన్షన్‌తినే వారితోనే వారిని పఠాన్‌ల ప్రతినిధులనుకొని మనం సంప్రదింపులు నడపాలట,

2. అందుకు ఒప్పుకోకపోతే బ్రిటిష్ ప్రభుత్వం వారితో చేసుకున్న ఒడంబడిక అలాగే ఉంటుందట. అంటే అప్పుడు బ్రిటిష్ సైనిక కేంద్రాలు విమాన దళాలు, మిలటరీ దాడులు శాశ్వతంగా క్షేమంగాఉంటాయి. మనకేమో తగిన రక్షణవుండదు.

3. అదీగాక హిందూ-ముస్లిం విభేదాలు పరిష్కారమయ్యే వరకు ఆ మాలిక్‌లు మన ప్రభుత్వంతో రాజీమాటలకు దిగరట. అదే కారణంవల్లనే, అధికారం ఇవ్వములనిచెప్పే బ్రిటిష్ ప్రభుత్వం మాటలకు సరీగా నకలు కాదూ ఈ మాటలు!

4. కైబర్ కనుమ అంతర్జాతీయ వ్యవహారం, కాబట్టి అది పఠాన్లకే కాక బ్రిటన్‌కు కూడ సంబంధించిన వ్యవహారం. ఇగ్లాండు ఏడు సముద్రాల ఆవల ఉన్నా సరే!

ఇవీ మనకు వైస్రాయి తెల్పి సూచించిన విషయాలు. ఇవి పరిశీలిస్తే బ్రిటన్ భారతదేశాన్ని వదిలిపోతుందనుకునే భ్రమలన్నీ భస్మీపటలమయి పోతాయి. అంతేకాక బ్రిటన్ శాశ్వతంగా నిలవాలని ఎత్తులువేస్తున్నట్లు బోధపడుతుంది; బ్రిటిష్ వైస్రాయి అధికారం మార్పును సుగమనం చేసేందుకు బదులు రెచ్చగొడుతున్నాడు. ఢిల్లీలోని బ్రిటిష్ సలహాదార్ల మాట వినాలి, లేకుంటే చాల ఇబ్బందులున్నాయని నెహ్రూను హెచ్చరించాలనే, బ్రిటిష్ ఏజంట్లు సరిహద్దు సంచారంలో నెహ్రూపై రాళ్ళు రువ్వారు. వైస్రాయి సరిహద్దు సంచారంతో ఏం జరుగనున్నదో స్పష్టంగా కనబడుతున్నది! దేశంలో ఇప్పటికే పెట్టిన మత కలహాగ్ని, మన వాయవ్య సరిహద్దులోకూడ భగ్గుమననుంది.

వాయవ్య సరిహద్దు రాష్ట్రంవద్ద బ్రిటిష్ వారి ఎత్తుగడలన్నీ నిర్ణీత పద్ధతిలో జరుగుతున్నాయి. బ్రిటిష్ మాటలను భారతనాయకులు వినేట్టుచూడండి, లేకపోతే వారిని అంతర్యుద్ధాన్ని ఎదుర్కోమనండి.

బ్రిటిష్ వ్యతిరేకభావం, ఐక్యత కావాలి

1930లో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకముగా పెషావర్ తిరుగుబాటు చేసినప్పుడు, కొండజాతి ప్రజలు తమ సోదరుల సహాయార్థం వచ్చారు. అప్పుడీ బ్రిటిష్ జీతాలు తినే మాలికులు వారిని ఆపలేకపొయ్యారు. పఠాన్‌లను కాల్చమని గర్వాల్ సైనికులకు బ్రిటిష్ ఆజ్ఞలు పనిచేయలేకపొయ్యాయి. బ్రిటిష్ వ్యతిరేకత అనే ఆ భావం కావాలి, హిందూ-ముస్లిం ఐక్యత అనే ఆ మార్గం అనుసరించాలి. అప్పుడే మన దేశానికి నిప్పంటించే వేవెల్ ఆటలన్నీ ఆగిపోతాయి. దేశాన్నుండి వేవెల్ విధిలేక వెళ్ళిపోయేట్లు చేస్తాయి. అప్పుడే మన దేశంలో శాంతంగా మన వాంఛానుగుణ్యంగా మన భవిష్యత్తును నిర్మించుకో వీలవుతుంది.

నిరాయుధులైన కోయంబత్తూరు కార్మికులపై కాల్పులు

వీరోచితంగా ప్రతిఘటించిన కార్మికయోధులకు ప్రజల తోడ్పాటు

కోయంబత్తూరు కార్మికులపై ఈ నెల 11 వ తేదీన బట్టలమిల్లుల యజమానులు పోలీసులతో కాల్పించారు. గూండాలను ఉసి కొల్పారు. కార్మిక యోధుల స్త్రీలు, పురుషులు నిరాయుధులై పోరహక్కుల కోసరం గంటల తరబడి వీరోచితంగా పోరాడారు. నిరాయుధులైన స్త్రీ పురుషులమీద జరిగిన ఈ కాల్పులను సమర్థిస్తూ కాంగ్రెసుప్రభుత్వం ఒక తప్పుడు ప్రకటన చేసింది.

అయితే, 11 తేదీన కోయంబత్తూరులో ఏమి జరిగింది? ఎన్ని ప్రాణాలు పోలీసు రాక్షసత్వానికి ఆహుతి అయినాయి? కోయంబత్తూరు కార్మికుల కోరిక లేమిటి?

దొంగవ్యాపారము, సమ్మె బ్యాలటూ

మిల్లులో జరుగుతున్న దొంగవ్యాపారాన్ని కార్మికులు బట్టబయలు చేశారు. తమ కనీస జీవితావసరాలకోసం వేతనాలు పెంచాలని కోరారు. సమ్మె బ్యాలెట్ తీసి కొన్నారు. ఈ ప్రాంతంలో 16 వేల మంది కార్మికులు సమ్మెకనుకూలంగా ఓటుచేశారు. ఇందులో కాంగ్రెసు కనుకూలురైన సింగనల్లూరు కార్మికులుకూడ ఉన్నారు. 60మంది మాత్రం వ్యతిరేకించారు.

కాంగ్రెసు-కమ్యూనిస్టు కార్మికుల బర్తరఫ్

కాంగ్రెసు, కమ్యూనిస్టుల ఈ ఐక్యశక్తిని భగ్నం చేయటానికి యజమానులు పూనుకున్నారు. గత మూడుమాసాలలోను యజమానులు 12 మిల్లులలో 7 గురు కార్మికుల్ని పనులనుండి తొలగించారు. వీరిలో కాంగ్రెసు, కమ్యూనిస్టు కార్మిక లీడర్లు ఉన్నారు. గత రెండుమాసాలలో స్టేన్సు మిల్లును నాలుగుసార్లు మూసివేశారు. సింగనల్లూరులో 7 మిల్లులలో లాకౌటు జరిగింది. ఇందువల్ల అన్నిపార్టీలకు చెందిన వేలకొలది కార్మికులకు తిండిలేకుండా పోయింది.

అక్టోబరు 20 వ తేదీన గత రెండునెలల్లో స్టేన్సుమిల్లునుండి తొలగింపబడిన అన్ని పార్టీల కార్మికులను పనుల్లోకి తీసికోవలసిందని కార్మికులు లేబరు ఆఫీసరును కోరారు. కలెక్టరుగాని, లేబరు ఆఫీసరుగాని యజమానులను ఒప్పించలేకపోయారు.

నవంబరు 1 వ తేదీన స్టేన్సుమిల్లులో తిర్గి 18 మంది కార్మికులను బర్తరఫుచేశారు. కార్మికుల రాయబారాలు విఫలమైనాయి. విధిలేక సమ్మె చేశారు.

యజమానులు దొంగకూలీలను తేవటానికి ప్రయత్నించారు; అన్ని మిల్లులలారీలు వీరికి తోడ్పడినాయి. సింగనల్లూరు మిల్లుయజమానుల లారీలుకూడ వచ్చాయి. అన్నిప్రయత్నాలు విఫలమైనాక 11 వ తేదీన కార్మికులు మిల్లుగేట్లవద్ద శాంతంగా పికెటింగు చేయాలనుకున్నారు.

పోలీసులతో యజమానులకుట్ర

మిల్లుయజమానులు పోలీసులతో కలసి ముందే కుట్రపన్నారు. 10 తేదీ సాయంత్రమే పోలీసులు రైఫిళ్ళతో మిల్లులో మకాం వేశారు. 11 వ ఉదయమయ్యేసరికి రిజర్వు దళాన్ని, లోకల్‌పోలీసునూ మిల్లుగేట్లవద్ద సమీకరించారు. 6½ గంటలకల్లా 200 మంది కార్మికులు స్త్రీలు, పురుషులు పికెటింగు ప్రారంభించారు. దొంగకూలీలతో, రౌడీలతో నిండిన లారీ పోలీసు బందోబస్తుతో వచ్చింది. కార్మికులు గేటుకు అడ్డునిలిచారు. డిప్యూటీ సూపరింటెండెంటు కార్మికులను చేయిజేసుకొని దౌర్జన్యంగా నెట్టసాగాడు. ఇదిచూచి యజమానుల గూండాలు స్త్రీలను బూతులతిట్టుతూ కార్మికులపై బడ్డారు. కార్మికులు ప్రతిఘటించారు. గూండాలు కాలికి బుద్ధిచెప్పారు. కొందరు దొంగకూలీలు జారుకున్నారు.

కార్మికులపై లాఠీచార్జీ, బాయెనెట్లతో పోట్లు

8 గంటలయ్యేసరికి అదనపు పోలీసుదళాలను తెప్పించారు. స్త్రీలను త్రొక్కుకుంటూ లోపలికివెళ్ళమని మిగిలివున్న దొంగకూలీలను ప్రోత్సహించారు. పోలీసు తుపాకులఎదుట, రౌడీల కత్తులముందు స్త్రీలు అచంచలంగానిలబడ్డారు; ఇప్పటికి వెయ్యిమంది కార్మికులు అచ్చట చేరారు. పోలీసులు లాఠీచార్జీ ప్రారంభించారు. అది లాఠీచార్జీ మాత్రమేకాదు; లాఠీలు, తుపాకిమడమలు, బాయనెట్లను విచ్చలవిడిగా నిరాయుధులైన కార్మికులమీద, స్త్రీ పురుష విచక్షణలేకుండా ఉపయోగించారు. పోలీసు పశుప్రవృత్తి అక్కడ తాండవించింది.

స్త్రీలపై తుపాకులు కాల్చారు కార్మికులు ప్రతిఘటించారు

ఒక రిజర్వు కానిస్టేబులు 'అమ్ము' అనే కార్మికస్త్రీని (కాశేశ్వరమిల్సు) క్రింద పడగొట్టారు. ఆమె రొమ్ముమీద తుపాకిమడమతో నొక్కుతున్నారు. క్రిందపడిన ఆ వీరవనిత తప్పించుకోవటానికి ప్రయత్నించింది. తుపాకి గుండుకొంది. ప్రక్కనున్న మరొక పోలీసు ఆమె గుండెలో గురిపెట్టికాల్చాడు. వెంటనే ఆమె మరణించింది.

ఈరాక్షస దృశ్యంతో కార్మికులు ఆవేశపూరితులై ఉత్తచేతులతోనే పోలీసులపై విరుచుకుపడ్డారు. పోలీసులు మిల్లులోకి పారిపోయి గేట్లువేసుకున్నారు. లోపల మేడ యెక్కి నిరాయుధులైన క్రిందఉన్న కార్మికులపై కాల్పులు సాగించారు.

పోలీసు తుపాకులను రాళ్ళతో ఎదుర్కొన్నారు

ఈ కాల్పులవలన కార్మికులు రైల్వేలైను వరకు వెనుకకు తగ్గారు. అక్కడ దొరికిన రాళ్ళతో రక్షణయుద్ధం సాగించారు. పోలీసులు కాలుస్తూనేఉన్నారు. గోడల ప్రక్కన చేరి ఆత్మరక్షణకై కార్మికులు రాళ్ళతోనే పోరాటం సాగించారు. స్త్రీలు, పురుషులు అద్భుతమైన సాహసాన్ని ప్రదర్శించారు. ఒక్కరుకూడ వెనుకంజ వేయలేదు. స్త్రీలు రాళ్ళు పోగుచేసుకువచ్చి పురుషులకు అందిస్తున్నారు. పోలీసులు కాలుస్తూనేవున్నారు. 'సుబ్బత' అనే కార్మిక స్త్రీని తొంటిలో కాల్చారు. ఆమె అక్కడే అసువులు విడిచింది.

ఈ కాల్పుల వార్త ఇతర మిల్లులకు ప్రాకిపోయింది. కాశేశ్వర మిల్సు, సోమసుందర మిల్సు, బ్రూక్‌బ్రాండు తేయాకు ఫ్యాక్టరీలలో కార్మికులు పనులుమాని బయటకు వచ్చేశారు. మ్యునిసిపల్ కార్మికులు కూడ తోటి కార్మికుల సహాయానికి వచ్చేశారు.

వీరంతా రైల్వేలైను దాటుతున్నారు. పోలీసులు ప్రక్క గేటునుండి వీరిపై కూడ కాల్పులు ప్రారంభించారు. ఈ గుండ్లవర్షాన్ని రాళ్ళతో కార్మికులు ప్రతిఘటించారు. అవనాశిరోడ్డునుండి సోమసుందరం మిల్లు రోడ్డువరకు మూడు ఫర్లాంగుల ప్రదేశం యుద్ధభూమిగా మారింది. స్త్రీలు, పురుషులు ఆత్మరక్షణకై ప్రాణాలర్పించారు. ప్రమాదకరమైన గాయాలు ఎందరికో తగిలాయి. కాల్పులు ఆగాయి.

చనిపోయినవారినీ, గాయాలు తగిలి పడిపోయినవారిని కార్మికులు తీసుకు వెళ్ళటానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అదును చూచుకొని పోలీసులు మిల్లునుండి బయటికివచ్చి కాల్చుకుంటూ కార్మికులవైపుపరుగెత్తారు. 11 ఏళ్ళ విద్యార్థి బాలుడు, కార్మికులకుచెందని మరొక స్త్రీ, పోలీసు రాక్షసత్వానికి బలి అయినారు. పోలీసులు రైల్వే లైనువరకు వచ్చారు. కార్మికులు ఆత్మరక్షణ చేసుకుంటూ వెనుకకు తగ్గ నారంభించారు.

ప్రజల సహాయం

కార్మికులకు ఆప్రాంతంలో నివసించే గృహస్తులెందరో తోడ్పడ్డారు; ఈ పోలీసు పైశాచికత్వాన్ని వారు సహించలేకపోయారు.

రేషన్ డిపోనుండి వంటచెరుకు తీసుకు వెళ్ళుతున్న ఒకమునలమ్మ పేళ్ళు క్రిందపడవేసి వాటితో ఆత్మరక్షణ చేసుకోమని కార్మికుల నుద్బోధించింది. ప్రక్కనున్న వర్తకులంతా తమ దుకాణాలు తెరచివేసి చేతికందిన వస్తువల్లా తీసికొని ఆత్మరక్షణ చేసుకోమన్నారు. ఒక హోటల్ యజమాని తనవద్దఉన్న కత్తెలు వగైరా కార్మికుల చేతికిచ్చాడు.

ముందు గేటునుండీ, ప్రక్కగేటునుండి బయలుదేరిన పోలీసు దళాలు కలుసుకొని, పోరాడుతూ వెనుకకు తగ్గుతున్న కార్మికులను వెంబడించారు. పోలీసులు కాలుస్తూనే ఉన్నారు.

ఒక కార్మికస్త్రీ తలకు గుండుదెబ్బ తగిలింది. పక్కయింటి ఆసామి ఆమెను లోపలికి తీసుకుపోయి మంచినీరిచ్చి ఉపచారం చేశాడు. కొంచెం తెప్పరిల్లినతోడనే మొఖం వెంట రక్తం కారుతున్నా లక్ష్యంచేయక ఆమె తనసహచరులవద్దకు పరుగెత్తివచ్చింది. ఒక కసాయిపోలీసు కాల్చుకుంటూ దళము నుండి విడిపోయి ముందుకువచ్చాడు. కార్మికులు నేలమీదపడుకుని ఆత్మరక్షణ చేసుకున్నారు. తోటాలు అయిపోగానే వాడిని నిరాయుధుణ్ణి చేశారు.

ఈవిధంగా ఎన్నయినావున్నాయి 11 వ నవంబరునాటి కోయంబత్తూరు కార్మికుల వీరగాథలు.

రైల్వే కార్మికుల సానుభూతి

9½ గంటలకు మెట్టుపాళెయంనుండి రైలువచ్చింది. లైనుమీద ఒక కార్మికస్త్రీ మరణించి పడివుంది. డ్రైవరు, రైలుఆపాడు. శవంమీదుగా రైలు పోనిమ్మని పోలీసులు మొరిగారు. డ్రైవరు, ఫైర్‌మన్ నిరాకరించారు. అరగంటసేపు రైలు ఆగిపోయింది. అప్పుడు పోలీసులు శవాన్ని పట్టాలమీదనుండి తొలగించారు. ఫైరుమన్ బండిదిగివచ్చి కార్మికులందరికోసం ప్రాణాలర్పించిన ఆ వీరవనితకు పికిలిదిగించి విప్లవ జోహారు లర్పించాడు. అప్పుడు బండి కదిలింది.

కాల్పులు ఆగిపోగానే 2500 మంది కార్మికులు తమ ఎర్రజండా యూనియన్ ఆఫీసుకు ఊరేగింపుగా బయలుదేరారు. ఇద్దరు స్త్రీకార్మికులు, యూనియన్ అర్గనైజరు, ముందు నిలిచి ఊరేగింపును నడిపారు.

ఆఖరకు టియర్‌గ్యాస్ పేల్చారు

ఆఫీసు వద్దకు ఊరేగింపు చేరేసరికి రెండువైపులా సాయుధపోలీసు దళాలు తిరిగి కార్మికులను చుట్టుముట్టినారు. కలెక్టరు, జిల్లా సూపరింటెండెంటు, సర్కిలు వెంటఉన్నారు. టియర్‌గ్యాస్ సిద్ధంగాఉంది. పోలీసులు యూనియన్ ఆఫీసులోకి దౌరబడటానికి ప్రయత్నించారు. కార్మికులు గేటుకడ్డంగా నిల్చారు. కాల్పులు జరుగుతాయని బెదిరించారు. యూనియన్ ఆర్గనైజరు కలెక్టరు ఎదుట నిలిచారు. ఒక స్త్రీ కూడ ముందుకు వచ్చింది. "కాల్చుకో నీ దాహం తీరకపోతే ఇంకా త్రాగు కార్మికుల రక్తాన్ని" అని గర్జించారు. ఒక కార్మికుడు మెగఫోనులో పోలీసులను కాల్చవద్దని కోరాడు. "పేదల రక్తాన్నిపీల్చే కోటీశ్వరులైన మిల్లుయజమానులకోసం, మీలాగే పేదలమైన మాపై కాల్పడం ధర్మమా" అని ప్రశ్నించారు. 'మీరు, మీఅక్కచెల్లెళ్ళు, మీభార్యలు, మావంటి పేదకార్మికుల, పేదరైతుల బిడ్డలేకదా' అని ప్రబోధించారు.

అధికారులు టియర్‌గ్యాస్ పేల్చారు. వెంటనే ప్రక్కయిండ్ల స్త్రీలు బిందెలకొద్దీనీరు తెచ్చిటియర్‌గ్యాసుబాంబులను నిరుపయోగం చేశారు. ఇళ్ళలోఉన్న ఉల్లిపాయలన్నీ ఆత్మరక్షణకోసరం కార్మికుల చేతికిచ్చారు. (ఉల్లిపాయ, టియర్‌గ్యాసుకు విరుగుడు) 12 గంటలకు పోలీసులు లాభంలేదని వెళ్ళిపోయారు.

ఈ పోరాటాలలో మధ్యతరగతి ప్రజలు కార్మిక వీరులపట్ల చూపిన సానుభూతి అపారం. గాయపడినవారికి తమయిళ్ళలో ఆశ్రయమిచ్చి ఉపచరించారు. కార్మికులకు ఆత్మరక్షణ చేసికొమ్మని పిలైన పరికరాల్ని యిచ్చారు.

12 గురు మరణించారు-40 మంది ప్రమాదంగా గాయపడ్డారు

ఇప్పటికి 12 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. 48 మందికి పైగా గుండు దెబ్బలతో ప్రమాదకరమైన స్థితిలోఉన్నారు. పోలీసులు ఆసుపత్రులలోకి గాయపడినవారిని చూచుటకు కూడా ఎవ్వరినీ పోనివ్వడంలేదు. తుదకు శవాలనుకూడ యివ్వలేదు. ప్రయివేటు డాక్టర్లనుకూడ గాయపడినవారికి చికిత్సచేస్తే అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారు. మిల్లు ప్రాంతాలలో 'కర్ఫ్యూ' అమలులో పెట్టారు. కాశేశ్వర, సోమసుందర మిల్లులలో పోలీసులు మకాం పెట్టారు. విచ్చలవిడిగా అరెస్టులు చేస్తున్నారు.

అరెస్టులసంఖ్య పెరుగుతోంది

13 వ తేదీ ఎర్రజండా యూనియన్, కమ్యూనిస్టు ఆఫీసులమీద దాడిచేసి అక్కడ ఉన్న 25 మంది కార్మికులను అరెస్టుచేశారు. 14 వ తేదీన యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులనూ 14గురు బ్రూక్‌బాండ్ టీ కంపెనీ కార్మికులను అరెస్టుచేశారు.

కార్మికులు కలిసి హక్కులను కాలరాచే విధానాన్ని అంతంచేయడానికి తోడ్పడవలసిందిగా తోటికార్మికులను ప్రజలను కోయంబత్తూరుకార్మికులు కోరుతున్నారు. ఇందులో పక్షభేదాలకు తావులేదు.

ప్రభుత్వ కర్తవ్యం

ఈ కాల్పులలో కాంగ్రెసుపాత్ర దేశానికే సిగ్గుచేటుగావుంది. దొంగ వ్యాపారులకు తోడుగా కార్మికుల ప్రాణాలను బలిగొన్న పోలీసులను అదుపులోనికి తేకపోగా వారిని సమర్థిస్తూ అసత్య ప్రకటనలకుకూడ పూనుకుంది. ప్రభుత్వం నిష్పక్షపాతమైనకమిటీని వేసి విచారణ చేయించి నిజం తెలుసుకోవాలి; పోలీసు రాక్షసత్వానికి బలిఅయిన కార్మికుల కుటుంబాలకు పరిహారమివ్వాలి. బట్టల మిల్లులలో దొంగవ్యాపారాన్ని అరికట్టి కార్మికులకు రక్షణ యివ్వాలి.

ఆంధ్రట్రేడ్‌యూనియన్‌కౌన్సిల్ కార్యవర్గం

కార్మికోద్యమ పురోభివృద్ధికి యిచ్చిన కార్యక్రమం



రచయిత:
పోలేపెద్ది నరసింహమూర్తి

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ కౌన్సిలు కార్యనిర్వాహకవర్గం రాష్ట్రంలోని కార్మికోద్యమా న్నంతటినీ సింహావలోకనం చేసుకొని, దాని పురోగమనానికి అవసరమైన నిర్మాణయుతమైన కార్యక్రమమును నిర్ణయించుటకుగాను, 11-11-46 నుండి 14-11-46 వరకు కామ్రేడ్ సి. వి. కె. రావు అధ్యక్షత క్రింద సమావేశమయింది. వివిధజిల్లాల నుంచి కార్యనిర్వాహకవర్గ సభ్యులే కాకుండా, ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన ప్రతినిధులు సమావేశమునకు హాజరయినారు.

సమావేశంయొక్క ప్రాధాన్యత

మిల్లుయజమాన్లు, దొంగమార్కెటుదారులు, అనేక అక్రమ పద్ధతులద్వారా యెన్నో కోట్లలాభాలు తీస్తున్నప్పటికి, కార్మికులు అతి స్వల్ప జీతాలతో, యెక్కువ గంటల పనితో, నిరుద్యోగంతో బాధపడటం తప్పటంలేదు. పైపెచ్చు యుద్ధం అయిపోయినప్పటికి జీవితప్రమాణం తగ్గవలసింది పోయి, ఇంకా హెచ్చుతున్నది. ఈ దుస్సహ పరిస్థితులను సహించలేక, అన్ని పరిశ్రమలలోని కార్మికులు తమ చివరి ఆయుధమైన సమ్మెపోరాటాలను యెంతో ధైర్య సాహసాలతో సాగిస్తున్నారు. కార్మికుల వీరోచిత పోరాటాలప్రభావం ఫలితంగా మధ్యతరగతి ఉద్యోగస్తులు సహితం, బ్యాంకుల్లోని వుద్యోగస్తులు, పోస్టల్‌స్టాఫ్, మిలిటరీ అక్కౌంటెంట్లు ఉపాధ్యాయులు, పోలీసులు, నాన్ గెజెటెడ్ ఆఫీసర్లు హెచ్చు జీతాలు మొదలగు న్యాయమైన హక్కుల కొరకు సమ్మెలకు దిగారు.

కాంగ్రెస్ మంత్రివర్గాలు ప్రజాకార్యక్రమంతో కూడుకున్న కాంగ్రెసు యెన్నికల ప్రణాళికకు బద్ధులై ధనికవర్గ యజమాన్ల దోపిడీని అరికడుతూ, ప్రజలకు అండగా నిలబడి వారి హక్కులను కాపాడవలసింది పోయి, కార్మికుల న్యాయమైన పోరాటాలను అణచుటకు క్రూర నిర్బంధ విధానాన్ని యధేచ్ఛగా ప్రయోగిస్తున్నారు. 144 వ సెక్షన్లు, లాఠీ చార్జీలు, అరెస్టులు, పోలీసు కాల్పులకు లెక్కలేదు. ఈ విధంగా కాంగ్రెసు మంత్రివర్గాలు కార్మికులను పీడిస్తున్న యజమానులు తమ దోపిడి విధానాన్ని విచ్చలవిడిగా సాగించుకునేందుకు పూర్తి అవకాశాలు కల్పిస్తున్నారు.

కార్మిక చట్టాలు

నిర్బంధవిధానం ద్వారానే కాకుండా శాసనరీత్యా కూడా వీరు కార్మికోద్యమాన్ని బలహీనపరచే యెత్తులు వేస్తున్నారు. కార్మికుల జీవిత పరిస్థితులను చక్కచర్చుటకు అవసరమైన కనీస జీవితాలు, సెలవులు, పనిగంటలు, నియామకం, వైద్యసహాయం, గృహవసతి మొదలగువాటికి సంబంధించినశాసనాలు ప్రవేశపెట్టవలసింది పోయి, అడుగులోనే హంసపాదుగా కార్మికుల కున్న ఒకే ఒక హక్కు అయిన సమ్మె హక్కును నాశనంచేసే కార్మిక తగాదాల బిల్లును ప్రవేశ పెట్టారు.

హిందూ - ముస్లిం వైషమ్యాలు

కార్మికోద్యమాన్ని యెదుర్కొంటున్న యీ ప్రమాదాలతోపాటు కాంగ్రెసు, ముస్లింలీగు నాయకత్వాల మధ్య తీవ్రమవుతున్న రాజకీయ విభేధాలవల్ల చెలరేగుతున్న హిందూ - ముస్లిం వైషమ్యాలు, కొట్లాటల ప్రమాదం తీవ్రరూపం దాలుస్తున్నది. కార్మికోద్యమం యీ ప్రమాదానికి గురిఅయి రెండు చీలికలుగా విచ్ఛిన్నమయ్యే అవకాశాలు రోజురోజుకు స్పష్టమవుతున్నయి. ఈ ప్రమాదం కార్మికోద్యమానికి మరీ నష్టదాయకమైనది. కార్మికులలో యీ విధంగా యేర్పడు విచ్ఛిన్నత వీరి ఐక్యతా శక్తిని, పోరాట శక్తిని నాశనంచేసి, నిరాఘాటంగా దోపిడీ విధానాన్ని సాగించదలచుకున్న యజమానులకు యెక్కడలేని ధైర్యం, బలం చేకూరుస్తుంది.

ప్రతినిధుల రిపోర్టులు

కార్మికోద్యమాన్ని నాశనంచేయుటకు తయారవుతున్న యీ ప్రమాదాల నన్నిటిని యెదుర్కొని ఐక్య కార్మికోద్యమాన్ని పెంపుచేసుకుంటూ పోవుటకు అవసరమైన సత్వర నిర్మాణ కర్తవ్యాలను తీసుకొనుటకు ప్రతినిధులు అన్ని పరిశ్రమల నుండి సమావేశమైనారు. ప్రతినిధులు వివిధసంఘాల రిపోర్టులను యిస్తూ, కార్మికులలో నానాటికి పెంపొందుతున్న ఐక్యతాశక్తి, దానిని నాశనం చేయుటకు యజమానుల కుంటియెత్తులు, రోజువారీ కార్యకలాపంలోని అనుభవాలను వివరించారు. విశాఖపట్టణం జిల్లా ప్రతినిధి కామ్రేడ్ విజయకుమార్ రిపోర్టునిస్తూ హార్బరు, సింధియా, నెల్లిమర్ల, చిట్టివలస పరిశ్రమల్లలోని కార్మికులు గ్రామాలలో నివసించువారగుటవలన తమయొక్క ట్రేడ్ యూనియన్ ఉద్యమ అనుభవాలను గ్రామప్రజలలోకి తీసుకుపోయి, అచ్చట రైతులను సంఘాలుగా నిర్మాణ పరుస్తున్నారనీ, ఆ రైతుసంఘాలద్వారా ఆ గ్రామాలలో జరుగు ధాన్యం దొంగవ్యాపారాన్ని అరికట్టుటలో కార్మికులు ప్రధానపాత్ర వహిస్తున్నారని చెప్పారు. హార్బరు, సింధియా కార్మికసంఘాలలోని కాంగ్రెసువాదులు కార్మికులలో పోరాటోత్సాహం హెచ్చేకొద్దీ కలిసివస్తున్నారని చెప్పారు.

ప్రెస్ కార్మికులు

ప్రెస్సు కార్మికుల ప్రతినిధి కామ్రేడ్ మల్లిఖార్జునరెడ్డి ప్రెస్సు కార్మికోద్యమాన్ని గురించి రిపోర్టు యిస్తూ కొన్ని కేంద్రాలలో కార్మికుల పీడిత ప్రజల చిహ్నమైన సుత్తి, కొడవలి చిహ్నంమీద కాంగ్రెసువాదులు సాగిస్తున్న దుష్ప్రచారం ప్రెస్ కార్మికులలో యే విధంగా నిష్ఫలమవుతున్నదీ, దానిని త్రోసిపుచ్చి కార్మికులు సుత్తి, కొడవలి చిహ్నం తమదని యేవిధంగా గర్వపడుతున్నదీ వివరించారు. అన్ని కేంద్రాలలో ప్రెస్ కార్మికులు కొద్దికొద్దిగానే వున్నప్పటికి, సంఘాలను ఏర్పాటు చేసి, వారిలో చైతన్యం పెంపుచేస్తే, వారి వుద్యమం రాష్ట్రవ్యాపితంగా పెంపు కావడమే కాకుండా, ప్రజావుద్యమాలకు సంబంధించిన అభివృద్ధికరమైన గ్రంధాలను, సారస్వతాన్ని అచ్చువేయవలసిన అవసరాన్ని గుర్తించి దానికి తోడ్పడతామనీ చెప్పారు.

పొగాకు కార్మికులు

గుంటూరుజిల్లాలో ప్రధాన పరిశ్రమ అయిన పొగాకుపరిశ్రమ తరపున సంఘ ప్రతినిధిగావచ్చిన కామ్రేడ్ సి. యల్. నారాయణ పొగాకు కార్మికుల పోరాటాలను నాశనంచేయుటకు యజమానులు పన్నే పన్నాగాలను గురించిచెప్పారు. పొగాకు కార్మికుల సమ్మెలవల్ల రైతులు పండించేపొగాకునుకొనేఅవసరంతమకు వుండటంలేదని, యజమానులు వారిలో దుష్ప్రచారం చేస్తూ రైతులను కార్మికుల మీదికి రెచ్చగొడుతుంటారని చెప్పారు. దీనిని అరికట్టాలంటేతమపొగాకుయజమానులు ఏవిధంగా తక్కువధరలు అంటగడుతున్నదీ, తప్పుడు తూకాలద్వారా యేవిధంగా తమను దగాచేస్తున్నది రైతులకు చూపెడుతూ, న్యాయమైన ధర నిర్ణయం మొదలుగాగల రైతుల కోర్కెలకొరకు పొగాకు కార్మిక సంఘాలు ఆందోళన చేయటం ద్వారా రైతుల, కార్మికుల ఐక్యతను సాధించకల్గుతాం. వీరిద్దరు కలసితమ వుమ్మడి విరోధి అయిన పొగాకు పరిశ్రమయజమానులను యెదుర్కొనేటు చేయకల్గుతామని చెప్పారు.

మునిసిపల్ కార్మికులు

రాష్ట్ర మ్యునిసిపల్ కార్మికోద్యమం తరపున రిపోర్టు నిస్తూ, కామ్రేడ్ యల్. వి. రత్నం సమ్మెసందర్భంలో కార్మికులపై విధించబడిన కేసులను, జరిమానాలను మ్యునిసిపల్ అధికారులు రద్దుచేయించటానికి అంగీకరించినప్పటికి, యిప్పటికీ కొంతమంది కార్మికుల విషయంలో వాటిని రద్దుచేయలేదని చెప్పారు. సర్వీసు సీనియారిటీని లక్ష్యపెట్టకుండా, పాతవారి పనిలోకి కొత్తవారిని తీసుకొని, పాతవారిని తీసివేస్తున్నారనీ, యీ విధంగా కార్మికులను అధికారులు రెచ్చగొడుతున్నారనీ చెప్పారు.

రైల్వే కార్మికులు

రైల్వే కార్మికసంఘాన్ని గురించి యివ్వబడిన రిపోర్టులో రనింగుస్టాఫ్ అసోసియేషన్; రైల్వేమన్సు అసోసియేషన్ అనే పోటీసంఘాలను స్థాపించిన విచ్ఛిన్నకులను కార్మికులు యేవిధముగా యెదుర్కొంటున్నది, వారియొక్క ఎర్రజండా వ్యతిరేక ప్రచారాన్ని యేవిధంగా యెదుర్కొంటున్నది చెప్పారు. ఈపోటీ సంఘాలవల్ల అధికారులు యేవిధంగా ధైర్యం వహించి కార్మికులపై అనేకఅక్రమాలు ఎలాచేస్తున్నదీ చెప్పారు.

యీ రిపోర్టుల తర్వాత కార్మికుల ఆర్థికస్థితిగతులు, యూనియన్ల నిర్మాణం, వీటిని గురించి యీ దిగువ నిర్ణయాలు చేయడమైనది.

డిసెంబరు రెండవ వారం లోగా పరిశ్రమలవారీ మహాసభలు

రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలోని కార్మికులు జీతాలు, అలవెన్సులు చాలక కొద్దిపాటి సెలవులతో, ఎక్కువ గంటల పనితో బాధ పడుతున్నారు. కొన్ని కొన్ని పరిశ్రమలలో ప్రస్తుతం అమలులోవున్న కార్మిక శాసనాలను సహితం యజమానులు పాటించటం లేదు. ఇటువంటి పరిస్థితులలో, ఒకే పరిశ్రమకు చెంది, అన్ని జిల్లాలలో వున్న కార్మికుల హక్కులను సంపాదించటంలో రాష్ట్రవ్యాపితంగా యేకోన్ముఖ కార్యక్రమమును యిచ్చి ప్రతి పరిశ్రమలోని కార్మికోద్యమాన్ని యేకమార్గాన నడుపుటకుగాను జ్యూట్, పొగాకు, రైసు, ఆయిలు ఫ్యాక్టరీ, ట్యానరీ, అల్యూమినియమ్, జట్లు, బండ్లు, మొదలగు కార్మికుల మహాసభలను డిసెంబరు రెండవ వారంలోగా జరపాలని ట్రేడ్ యూనియను కౌన్సిలు వివిధ కార్మికసంఘాలకు పిలుపు యిచ్చింది. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలోను కార్మికుల దుర్భర పరిస్థితులను, యజమానులు పొందుతున్న లాభాలను, ప్రజానీకానికి ఎరుకపర్చి వారి పూర్తిసహాయసానుభూతులు వుండునట్లు చేయుటకుగాను చిన్న పుస్తకాలను ప్రచురించే కర్తవ్యాన్ని తీసుకున్నది.

(మిగతా 16వ పేజీలో)

విద్యార్థి కాంగ్రెసు నాయకుల విచ్ఛిన్న పోకడలు

యస్. వి. నరసయ్య
ఆం. రా. విద్యార్థిసంఘ సంయుక్తకార్యదర్శి

ఆంధ్ర విద్యార్థుల డిటెన్షన్ వ్యతిరేక ఆందోళన, పోరాటములు ఆంధ్ర రాజకీయరంగములోనే ప్రముఖపాత్ర వహించాయి. విద్యార్థుల పట్టుదల, ఐక్యత, అనేక మందిని విస్మయులను జేసినవి. పత్రికలన్ని విద్యార్థి పోరాటములను బలపర్చినవి. (జన్మభూమి లాంటి పత్రికలు ఒకటోరెంటో మినహా) విద్యార్థులలో నూతన సంచలనమును కలుగజేసినవి. సంవత్సరముల తరబడి విద్యార్థి వుద్యమములోని చీలికలు విద్యార్థి ప్రపంచములో కలుగజేసిన నిరుత్సాహం పటాపంచలవ ప్రారంభించింది. బానిస విద్యావిధానమునకు స్వస్తి చెప్పవలయుననెడి ఆకాంక్ష మెండయింది.

ఈ భావములన్ని - తమ హక్కుల రక్షణకు, ఐక్యతతో తుదివరకు విజయవంతంగా సమ్మెలను కొనసాగించిన బందరు, గుంటూరు, పిఠాపురం విద్యార్థి పోరాటములు స్పష్టపర్చుతున్నాయి. వివిధ రాజకీయ అభిప్రాయాలున్నను, విద్యార్థుల నందరినీ యెదుర్కొనుసమస్యలపై కలిసి పనిచేయుటసాధ్యం: అప్పుడే మనహక్కులు రక్షింపబడుతవి అని సంవత్సరాల తరబడి ప్రచారము జేసి యున్న విద్యార్థి ఫెడరేషను పంథాకు యీ విద్యార్థి ఐక్య పోరాటాలు ప్రథమ విజయం. విద్యార్థి పోరాటములు జరిగిన పై మూడుస్థలములలోను పేరునకు విద్యార్థి ఫెడరేషను, విద్యార్థి కాంగ్రెసు సంస్థలు కలసి పనిచేయలేదు. కాని ఆచరణలో ఏర్పడిన సమ్మె కమిటీలలోని సభ్యులందరు యీ రెండు సంఘాల నాయకులే. సమ్మెలను విజయవంతం జేయుటకు తోడ్పడిన విద్యార్థులందరు యీ రెండు సంఘాల లోని సభ్యులే. విద్యార్థి కాంగ్రెసు కార్యకర్తను సమ్మెకమిటీ అధ్యక్షునిగా యెన్నుకొంటే- విద్యార్థి ఫెడరేషను కార్యకర్తను కార్యదర్శిగా యెన్నుకున్నారు. (బందరు, గుంటూరు సమ్మె కమిటీలు) విద్యార్థులు. ఈ రెండు సంఘములపై విద్యార్థులకున్న అభిమానమును- కలిసి పనిజేయవలయుననెడి తమ అభిలాషను యిట్లు ప్రకటించారు. దీనిని విద్యార్థుల ఐక్యత అనక మరేమంటాము? కొంతమంది విద్యార్థి కాంగ్రెసు నాయకులకు రుచింపకున్నను ఆచరణలో విద్యార్థి ఫెడరేషన్, విద్యార్థి కాంగ్రెసు వర్కర్లు కలసి పనిచేశారు. కలసి లాఠీఛార్జీలను యెదిరించారు. కలసి జైళ్ళకు వెళ్ళినారు. దీనిని ఐక్య పోరాటమనిన దోషమా?

విద్యార్థి కాంగ్రెస్ సర్క్యులరు

కాని విద్యార్థులలో వచ్చిన యీ నూతన వెల్లువ విద్యార్థికాంగ్రెసు ముఖ్య నాయకులకు రుచింపలేదు. నెంబరు 12 సర్క్యులర్‌లో రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి, శ్రీ ఎ. యస్. ఆర్. కృష్ణ తమ ప్రాథమిక సంఘములకు యిట్లు ఆదేశించాడు.

"....3. విద్యార్థి కాంగ్రెసువారు కామను ప్లాటుఫారము మీద ఉపన్యసించరాదు. సంయుక్త ఊరేగింపులు జరుపరాదు. సంయుక్త సభలు జరుపరాదు. ఇతర పార్టీల వారు అలాంటి యేర్పాట్లుచేస్తే మనము పాల్గొన కూడదు.

....4 విద్యార్థి కాంగ్రెసుయే విషయంలోను, ఎన్నడు విద్యార్థి ఫెడరేషన్‌తో లేక తదితర వ్యతిరేక పార్టీలతోగాని కలసి ఐక్యంగా పనిచేయకూడదు. ఆ విధంగా పనిజేసిన యెడల డిసిప్లినరీ చర్య తీసికొనబడును. ...."

అంతేకాదు. విద్యార్థుల ప్రాథమిక హక్కులకొఱకు పోరాడుతామని ప్రకటించే యీ వ్యక్తి తమ ప్రాథమిక సభ్యులకిచ్చే స్వాతంత్ర్యం చూడండి.

"1. విద్యార్థి కాంగ్రెసువారు విద్యార్థి ఫెడరేషను సభలలో ఉపన్యసించరాదు. 2. విద్యార్థి ఫెడరేషనువారిని మన సభలలో వుపన్యసించనీయరాదు" ఈనియమములలో దేనిని వ్యతిరేకించినా డిసిప్లనరీచర్య తీసికొనబడుతుంది సుమా యని బెదరింపు. పై విషయములు వేటిని స్పష్టపర్చుతున్నవి? విద్యార్థుల నెదుర్కొనుసమస్యలేమిటి? వాటిని పరిష్కరించుటకు మార్గమేమిటని ఆవేదనా? లేక రాజకీయ ద్వేషములను ప్రధానంగా నిడుకొని విద్యార్థి సమస్యలను వెనుకకు నెట్టు దృక్పథమా? విద్యార్థుల పేరుతో తమకొఱకు పనిచేయు సంఘమేదయినా విద్యార్థుల హక్కుల రక్షణకు నిల్చి పోరాడుటకు బదులు, రాజకీయ విభేదములను, ద్వేషములను ముందు పెట్టగలదా? కాని విద్యార్థి కాంగ్రెసు నాయకులనుసరించుచున్న పంథా యిదే. వీరికి కావలసినది చీలికలు, ద్వేషాలు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించుట యెట్లో గాదు: అట్లుగాకున్న ఆంధ్రదేశములోని ప్రధాన కళాశాలల రెంటిలో సమ్మెలు జరుగుచూ ప్రిన్సిపాళ్ళ నిరంకుశత్వమును వ్యతిరేకించి విద్యార్థులు ఐక్యతతో పోరాడుతుండగా యిట్టి సర్క్యులర్లను విద్యార్థికాంగ్రెసు రాష్ట్ర కార్యదర్శి ఎట్లు పంప సాహసించగలడు?

ఐక్యతా వ్యతిరేఖ పంథా
కొంక బురఖా

వీరి పంథా యింతతో ఆగలేదు. తమయొక్క ఐక్య వ్యతిరేక పంథాను కప్పిపుచ్చుకొనుటకు ప్రతి సమస్యను కాంగ్రెసు-కమ్యూనిస్టు సమస్యగా జేయుచున్నారు. విద్యార్థిహక్కుల కొరకు డిటెన్షన్‌లకు వ్యతిరేకంగా విద్యార్థి ఫెడరేషను జేయుఆందోళన "ప్రజాప్రభుత్వ వ్యతిరేక" ఆందోళన యట. ఇదే హక్కులకొరకు విద్యార్థికాంగ్రెసు జేయు ఆందోళన, సమ్మెలు "శాస్త్రయుతమైనవి శాంతియుతమైన"వట! విద్యార్థి ఫెడరేషను చేయు సమ్మెలు మాత్రం "ప్రజాప్రభుత్వమును బలహీనపర్చుటకు, ఫెడరేషనుప్రాబల్యమును హెచ్చుచేసుకొనుటకేగాని విద్యార్థులశ్రేయస్సుగోరిమాత్రం కావని" విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి తన సంఘసభ్యులను మోసగించ చూస్తున్నాడు. కాని జరిగిన పోరాటములలో ముఖ్యంగా బందరు, గుంటూరులలో నిద్రాహారములు మాని, సమ్మెలను విజయవంతం జేయుటకు కృషి సల్పినదెవరో, చీటికి, మాటికి గిల్లి కజ్జాలు తెచ్చినప్పుడు సర్దుకొనిపోయి విద్యార్థుల ఐక్యతను నిల్పినదెవరో గుంటూరు, బందరు విద్యార్థులకు విశదమే. ముందు రాబోవు విద్యార్థి పోరాటములు యితరచోట్లగూడ దీనిని రుజువు చేయక మానవు. బందరులో సమ్మె కమిటీ కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడు జగన్నాథరెడ్డిని అతని దీక్షకు, ఓర్పుకు అభినందించని విద్యార్థిలేడు. విద్యార్థి కాంగ్రెసు విద్యార్థులే దీనిని తమ మీటింగులోనే చర్చించారు. వారి నాయకులకు రుచింపకున్నా: ఇట్టి కృషి విద్యార్థి ఫెడరేషను కార్యకర్తలుచేయుట ఫలితంగా విద్యార్థి ఫెడరేషను బలపడుతుంది. పందలసంఖ్యలో నూతన కార్యకర్తలు వస్తారు. విద్యార్థుల నెదుర్కొను సమస్యల నెవరు తీసికొని హృదయపూర్వకంగా కృషిచేస్తారో విద్యార్థులు వారినే బలపర్చుతారు. అట్టి కార్యక్రమం తీసుకోబట్టే విద్యార్థి ఫెడరేషన్ అభివృద్ధి చెందుతుంది. దీనికింత మమత ఎందుకు? విద్యార్థి కాంగ్రెసుగూడ ఇట్టి పంథాను అనుసరించిన తప్పక బలపడుతుందిగా? విద్యార్థి హక్కులకు వ్యతిరేకమగు పంథాను తీసికొనుచు విద్యార్థులందరు మన ప్రక్కనుండవలయుననిన ఎట్లు తటస్థిస్తుంది? ఈ నిరుపయోగ పంథాను కప్పిపుచ్చుకొనుటకు ప్రతి సమస్యను కాంగ్రెసు-కమ్యూనిస్టు సమస్యగాజేయు ప్రయత్నం ఎంతోకాలం సాగదు. విద్యార్థులీ కుట్రలను గుర్తించ ప్రారంభించారు. ఆచరణలో వారి హక్కులకొరకు ఎవరు పోరాడుతారో వారిపైపు ఉంటారు.

మరికొన్ని మచ్చుతునకలుచూడండి-

"విద్యార్థి కాంగ్రెసు, ఫెడరేషన్ కలసి చేసిన ఐక్య ఆందోళన, ప్రచారముద్వారా ఆంధ్ర విద్యార్థుల నందరినీ మోసగించి విద్యార్థులలో ఒక విధమైనటువంటి లేనిపోని అలజడిని కలిగించి వారు తద్వారా తమ ఫెడరేషను యొక్క బలాన్ని పెంపొందించుటకు నానా అగచాట్లు పడుతున్నారు. ఆప్రచారమును మీరు ఖండిస్తూ......"

"స్థానిక పత్రికా విలేఖరులతో విద్యార్థి కాంగ్రెసు, ఫెడరేషను కలసి పనిచేస్తున్నవని అభిప్రాయ పడితే అట్లా యెన్నటికి కలవమని చెప్ప వలసింది"

జరిగిన పోరాటాలలో ఎట్లు అందరు విద్యార్థులు కలసి కృషి సల్పారో, పైననే వివరించా. కాని ఉన్న యదార్థమును చెప్పుట వీరికి గిట్టదు. తమకిష్టం లేకపోయినా విద్యార్థుల వత్తిడి విద్యార్థి కాంగ్రెస్, ఫెడరేషన్ కార్యకర్తలతో ఐక్య సమ్మెకమిటీ ఏర్పడినట్లు జేసింది. కనుక ఆ ప్రదేశంలో ఏమిజరిగినా ఇది ఇతరచోట్లమాత్రం రహస్యంగాఉండాలి. అందుకు ప్రతిదానిని విద్యార్థి ఫెడరేషన్ కుట్రకింద ప్రచారంజేస్తే సరిపోతుందని వీరి వూహ. ఐక్యతా కృషికోసం విద్యార్థి ఫెడరేషన్ జరుపు ఆందోళన వెనుకఉన్న విద్యార్థి సామాన్యం యొక్క అభిలాషను గుర్తించక తప్పుతుందా? అయినా పత్రికా విలేఖరుల సహాయంతోను, సర్క్యులర్ల సహాయంతోను దానిని పెడమార్గమున బెట్టి నెగ్గగలమనుకొనుట భ్రమ. విద్యార్థులను యిట్టి ప్రచారం మోసపుచ్చినా, రెండు రోజుల పర్యమే. బందరు, గుంటూరు విద్యార్థులు ఐక్యతతో పోరాటం సాగించుతుండగా విద్యార్థి కాంగ్రెసు రాష్ట్ర నాయకులకు ఇష్టంలేకపోయినా ఆంధ్ర విద్యార్థులు ముందుకు కదిలారు. సభలు జరిపారు. సమ్మెలు జేశారు. వీరి ఆలోచనలు యెలాఉన్నా, విద్యార్థిలోకం మాత్రం ఆగలా. తమతోటి విద్యార్థి సోదరుల అండ నిలిచారు. ఇదే వీరి ఐక్యతా వ్యతిరేక పంథాకు విద్యార్థులు చెప్పిన చక్కని జవాబు. ఈ సత్యమును విద్యార్థి కాంగ్రెసు నాయకులు యెంత త్వరలో గ్రహించితే మన విద్యార్థుల కంత మేలు.

విద్యార్థి కాంగ్రెసు వర్కర్లకు విజ్ఞప్తి

మీ నాయకత్వం అనుసరించుచున్న విద్యార్థివ్యతిరేకపంథాను వివరించాను. మనలో మనం చీలి యున్నంతకాలం, ఐక్యమవుటకుతిరస్కరించునంతకాలం, మనపై బందరు ప్రిన్సిపాలు, గుంటూరు ప్రిన్సిపాలు పెత్తనం జేశారు. అవమానపర్చారు. లాఠీలక్రింద బాద ప్రారంభించారు. కాని మనం ఐక్యమయ్యాం. సమ్మె కమిటీలను యెన్నుకున్నాం. ఆ రోజు నుంచి విద్యార్థిజీవితంలో మార్పు వచ్చింది. నూతనోత్సాహం వెల్లి విరిసింది. ఆ రోజువరకు దూరంగాయున్న విద్యార్థులు పందలుగా సమ్మెను జయప్రదం జేయుటకు కృషి చేసారు. ఎచ్చటనుంచి వచ్చింది ఈ ఉత్సాహం? మన ఐక్యతత్వోనేగా. చివరకు నిరంకుశులయిన ప్రిన్సిపాళ్ళు లొంగి రాక తప్పలేదు. విద్యార్థులం జయించాం. ఈ అనుభవమును మనము ముందుకు తీసికొనుపోనవసరం లేదా? ఇంకా మన హక్కులకొరకు పోరాడ పని లేదా? మన బానిస విద్యావిధానమునకు స్వస్తి చెప్ప నవసరం లేదా? ఈ కర్తవ్యములను సాధించుటకు మీ నాయకత్వం యొక్క పంథా తోడ్పడుతుందా? ఒక్కసారి ఆలోచించండి. ద్వేషముల

(మిగతా 16వ పేజీలో)

చిన్న కథ

బీళ్లు దున్నేరు

పి. లక్ష్మీకాంత మోహన్

కోటుకనన్నా నల్లగావున్న ఆ చీకట్లో, స్మశానంలోకంటే నిశ్శబ్దంగావుంది. అక్కడ —సూరయ్య తాతయింట్లో—కూచున్న అపదిమంది రైతుల చెవుల్లోన్నూ, 'మామంత్రులుంటారు, మమ్మల్ని మీరేమీ చెయ్యలేరు' అని పెదబాబు షావుకారు అన్నమాట రింగురింగుమంటోంది; తమ వెనకటి జీవితపు తుంపుల్ని యేరిబయటకు పారేస్తూంది. నిశ్శబ్దం: తాతయ్య యింట్లోనేగాదు. ఆ గ్రామ మంతా అలికిడి లేని సముద్రంలో తేలియాడుతూన్నట్లు అవుపిస్తూంది: మధ్యమధ్య యేవో వొక చంటిబిడ్డ కేరుకేరు మనే ధ్వనో, యెంగిలి ఆకన్నా నాకటానికి దొరకని కుక్కమొరో, ముసలివాళ్ల దగ్గుదో తప్పితే యేమీ వినరావటంలేదు. మొత్తం గ్రామాన్నే నిశ్శబ్దత ఆవరించింది.

"వీరయ్యగాడి భూమిగాదిది: కిష్ట కోసివేసింది; మళ్ళీ మెరకేసింది. అది దొరగారి భూమే: మీదైతే విరిగి రేవులో పడక పోవును. తెలిసిందా!" నిగామాను, సముద్దారులు బరాబందీగా చెప్పారు.

"పెద బాబుగారు కొన్నారా భూమిని. ఆయన మనకి అవసరంవస్తే అడ్డువస్తారు. అట్టాంటి ఆయన కొన్న భూమిలో దొరబంది మీరంతా 'రెడ్డిగం' వెయ్యటం బాగాలేదు." గిరజాల కోటయ్య అన్నాడు.

రైతులంతా ఆగ్రహంతో ఉడికి పోతున్నారు. ముష్టెముటలుపోసిన ఆ ముఖాల మీద కన్నార్పని క్రోధం భగభగలాడుతూంది. విలవేసిన నాగళ్ళు చిరాకు పడుతున్నాయ్-బుసలుకొడుతున్నాయ్.

"మా తాత తండ్రులకాలం మట్టీ మేస్తున్నతుండాము. వారే వీరయ్యా నీకు తెలీదంటరా? అప్పుడు నువ్వు-మేము బీళ్లు దున్నేటప్పుడు మాలో వుంటివిగదరా? ఇవాళ రాజాగారు నీకు నాలుగెకరాలియ్యగానే పుచ్చుకొన్న మాటలు మాటావతా వంటరా? మా కష్టం...." సూరయ్యా తాత కెందుకో దుఃఖంపొర్లుకొచ్చింది; అవుకోటానికి ముఖం తిప్పుకొన్నాడు.

తాతయ్యవిచ్చూసిన రైతులకి మనమ్ము చలించింది. ఆ భూమిమీద తామూ, తమ పిల్లాజెల్లా, చేసినకష్టం, కార్చిన చెమటనీ తల్చుకొంటూంటే అందరికీ వొక్కసారిగా కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. [illegible] తమ పిల్ల పోయినా, తల్లి చచ్చిపోయినా తమకా [illegible] లేదు, కాని [illegible] యెన్నోయేళ్ళనించీ తామూ శ్రమించిన భూదేవిని, తమ పిల్లల నోటికాడకూటిని యింకోరు బలవంతాన పట్టుకెళ్ళుకుంటం చూస్తే అందరికీ తల్లికన్నా పిల్లకన్నా ఆఖరికి భార్యకన్నా విలువైన వస్తువును యెవరో [illegible] గొట్టుకున్నట్లుంది; రక్తం వలవలాకాగిపోతూవుంది.

"నామాటవిని తొలిగిపోండి. లేదా రేపీ పాటికి రాజాగారి మనుషుల్ని కోటలోంచి బదువందలమందిని [illegible]" విగామాను హామ్మీ తుమ్మీ తేల్చేశాడు.

"మీరేమన్నా చేద్దామనుకుంటున్నారేమో, మా మంత్రులుంటారు మీరేమీ చెయ్యలేరు; తెలిసిందా!" సముద్దారు కళ్ళు పెద్దవిచేసి, ముక్కుగొలతో పెంచి మరీ అన్నాడు.

రైతులు విభ్రాంతతపోయారు. పెదబాబు, షావుకారు, విగామాన్నా, సముద్దారు, పెకాడి రాజాగారు—వీళ్ళంతా ఆమాటే అంటారెందుకు? గ్రాంధీముతా వారు తమ వోట్లు వేయించుకున్నది. రైతుల భూమిని జమీందారు ఆక్రమిస్తూంటే చూస్తూవూరుకోటానికేనా?

సూరయ్యా తాత యింట్లోవున్న అపదిమంది రైతులూ అదే ఆలోచిస్తూన్నారు. మొత్తం గ్రామం అంతా అదే ఆలోచిస్తూంది: ఆ భూమి తమది కాదా?

"మనం బీళ్ళుదున్నాము, కష్టపడ్డాం...." నిశ్శబ్దాన్ని భేదించిన సూరయ్యా తాత ఆ మాట అని, మళ్ళీ, ఆలోచనా సముద్రంలో మునిగాడు.

'బీళ్ళు దున్నాము' యీమాట ఆరైతుల్ని తమ వెనుకటి జీవితాల్ని వొకసారి చూచుకొనుకి తల్లి తల్లి కేసింది. బాల్యం కథలోని మల్లమ్మదేవి, కలలో పాపారాయుణ్ణి లేపి నట్లుగా, అంతా యోచిస్తున్నారు.

అబ్బో! యిప్పటిదా, అప్పటిదా—అది చాలాకాలంనాటిమాట! (అప్పటికింకా యీ రాజాగారు పుట్టనూలేదు. ముసలి రాజాగారికి యింతపొలమూలేదు. యిప్పటిపొలం అంతా దినాంతి 'తేలిచలవా' తో తమబోటి రైతుల్దగ్గరనుంచి లాక్కున్నదే!)

కూడుకోసం సూరయ్య తాత ప్రాణం కొట్టుకలాడుతూంది. సూనెలనిదీపానికివుల్లే యెఱ్ఱని అగ్గి, తలగుడ్డలో దూరి మరీమాడుస్తూంది నెత్తిని.

"గాడిద కొడుకు ఇంకా గొడ్డకాడమేతది సర్దలేదల్లేవుంది" అని యింత పొద్దెక్కినా అన్నంమాట యెత్తకురాని తన మనమణ్ణి తిట్టుకొంటూ, నాగటి చాళ్ళలో అటూయిటూ తూల్తూ దున్నుతూన్నాడు సూరయ్య తాత. దొక్కలు ధోరుమంటూన్న యెద్లు మెడలు విరుచుకొంటూ పట్టులపంతాన లాగుతున్నాయి నాగళ్ళు, వాటివెనక, బాగాన్ని కాని [illegible] ముల్లుగర్ర [illegible] పుంటి [illegible] యుగలూ [illegible] వస్తున్నారు.

"నవతంతే ముంతల్లాలా! [illegible] యింటికి పోదాం. మీరు పిల్ల కూడా [illegible] తయ్యా" [illegible] యిచిన తాతయ్య. యిక పిల్లలో [illegible] లారించసాగాడు. అది యీగిగల్ని [illegible] గదమాయిస్తా. [illegible] అది [illegible] నరికి, [illegible] 'బిన్' మని గాలికదులుస్తూ సూరయ్యా తాతమాటల్ని వద్దించుకోకుండా వున్నాడు. వగల్లా పని చెయ్యాలి. సూరయ్య తాత [illegible] చెప్పు తప్పితే పడెయ్యడు. వక్కనే పావు కాదు బీల్లో వచ్చిగా పెరిగివుంది మంచి మేత. రెండు కదుస్లు బొక్కివస్తే బాగుంది. కాని సూరయ్య వదిలేలా తనుపి.

"గాడిద కొడుకు!..." యీసారి తనకాడ అందరికీ తెలియాలని గిగ్గిరిగా అన్నాడు. తేక పోతే యేంటి? [illegible] పేమో [illegible] గొడవ పెరుతూందె [illegible] మునిసిముండెమో బువ్వకట్టిపంపలేదయ్యో.

"యేందేయి సూరయ్యా తాతా యేగిరి గంతేస్తున్నావు, పిల్లని మాట్లాడమంటావా యెక్కడున్నావు" గిరజాల కోటయ్య [illegible] వెనక్కు తిప్పి నవ్వేడు.

"మీకేమిరా పూర్నో [illegible] పాలన మానులా! పదుదు పెళ్ళాం మొగుళ్ళయి తిరే, [illegible] నాకొళ్ళకి చెప్పులేవు. [illegible] వెదవదుక్కి! అదినూ. నన్నే యెక్కిరిస్తున్నావు. [illegible] మానమూ మీ యీడప్పుడు నేను మీకుమల్లే [illegible] తినేవాణ్ణి [illegible] ఉండటం [illegible] ఇస్తావి [illegible] మొగిరి నెత్తి [illegible] అది, అది......" [illegible] కొడుతున్నాయి మిగతా నాగళ్ళు.

పెళ్ళుతు పెళ్ళుతున్నాయి మట్టి విరిగిపోతూ గడ్డివిరిగి కప్పేస్తున్నాయి. అప్పుడప్పుడు అడ్డంవచ్చిన తుమ్మమొద్దుల్ని వాటిని తవ్వుకుంటూ సాగుతున్నాయి నాగళ్ళు. యెద్దలకి కాళ్ళగొర్లు [illegible] జాగ్రతపడుతున్నారు రైతులు. యెఱ్ఱనిఅగ్గి [illegible] మాడుస్తూంది. బీళ్లుదున్నుతున్నారు.

వొకరోజా, రెండురోజులా......యెన్నో రోజులు! వొక నాగలి, రెండునాగళ్లు... యెన్నోనాగళ్ళు! అగ్గి, యెఱ్ఱటి అగ్గి, మండుటగ్గిలో బీళ్ళుదున్నేరు.

చల్లివేయబడిన విత్తులు మొలకెత్తి, బుల్లి ఆకులతొడిగి, [illegible] చక్కలిగింతపెడుతూన్న గాలికి వూగాయి అటూయిటూ. కొత్తరక్తం వాంటికిపట్టి అంగుళం, అంగుళం...... పైరుయేపుగా పెరిగింది.

పొలం చూద్దామని వచ్చిన సూరయ్యా తాత చేతుచట్టూ తిరిగిమానిమేపడమేపు గట్టుమీద [illegible] కూడుపుకి ముఖంబెట్టి ఆలోచిస్తున్నారు. దారీతెంకలేని ఆవుదు వదిలోదిబ్బలా క్షవపడుతోంది.

అయ్యెయ్యమాపేతల్లిపిట్టి చెప్పింది. అంతా [illegible] చెప్పినట్లుగా తలచికొంటె గోళ్ళ వింటే తలిపేవుస్తుంది. యేదోచెప్పి మువ్వు వల్లింది, బంగారమౌతుంది పొమ్మన్నారు. పోశిపుచ్చేదు. యింకా నాలుగుముక్కలు చెప్పినా ఖాగుండేది. యెంత [illegible] [illegible] నచేతుల్లో యేముందో! [illegible] రాజాగారి ముందరికి [illegible] వచ్చి [illegible] కొడిపెట్టడం [illegible] యిప్పుడే [illegible] కుంచి [illegible] దైవమాయగాదా

(మిగతా 8వ పేజీలో)

ఆశాలత

'విశ్వం'

గుండెల్లో దూరిన యీ
మండే కొలిమల మంటలు
కండలు కొరికేస్తున్నవి

★

నిండుకొన్న మానవతను
చెండాడే ద్వేషాగ్నుల
కింధనమై, అమాయకులు
వందలకొలదిగ అరుగో,
పందల కత్తుల వేటకు
చిందర వందరగా పడి
భారత భూమిని రక్త
ప్లావిత మొనరిస్తున్నారు.

★

ఒకవేపున దేశభక్తి
తికమకలై ప్రభుత్వాలు
ఒకటే దీక్షగ పేదలు
టకటకలాడిస్తున్నారు.
వికలాంగుల ఆర్తధ్వని
వికట హృదయ కుహరాల్లో
నికి దూరుటలేదా?
కడుపు చేతబట్టుకొనీ
కడవరకూ పనిచేసే
కార్మికులను, కడుపుమాడ్చి
దోచుకునే యజమానుల
కంచుగుండె గణగణలో
కరడుగట్టి రాక్షసత్వ
మరాజకం చేస్తున్నది:
అందరనణ చేస్తున్నది.
మాడుతున్న శ్రమజీవుల
అగచాట్లను గమనించక
అస్తవ్యస్తపు నేతల
కసిపట్టిన ఉద్యోగులు
రసమూర్చిన పీనుగులను
రాజవీధి చితి పేరిచి
కాలుస్తున్నారు గో!

★

ఏమైనది దేశభక్తి?
ఏమైనది మనుష్యత్వ
మేమైనది ప్రజాసేవ?
ఏమైనది ఆత్మసాక్షి?
ఎక్కడిదక్షమ్మ జాతి ఎక్కడిదీక్షే

★

దేశంకోసం మానవ
దివ్యత్వంకోసంగా,
తీద్రించిన అర్ధాకలి
చెంద్రనిప్పులార్పాలని

అదిగో అదిగో! కార్మిక
కర్షకలోకం ముందుకు
పోరాటం సాగిస్తూ
పోతున్నారరు గరుగో!
కాలవప్నికబ్దాల్ వారు
రాలిపోరు తుపాకులకు
ఒక్కొక్క నెత్తురు బొట్టున
ఒక్కొక్క సున్నీ పోటున,
ఒక్కొక్క లాఠీ తాపున,
లక్షలాది శ్రమజీవులు
దీక్షబూని మానవతా
రక్షణకై మొలుస్తారు.
దేశానికి, లోకానికి
దివ్యైశ్వర్యం చేకూర్చి
విశ్వగతిని ముందునకే
విధిగా నడిపించేందుకు
విషాదాల పెడలదోలి
విశృంఖల ప్రతాపాన్ని
వెలిబుచ్చుతు పెడలుతున్న
వీరుల నాపేదెవ్వరు?
నేడో రేపో ద్రోహం
కాదు వేరుమాటనిజం
పీడిత తాడిత శక్తులు
బీడునేల మొదలంటా
కాడిగట్టి దున్నుతారు;
తాడు తెగిన కుక్కల తల
తల తిరుగుడు మొరుగుళ్ళకు
తాళం వేసేస్తారు;
దౌర్జన్యపు ద్రోహుళ్ళకు
దారులు కట్టేస్తారు;
ధర్మం స్థాపిస్తారు;
దయ పరిపాలిస్తారు.

★

ఆ కార్మిక శక్తొకటే,
ఆ కర్షక శక్తొకటే,
ఆ పీడిత శక్తొకటే,
అదే అదే మతకక్షల
నావగల్గు మహాశక్తి;
అన్యాయపు తుపాకులను
అణుశాలను తొచగలది;
అస్తవ్యస్తపు పాలన
నంతం చేసేయగలది.
అందులకే అందులకే
అనంత్యాక జనతాలత
ఆశలు చిగిరిస్తున్నవి
ఆకాశం ప్రాకినాయి.

గ్రంథావలోకనం

అపనింద

సంఘసంస్కారాన్ని ప్రబోధించే నాటకం. రచయితలు : వానిరెడ్డి భాస్కరరావు, సుంకర సత్యనారాయణ గార్లు. ప్రజాశక్తి ప్రచురణాలయం (బెజవాడ) షాపు 15గవ ప్రచురణ. 92 పేజీలు. వెల : 1—2—0

రంగయ్య అనే వకీలు వృద్ధాప్యంలో రెండో పెళ్ళి చేసుకుంటాడు. చనిపోయిన మొదటి భార్య సంతానం పార్వతి బాల వితంతువై యింటపడివుంటుంది. కొడుకు ప్రసాద్ ఇంటర్ ప్యాసయ్యాడు. పార్వతి తన జీవితంపైవున్న అసంతృప్తివల్ల సవతితల్లితో గిల్లికజ్జాలు పెట్టుకొంటుంది. ముసలిభర్త అని కుళ్ళుతున్న సుశీల జీవితాన్ని మరింత బాధాకరం చేస్తుంది. పార్వతి.

వకీలుకు మిత్రుడుమూర్తిగారు. కాలేజీలో తెలుగు పండితుడు. ఆయన కుమార్తె మాలతి స్కూలుఫైనల్ దాకాచదివి, చదువు చాలించి తండ్రి యిల్లు దిద్దుతూ వుంది. భుజంగరావు మూర్తిగారి మేనల్లుడు. డాక్టరు పరీక్ష ప్యాసయి కొత్తగా ప్రాక్టీసుపెట్టాడు. చిన్నప్పటినుండి మాలతికి నిర్దేశింపబడిన వరుడు. కాని వారిద్దరి స్వభావాలు వేరు.

భుజంగరావు విషయలోలుడు. పార్వతిని ... కూడ అపహరించుతాడు. మాలతి అతన్ని పెండ్లాడ నిరాకరించుతుంది. తండ్రితో తాను ప్రసాదును ప్రేమించుతున్నానని చెప్పివేస్తుంది.

...

వీళ్ళదున్నేరు

(7 వ పేజీ తరువాయి)

...

పడుగు దెబ్బ

ధనకుధరం వెంకటాచార్య

...

నైజాంలో ముస్లింలు సుఖపడుతున్నారా?

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ దుష్టచరిత్ర

మఖ్దూం మొహియొద్దీన్
అఖిల హైద్రాబాద్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ 1927లో స్థాపింపబడింది. దీన్ని రాజకీయాలతో సంబంధంలేనిదానిగానూ, ముస్లిముల హక్కులను మతాన్ని సంస్కృతిని కాపాడే ఆశయంతోనూ, కొద్దిమంది జాగీర్దార్లు పెద్దవులూ స్థాపించారు. కాని ఆ మరుసటి సంవత్సరమే, అంటే 1928 లో, జాతీయోద్యమ ప్రభావం తన సంస్థానంలోకూడా ప్రతిబింబించవచ్చునని బెదరిన నైజాం ప్రభుత్వ ప్రోత్సాహంతో, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థ నిబంధనావళిలో ...

...

నైజాంలో ముస్లిముల దుర్భర దారిద్ర్యం

ముస్లిములహక్కులను తాను సంరక్షిస్తాననీ, ముస్లిముల అభివృద్ధికి పోరాడుతాననీ, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకత్వం పెద్దగా ప్రచారం సాగించింది. ముస్లిం ప్రజాసామాన్యంకూడా, దీన్ని తమసంస్థగా పరిగణించారు. కాని ఇత్తెహాదుల్ ముస్లిమీన్ ముస్లిం ప్రజాసామాన్యాన్ని యేమి వుద్ధరించిందో చూదాం.

పెద్ద జాగీర్దార్లనీ, పారిశ్రామికాధిపతులనీ, ఉద్యోగులనీ, నైజాం సంస్థానంలో రెండువేల ముస్లిం కుటుంబాలున్నాయి. వీరు మినహా తక్కిన 22 లక్షల ముస్లింప్రజలు, యితర ప్రజానీకంలాగానే కటిక దరిద్రంలో వున్నారు. సుమారు 2 లక్షలమంది ముస్లిములు ప్రభుత్వోద్యోగాల్లో (గుమాస్తాలు, ఉపాధ్యాయులు, నౌకర్లు)వున్నారు. ...

...

ముస్లిం రైతాంగానికి మేలు చేస్తోందా?

...

"ఇస్లాం"అంటే జాగీర్దార్ !

...

"మనది పాలకవర్గం"

...

ముస్లింకార్మికులనేమైనా ఉద్ధరిస్తోందా ?

...

రాజాగారి జీతం 8 అణాలు

...

బూటకపు సంస్కరణలపట్ల తలతిరుగుడు విధానం

...

(మిగతా 12 వ పేజీలో)

తెలంగాణ ప్రజలపై నైజాం ...

నల్లగొండజిల్లాలో గత కొన్నిమాసాలుగా జరుగుతూన్న ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ప్రజలు లక్ష్యంచేయలేదు. ఐక్యమై సంఘటిత శక్తితో తమ సంఘాలను బలపర్చుకొని, దేశముఖ్‌లు, ప్రభుత్వాధికార్ల లంచగొండితనాలను, దౌర్జన్యాలను ఎదిరించుతూ వచ్చారు. ప్రభుత్వం రిజర్వుపోలీసులనుతెచ్చి, కాల్పులభయం కలుగజేసి, కాంగ్రేసులు అనాయించి, జైళ్లలోపెట్టి ప్రజాఉద్యమాన్ని నాశనంచేయాలనీ, జమీందార్ల దౌర్జన్యాధికారాన్ని గ్రామాలలో తిరిగి స్థాపించాలని ప్రయత్నం చేసింది.

రిజర్వుపోలీసు పనికిరాలేదు

ఈ ప్లానుతోనే జనగామతాలూకా కామారెడ్డి గూడెంవద్ద డేరాలువేసి 60—80 మంది రిజర్వు పోలీసుల మకాంవేశారు. ఈ పోలీసులు గ్రామాలమీదికివెళ్ళి ప్రజలను హింసించి పట్టివనుల వగైరా తిరిగి చేయించాలని ప్రయత్నించారు. కాని సాధ్యపడలేదు. ప్రజలు వారిపై బహిష్కార ఆయుధం ప్రయోగించారు వారికి ఎక్కడ మంచినీళ్ళుకూడ పుట్టకుండాచేశారు. దీనితో అగత్యా పోలీసులు కామారెడ్డిగూడెం నుంచి మకాం ఎత్తివేసి రెండుమైళ్ళ దూరంలో వున్న ముంత్రాయి గ్రామసమీపంలో రోడ్డు పక్కన ఒకరైసుమిల్లువద్ద డేరాలువేసుకున్నారు. ఇక్కడి పెత్తందారు విసునూరు రామచంద్రారెడ్డి ఈ మైనదానికి బాధ్యత తీసుకున్నట్లు తెలిసింది. దీనికి కారణం ఆయనకు అక్కడి అందరి రైతులకు 30 ఎకరాల భూమివిషయమై చాలాకాలం నుంచి తగాదా వస్తోంది.

సూర్యాపేటతాలూకా బాలెముల గ్రామంలో 20వ తేదీన అనంతరెడ్డి, మల్లారెడ్డిగార్లను పట్టి చంపినతరువాత ఆ గ్రామంవద్దకూడా రిజర్వుపోలీసుదళాన్ని పెట్టారు. వారు ప్రతిదినం గ్రామంమీదపడి, కోళ్లు, కోడిగుడ్లు, బియ్యం వగైరా లంచాలకోసం, వెట్టిచాకిరీని తిరిగి నెలకొల్పడానికి ప్రయత్నాలు చేశారు. కాని వారి ఆటలు సాగలేదు. ప్రజలు వారిపై బహిష్కరణ ప్రారంభించారు.

మిలిటరీని తెచ్చారు

రిజర్వుపోలీసులవల్ల ఏమీ కాకపోవడంచూచి ఆర్. మీర్జా మిలిటరీని పంపాడు. సూర్యాపేట వద్ద దాదాపు 150 డేరాలు నిర్మింపబడ్డాయి. ఈ వందల మిలిటరీ సైనికులు, మెషిన్‌గన్‌లు మొదలైన మారణసామాగ్రితోను, 150 లారీలను వచ్చి మకాంపెట్టారు.

ప్రజల విప్లవ కార్యక్రమం

ప్రజలు తమ గ్రామాలు బందీగా వున్నందు వల్ల, పోలీసు దాడులనుండి రక్షించుకోలేమని నిర్ణయంగా పొరుగుగ్రామాలలో సంఘ నిర్మాణానికి పూనుకున్నారు. ఈవిధంగా బాలెముల హత్యలతర్వాత, ఆప్రాంతపు ప్రఖ్యాత పోలీసు కులైన మాణిక్యారావు, అన్నారెడ్డి ప్రతాపరెడ్డి గార్ల గ్రామాలు కొన్ని సంఘంలో చేరినవి.

సంఘాలు ఏర్పడడమే ఆలస్యం. విప్లవకార్యక్రమాన్ని కొనసాగించుతున్నారు ప్రజలు.

మాణిక్యారావు రైతుల భూమిని లాక్కొని, భూస్వామి అయినాడు. సంఘం ఏర్పాటు కాగానే, మాణిక్యరావు, భూమిని వాపసు ఇవ్వకుండా, గ్రామాన్ని వదలి సూర్యాపేటకు వెళ్ళిపోయాడు. రిజర్వుపోలీసు రక్షణతోనే మళ్ళీ గ్రామంలో చేరి...

పాండురంగారావు అనే షావుకారు, గుమాస్తాలు, కారిగా వదిలేసి, ప్రజలనుంచి లంచాలు తీసి ...న్నాడు. గ్రామంలో వాలమంచిమంచి అప్పులు ఇస్తున్నాడు. లంచాలతప్పుతో రెండు మంచి భవగం కోడెలను కొన్నాడు. సంఘం ఏర్పాటు కాగానే భయపడి ఒకరాత్రి ఎవరికి చెప్పకుండా పారిపోయాడు. ప్రజలు ఈ కోడెలను స్వాధీనం చేసుకొన్నారు. అమ్మివేసి వచ్చినడబ్బునుంచి అతడు చేసిన అప్పులను తీర్చివేశారు. మిగిలిన సొమ్ము గ్రామసంఘం లెక్కలలో జమకట్టారు.

దేశముఖు రౌడీలను ఎదిరించారు

అన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఒకింత 80వేలఎకరాల అధిపతి. ఇప్పటికి ఎతెల్లి, చిలుపకుంట్ల, ...వకల్లు గ్రామాలు సంఘంలో చేరినవి. ... స్థాపన, ఊరేగింపులు జరిగినవి.

ఎతెల్లిగ్రామం చెరువువింతా వీక్షున్నవి. ఆ దేశముఖు ఆగ్రామాల చెరువులన్నిటి నీరు తన చేయించి, చెరువు దోపట్టుభూములలో ... పైరు వేస్తూవచ్చాడు. అదేప్రకారం ... చేయడానికి ... చెరువును ఖాళీచేయ పూను కున్నాడు. కాని రైతులు, తమకు చెరువులో ... వంటకు (వేసంగి) నీరుకావాలని, అడ్డగించారు. దేశముఖు ..., ... తుపాకులతోవచ్చి భీభత్సంచేశారు. ... ప్రజల సహాయంతో ఎతెల్లి ప్రజలంతా ... కాలీలను ఎదిరించి ... అనివేశారు. ... బలవంతంగా చెరువు నీరాలను కాపలా ...

గ్రామాలలోని ప్రజావ్యతిరేకులంతా ప్రజలను ... బతుకుతున్నారు.

దేశముఖు పరాజయం

చెరువుపల్లి గ్రామంలో దాదాపు 80 ఎకరాల చెరువు లోతట్టుభూమి వుంది. ఇందులో 15 ఎకరాలు దేశముఖు స్వయంచేయ తలపెట్టాడు. ఇది 12 గ్రామాలలో వేలకొద్దీ యకరాల భూమి వుంది. అయినా, రైతులకు కూలీలకు ఆ 15 యకరాల భూమిని దక్కనీయకుండా చేయాలను కున్నాడు.

కాని రైతులు, కూలీలు ఆంధ్రమహాసభ నాయకత్వాన అందరితోవెళ్ళి, దేశముఖు ఆక్రమించవలచిన భూమిని దున్నుకున్నారు. సేద్యం చేసుకున్నారు. దేశముఖు మనుష్యులు అరి ... వచ్చినదారినే పోవలసివచ్చింది.

పట్వారీల పలాయనం

తొప్పారం అనే శాల్వా గ్రామం (గవర్నమెంటుది) కావసగోను అనే నారాయణ పుల్ సంస్థాన గ్రామం. ఒకదానికొకటి ఆనుకొని వుంటాయి. రెండుగ్రామాల పట్వారీలు రైతుల చేత వెట్టిచేయించుకుంటారు. రైతులు వెట్టివానిని దున్నాలి. వెట్టిఎడ్లు కట్టాలి. మందలు పెట్టాలి, లెవీ వసూళ్ళ సందర్భంలో పట్వారీ ఒక్క తొప్పారం గ్రామంలోనే రు. 1500 లంచాలు గుంజాడు. కస్టమ సమయంలో అప్పులపేరుతో అదనంగా వసూలు చేయడం. పేదా సొసైటీ ... అపహరించడం, లెవీ మాఫ చేయిస్తానని ధనం వసూలు చేయడం - వాడి ఎత్తిపాటి. ... ఇండ్లు తుడవడం, బట్టలు ఉతకడం, ... మొదలైన పనులేస్తే చేయాలి. పాలికులు అన్ని వ్యవసాయపు పనులు ... చేయాలి.

పీటింది ప్రజలకు హద్దుదాటింది. రెండు నెలలుగా ఈ రెండు గ్రామాల ప్రజలు ఆంధ్ర మహాసభ ఆధ్వర్యాన ఐక్యమై, వెట్టిచాకిరీని పూర్తిగా మానివేశారు. పట్వారీ రామారావు ప్రజల యొక్క మంచిగా వదిలేస్తేనేగాని బ్రతుకు తెరువు లేదని గ్రహించారు. గ్రామంలో తాను వసూలుచేసిన సొమ్మంతా తిరిగి యిచ్చేస్తా నంటూ, ... కాగితాలు తీసుకొన్నారు. వాటి ప్రకారం రు. 60 లు ఇచ్చివేసి, ఇవ్వలేకుండా మరి ... కాని, రైతులు తానుకొన్నట్లు ... వారిలో చాలా మార్పువచ్చింది. అన్ని ... తీసుకున్నారని ఒత్తిడిచేశారు. పట్వారీ ... ఒయటపడింది. అతడు, అతనితో కావసగోను పట్వారీపలాయనమంత్రం పఠించారు. గ్రామం వదిలి పారిపోయారు.

దేశముఖుల కుట్రలు

ప్రతాపరెడ్డి తన స్వగ్రామమైన ఎర్రపాడులో తన పరిసర గ్రామ దేశముఖులం దరినీ - పాండురంగారావు (పాతర్లపాడు), వెంకటరామారావు, సాకేతరాంరావు (కండగల్లు), సీతారామారావు (మల్లాపూర, కొత్తగూడెం) — సమావేశం జరిపి ప్రజలపై పోలీసుదాడి జరిపించడానికి ప్లానులు ఆలోచించారు. ప్రజలకు వ్యతిరేకంగా అంతా ఐక్యమైనారు.

సూర్యాపేట, జనగామ తాలూకాలలో గ్రామా...

పేల్చబడిన తుపాకి కాల్పులు - ఇరువురి వీరమరణ...

స్త్రీలపై దౌర్జన్యాలు - వందలాది ...

మీర్జా ఇస్మాయిల్ కాంగ్రెసువాది అట!

ఒకవైపున ప్రజలు ఇలా విప్లవపోరాటం సాగించుతూవుంటే, మరోవైపున, సూర్యాపేట కాశీయువారిలమని పేరుపెట్టుకొన్న కొంత మంది ప్రభుత్వానికి లొంగిపొమ్మని, ప్రజలలో ప్రచారం ఆరంభించారు. స్థానిక బూర్జువా ... కొట్టకోలం రామకృష్ణయ్య ప్లాను మార్పులు చర్చలను సాగనిస్తే అందయ్య. నైజాంకాంగ్రెసు ప్రచారకుడు వెంకటనారాయణ అంతా కలిసి, పోలీసుదాడిని ఎదిరించడానికి సిద్ధపడుతున్న పాత సూర్యాపేట ప్రజల వద్దకువచ్చి ప్రచారం సాగించినారు. మీర్జా ఇస్మాయిల్ కాంగ్రెసు వాది అనీ, ప్రభుత్వంతో రాజీపడాలనీ, కమ్యూనిస్టులమాటలువింటే మిషన్‌గనులువచ్చి ప్రజలను కాల్చిచంపుతాయని బెదిరించారు. రైతులు అంతా, మమ్మలను కాల్చివంపే ప్రభుత్వంతో సాను రాజీలేదని, గట్టిగా మందలించి, చీవాట్లు పెట్టినవెంటనే వచ్చినదారి పట్టినారు.

కాంగ్రెసు పేరుతో ప్రజావ్యతిరేకులు

అదివింగా ఒకచోటనేగాదు ప్రచారం. బాలెముల కాల్పుల తర్వాత, గ్రామాలలో ముఖ్యంగా పోలీసు మిలటరీదాడి ప్రమాదమున్న గ్రామాలలో, ఒక్క పెట్టున ముమ్మరంగా ప్రచారం సాగింపారు. దీని ప్రధానాంశాలివి.

(1) సంఘాలుండవచ్చునుగాని, ఏకాంగ్రెసో రైతుసంఘమో వుండాలిగాని, కమ్యూనిస్టు పార్టీతో సంబంధం వద్దు. ఉంటే ప్రభుత్వం ఇలాగే కాల్చి చంపుతుంది.

(2) నాయకులు రహస్యంగా వుండటంవలన ప్రభుత్వం ప్రజలను కాల్చి చంపుతున్నది. వారిని పట్టియిస్తే ప్రభుత్వం ఏమీ అనదు.

ఈ ప్రచారం సాగించింది ... వారు, వారి ఏజెంట్లు ... పాచికలు పారలేదు.

... కండగల్లు, ఆత్మ... ప్రజలను కాంగ్రెసులో చేరమని ... నప్పటికి ప్రజలు నిరాకరించారు ... కాయలు, ప్రజలతో మాట్లాడ... ష్లా ... మాట్లాడ...

పాతసూర్యాపే...

మిలిటరీ దం...

సూర్యాపేటవద్ద క్యాంపులో ... గ్రామాలపై దాడులు సాగి... సన్నాహాలు చేసుకుంటున్నా... లలో ఆంధ్రమహాసభకు, ... కేంద్రాలుగావున్న గ్రామాల... నాలు చేయడం, ప్రజలపై ద...

20వేల బట్టలమిల్లు కార్మికుల సమ్మె

సంస్థానమంతటా తమ హక్కులకోసం పోరాటం

రాష్ట్రమంతటా సుమారు 20 వేలమంది బట్టలగిర్నీ కార్మికులు నవంబరు పదకొండుమంచి సమ్మె చేస్తున్నారు. నాందేడ్, గుల్బర్గా, వరంగల్, హైదరాబాద్, సికింద్రాబాద్ అన్ని ముఖ్యమైన బట్టల పరిశ్రమ కేంద్రాలలో సమ్మె జరుగుతూవుంది.

బట్టల గిర్నీ కార్మికులు గత సంవత్సరము లో తాము విపరీతమైన యిబ్బందులకు లోనవుతున్నా ఓపికగా వుత్పత్తి కుంటుపడకుండా కాపాడుకుంటూ వచ్చారు.

అధికభాగం కార్మికులకు నెలకు రు. 8 ల మంచి 20 వరకు మాత్రమే జీతాలు. కార్మికులు ఈ దిగువకోర్కెలు కోరారు.

(1) ఇప్పుడున్న జీతాలపై నూటికి 50 వంతు పెంచాలి. ఏకార్మికునికు రు. 38 లకు తక్కువ జీతం వుండకూడదు.

(2) రు 25 లు అదికవరలఅలవెన్సు ఇవ్వాలి.

(3) సెలవు అవకాశాలు ఎక్కువచేయాలి. సంవత్సరానికి నెలరోజుల జీతంమీద సెలవు

(4) రాత్రిపనికి 25% అదనపు జీతంఇవ్వాలి.

(5) రోజుకు 8 గంటలే పనివుండాలి. రాత్రి పని 7 గంటలే వుండాలి.

(6) యుద్ధకాలంనుంచి మూడు నెలలజీతం బోనసు యివ్వాలి

(7) యూనియన్‌ను గుర్తించాలి.

(8) అరెస్టుచేయబడిన నాయకులను విడుదలచేయాలి.

యజమానులు కార్మికుల్ని మరింత యిబ్బంది పెట్టుతూ వారి న్యాయమైన కోర్కెలనుకూడా నిరాకరించారు. గడిచిన మూడునాలుగునెలల్లోను అన్నిచోట్ల బట్టల కార్మికులు తమ కోర్కెలను విచారించడానికి మధ్యవర్తి పరిష్కారసంఘం తీర్పరించాలని ఆందోళన చేశారు. ప్రభుత్వం వివరీతంగా అలక్ష్యముచేస్తూవచ్చింది. చివరికిపం మాటగూడా పరిష్కారం కుదుర్చలేక విఫలమైనవి.

కార్మికులు 21 రోజుల ముందుగా సమ్మె నోటీసుయిచ్చి న్యాయబద్ధమైన సమ్మెకు పూనుకున్నారు.

ప్రభుత్వం కార్మికుల కోర్కెలు అంగీకరింపచేయడం లేకపోగా, మిల్లు యజమానులనే బలపరుస్తూవుంది. కార్మికుల యీ న్యాయమైన పోరాటాన్ని "అక్రమ సమ్మె"గా ప్రకటించింది.

ఔరంగాబాద్, గుల్బర్గా, సికింద్రాబాద్, కేంద్రాల్లో కార్మిక నాయకులను అరెస్టుచేసింది. కామ్రేడ్స్ మఖ్దూం, రాజబహద్దూర్, రామనాథం మొదలైన చాలామంది ముఖ్య ట్రేడ్‌యూనియన్ నాయకులపైన వారంట్లు జారీ చేసినట్లు తెలుస్తున్నది. అన్నిచోట్ల ప్రత్యక్షంగా స్థానికాధికారులు మిల్లుల యజమానులకు తోడ్పడుతున్నారు.

పేటలు, ప్రజాసంఘాలు, కార్మికసంఘాలు తమకోసం బట్ట, నూలు వస్త్రయిచేసే 20 వేలమంది కార్మికుల్ని బలపర్చాలి. వారి న్యాయమైన హక్కులకోసం జరిగే న్యాయమైన పోరాటాన్ని అన్నివిధాలా బలపర్చాలి. సమ్మెకు వీలైనంత ఆర్థిక సహాయం చేయాలి. కార్మికులు తమ నాయకుల విడుదలకోసం, నిర్బంధాలు తొలగించుకోవడానికి చేసే ఆందోళనకు సహాయం చేయాలి. పత్రికలద్వారా, సమావేశాలద్వారా ఆందోళన చేయాలి.

ఈ సందర్భంలో సమ్మె చేస్తున్న బట్టల గిర్నీల కార్మికులుగూడా ఒక సంగతి గుర్తించాలి. దేశమంతటా హిందూ - ముస్లిం కొట్లాటలు జరుగుతున్నవి. తమమధ్య అలాంటివేవీ రాకుండా జాగ్రత్తపడుతూ తమ ఐక్యపోరాటం ద్వారా దేశానికి మార్గంచూపాలి.

గతమూడేళ్ళలోను (1943-45) మిల్లుయజమాన్లకు వచ్చిన లాభాలు చూడండి

1. ఉస్మాన్ షాహిమిల్సు (నాందేడ్) రు. 1 కోటి 15 లక్షల 46 వేల 8 వందలు.
2. అజాం జాహిమిల్సు (వరంగల్లు) రు. 1 కోటి 31 లక్షల 3 వందలు.
3. రాంగోపాల్ మిల్సు (సికింద్రాబాద్) రు. 26 లక్షలు.
4. మెహబూబ్ షాహిమిల్సు (గుల్బర్గా) రు. 1 కోటి 45 లక్షల 14 వేలు.

ఈ మిల్లుకు గత 5 వం॥లోను వచ్చిన లాభం అసలు పెట్టిన పెట్టుబడికి 5 రెట్లుంది.

ఈ మూడేళ్ళలోను కార్మికుల జీవితావసర వస్తువుల ధరలు మూడురెట్లు పెరిగాయి. కాని వారి జీతాలలో నూటికి 45 వంతుకంటె ఏ మిల్లులోను పెంపుదల జరగలేదు. అధికధరల అలవెన్సులు అజాంజాహి మిల్సులో కార్మికుని జీతంలో నూటికి 50 వంతులు. ఉస్మాన్‌షాహి, రాంగోపాల్ మిల్సులో నూటికి 33⅓ వంతులు. చొప్పున మాత్రమే ఇవ్వబడుతున్నాయి.

...ం మిలటరీ విజృంభణ

...ల్లో గ్రామాలపై దండయాత్రలు

వీరమరణం పలువురికి గాయాలు

...ందలాది అరెస్టులు

... ప్రచారం సాగించింది ప్రధానంగా గ్రామ ...ందారులు, వారి ఏజెంట్లు. అయినా వారి ...లు పారలేదు.

...ంగారం, కండగల్లు, ఆత్మకూరు దేశముఖులు ...ను కాంగ్రెసులో చేరమని ప్రోత్సహించి ...కి ప్రజలు నిరాకరించారు. ప్రభుత్వ అధి...ం, ప్రజలతో మాట్లాడవలెనని వస్తున్నప్పు ...దేశిరంగా మాట్లాడుతున్నారు.

పాతసూర్యాపేటపై మిలిటరీ దండయాత్ర

...ర్యాపేటవద్ద క్యాంపులో దిగిననాటినుంచి ...లపై దాడులు సాగించడానికి, మిలిటరీ ...హాలు చేసుకుంటున్నారు. ప్రతిదినం లారీ ... ఆంధ్రమహాసభకు, కమ్యూనిస్టు పార్టీకి ...ద్రాలుగావున్న గ్రామాలకు వెళ్ళి ప్రదర్శ...ం చేయడం, ప్రజలపై దండయాత్రకు తమ ... గ్రామాన్ని పరిసరా...లను పరిశీలించి రావడం మొదలు పెట్టారు.

ఇవన్నీ పూర్తికాగానే తరువాత 15వ తేదీన తెల్లవారకముందే పాతసూర్యాపేట గ్రామాన్ని 500 మంది మిలిటరీ సైనికులు చుట్టుముట్టారు. పొదలచాటు పేలులో దాక్కున్నారు. ప్రజలకీ సంగతి తెలిసింది. మిలిటరీ సైనికుల నుండి తమ గ్రామాన్ని కాపాడుకోడానికి స్త్రీలు పురుషులు బైటకు వచ్చారు. ప్రజలు బైటకిరాగానే మిలిటరీ విజృంభించి కాల్పులు సాగించింది. ఒక వాలంటీర్ కమాండరు కామ్రేడ్ నరసాని నరసయ్య ధైర్యంగా ముందుకువచ్చి మిలిటరీని సంబోధించి ఇలా చెప్పారు. "మీరిలా ప్రజలపై తుపాకులు కాల్చడం అన్యాయం. మాహక్కులకోసం మేం పోరాడుతున్నాం. మమ్మల్ని చంపడం, మాపై దౌర్జన్యాలు చేయడం మీకు తగదు" అతని మాటలు పూర్తికాకముందే అతనిపై తుపాకి గుళ్ళు కురిసాయి. నరసయ్య అక్కడే కూలిపోయాడు. దీనితో ప్రజలు ఉద్రిక్తులయ్యారు. వడిసెలతో మిలిటరీపై రాళ్ళు విసరసాగారు. సైనికులు ఆ రాళ్ళకు అందకుండా నేలపై పడుకొని తుపాకులు కాల్పసాగారు. ప్రజలు తుపాకులకు భయపడకుండా ముందుకు తోసుకు రాసాగారు. నరసయ్య శవాన్ని లారీలో వేసుకుపోవాలని పోలీసుల ప్రయత్నం. తమ నరసయ్య శవమైనా మిలిటరీ చేతులలో పడకూడదని ప్రజలు దగ్గరకు వస్తున్న ప్రజలపై టియర్‌గ్యాస్ ప్రయోగించింది. తుపాకులు కాల్చడానికి జంకింది. ఈ టియర్‌గ్యాస్‌ను ... తెలియని ప్రజలు ... అయినా ఇంకా కొందరు ముందుకు ... అంగంగ్రామంలో మిలిటరీ వాళ్ళు చేతికి దొరికినవారినెల్లా పట్టుకుని తాళ్ళతో చేతులు కట్టివేసి, కొట్టడం మొదలు పెట్టారు.

గ్రామంలోని ప్రజలు కొందరు తప్పించుకొని వెళ్ళి చుట్టుపట్టుగ్రామాల ప్రజలను - గట్టికల్లు, సింగారం, పాతర్లపాడు, మొదలగు గ్రామాల నుంచి తమకు సాయంచేయమని కోరినారు. సుమారు 4 వేల ప్రజలు పాతసూర్యాపేట చేరుకున్నారు.

స్త్రీలను హింసించారు

మరణించిన నరసయ్యను లారీలో వేసుకొని మిలటరీ, గ్రామంలో ప్రవేశించ బోయినారు. ప్రజలు వారిని చుట్టుముట్టి గ్రామంలో చేర నివ్వక, గ్రామంనుంచి వెళ్లిపోతూన్న స్త్రీలకు అవకాశమివ్వ ప్రయత్నించినారు. కొందరు మిలటరీ వారు, స్త్రీలను అడ్డగించి, బూతులు తిట్టుతూ కొట్టడం ప్రారంభించారు. కొందరిని చెట్లకు గూడా కట్టివేసి కొట్టినారు.

అంగంటివేపు ప్రజలు మిలిటరీని ప్రతిఘటించారు

మిలటరీ గ్రామాన్ని మరోవైపునుంచి చుట్టుముట్టి గ్రామంలో ప్రవేశించడానికి పూనుకున్నారు. అక్కడగూడా వారిని ప్రజలు ప్రతిఘటించి సుమారు అర్ధగంటవరకు ఆపినారు. ఈవిధంగా ప్రతిఘటించిన ప్రజలను 160 మందిని అరెస్టు చేసి తీసుకొని వెళ్ళినారు.

ఇంతమందిని ఒకపెట్టుననిర్బంధింపుచూ అరెస్టు చేసి తీసుకవెళ్ళుతూన్న మిలటరీలో ఒకభాగం, పాత సూర్యాపేటనుంచి ఆత్మకూరు, నెమ్మికల్లు వారిలోవున్న ప్రజలపై తిరిగి కాల్పులు చేయడానికి తుపాకులు బయటికి తీశారు. ప్రజలుదూరముగా తొలగి, రాళ్లు విసరసాగారు. కొంత సేపటికి చెదిరిపోయారు.

రెండవసారి కాల్పులు

మిలటరీవాళ్ళు మళ్ళీగట్టికల్లుకు వెళ్ళేత్రోవలో ప్రవేశించి, అక్కడవున్న ప్రజలపై కాల్పులు సాగించారు. దీనిఫలితంగా దండ ముత్తయ్య (సింగారం) కాలువిరిగిపోయింది. వల్భూరి భిక్షం గారికి (పాతర్లపాడు) ఎక్కడకొక్కలో తుపాకి గుండు తగిలి అపాయపరిస్థితిలోవున్నాడు.

మరణించిన నరసయ్యగారిని లారీలో పడవేసుకొని తక్కిన ఇద్దరినికూడా తీసుకువెళ్ళ ప్రయత్నించితే ప్రజలు ప్రతిఘటించి, వారిని స్వాధీనపరచుకొని ఆసుపత్రిలో చేర్పినారు.

12 ఏండ్లబాలునికి గాయాలు

12 ఏండ్లబాలునిపై గూడా కాలిస్తే తీవ్రంగా గాయాలు తగిలి ప్రమాద స్థితిలోవున్నాడు.

గ్రామానికి వచ్చిన మిలటరీ వెంట, ఏండ్ల తరబడి ఈ తాలూకాలోనే వుంటూ ప్రజలనుంచి వందలాదిగా లంచాలు కాజేస్తూ వున్న తహశ్శీలు దారు, ... మాజీ ... రావు (...) పాండురంగారావు (పాతర్లపాడు) వున్నారు. వారు, ఒక్కొక్కరి గ్రామంలోని ప్రజలను చూపించుతూ వుంటే, కాల్పులు సాగించినారు మిలటరీ.

మారణహోమం తర్వాత కాంగ్రెసు జండాలు!

ఈ మారణహోమం పూర్తియైనతర్వాత తహశీలుదారు, దేశముఖులు కొన్ని కాంగ్రెసు జండాలతో, "కమ్యూనిస్టులతో చేరకండి. చేరితే మీరు బ్రతుకరు. రైతుసంఘాలుపెట్టుకొండి" అని వ్రాసి వున్న ఒక తెల్లగుడ్డను తీసుకొని గ్రామంలో ప్రవేశించారు. అక్కడ వున్న ప్రజలలో ఉపన్యాసాలు ప్రారంభించారు.

కొందరిని పిలిచి, ఎర్రజెండాలను చూపించుతూ. "ఈ సంఘాలు పెట్టుకోవద్దు, కాంగ్రెసులో చేరండి" అనీ, "ఇప్పటినుంచి లెవీ వసూళ్ళలో అక్రమాలు చేయమని" "మీ నాయకులను మాకుపట్టియిస్తే మిమ్ము లందేమీ అనము"నీ బోధించసాగారు.

గ్రామంపై ఎగురుతూవున్న ఎర్రజెండాను తీసి కాంగ్రెసు జెండాను పెట్టినట్లు కూడా తెలుస్తున్నది.

తాము తెచ్చిన తెల్లగుడ్డబోర్డును గ్రామం ముఖ్యాన పెట్టబోయేసరికి, నెమ్మికల్లు, ఆత్మకూరు ప్రజలు "ఈ బోర్డును తీసిపారవేయండి, లేకుంటే మేమే తీసిపారవేస్తా"మని కోపంతో ముందుకు వెళ్ళారు. తమను చంపినా లక్ష్యం చేయమని అన్నారు. మిలిటరీవాళ్ళు వెంటనే తుపాకులు ఎత్తారు.

హరిజనుడు తుపాకికి ఎదురునిల్చాడు

గంపల ముత్తయ్య అనే హరిజనుడు తన శరీరం పైనున్న అంగీతీసి "ఎంతమందిని చంపుతావో చంపు"అని ఎదురుగా పోయినాడు. మిలటరీవాళ్ళు అతన్ని పట్టుకొని, బాగాకొట్టి తుపాకులతో పొడిచి లారీలో వేసినారు.

గ్రామ సంఘ కార్యదర్శిఅయిన సామా నారాయణరెడ్డిగారిని పట్టుకొని రహస్యనాయకులు ఎక్కడున్నారో చెప్పమని, తీవ్రంగా కొట్ట సాగారు. అతడు "నాకు తెలియదు. తెలిసినా, నేను చెప్పను. నా గొంతు కోసినప్పటికీ నేను లక్ష్యంచేయ"నని జవాబు ఇస్తే, అతనిని అతి క్రూరంగా హింసించారు. అరెస్టుచేశారు.

దేవరుప్పులపై దాడి

16 వ తేదీ శనివారం రాత్రి 3 గంటలకు జనగామ తాలూకా దేవరుప్పుల గ్రామంపై 500 మంది నైజాం మిలిటరీదళం అకస్మాత్తుగా వచ్చిపడ్డారు. అన్నివైపులనుంచి గ్రామాన్ని చుట్టుముట్టారు. ఇండ్లమీద పడి విర్రవీగుతున్న వారినందరినీ చెల్లాచెదరుచేసి, ప్రతి ఇల్లూ సోదా చేయసాగారు. మద్ది మల్లారెడ్డి అనే రైతు ఇల్లు తాళంవేసివుంటే, తాళం పగులగొట్టి ఇంట్లో దూరారు. లోపలవున్న బుట్టలు, మొదలయిన సామాగ్రి విరగగొట్టారు. తుపాకి బాయొనెట్లతో బట్టలను చింపివేశారు. ఈవిధంగా ప్రతి ఇల్లూ సోదాచేశారు. ఇండ్లలోని స్త్రీలను, పురుషులను తుపాకి మడమలతోకొట్టి, నానాబూతులు తిట్టి, బాధించారు.

సహాయానికి వచ్చిన ప్రజలపై తుపాకి కాల్పులు

దేవరుప్పుల ప్రజలపై జరుగుతూన్న ఈ హింసాకాండనుగూర్చి వార్తతెలిసి, తెల్లవారేసరికి చుట్టుప్రక్కలనున్న కామారెడ్డిగూడెం, కడవెండి, ధర్మాపురం గ్రామాల ప్రజలు వారికి సహాయం చేయడానికి వచ్చారు. ఇది చూచి మిలిటరీ తుపాకులు కాల్చనారంభించింది. కడవెండి గ్రామస్తుడైన, కామ్రేడ్ మందడి సోమిరెడ్డి మరణించాడు. కామారెడ్డిగూడెం వాస్తవ్యుడైన, కామ్రేడ్ ... పాపిరెడ్డి బీర్జాలగుండా తుపాకి పోయింది. అతడుకూడా మరణించాడు. లచ్చయ్య అనే రైతుకు కాలిమీద గుండుదెబ్బ తగిలింది. చనిపోయినవారిని, గాయపడ్డవారిని కారులో వేసుకొని మిలిటరీ సూర్యాపేటకు తీసుకుపోయారు.

400 మంది అరెస్టు

ఈ హత్యాకాండ ఆయన తరువాత దాదాపు 400 మందికి పైగా పురుషులను చేతులు వెనుకకు విరిచికట్టి క్రూరంగా కొట్టుతూ, బూట్ల కాళ్ళతో తన్నుతూ రెండుమైళ్ళ దూరంలో ముంత్రాయి అనే గ్రామంవద్ద వున్న రిజర్వు పోలీసు క్యాంపుకు తీసుకుపోయారు. పోతూ పోతూ గోలి వెంకట రామారెడ్డిగారి దొడ్డిలోని రెండు మేకపోతులను దొంగిలించుకుపోయారు.

మధ్యాహ్నం స్త్రీలు అరెస్టయిన తమ భర్తలకు అన్నం తీసుకొని వెళ్ళితే అన్నం ఇవనివ్వలేదు. ఆ స్త్రీలను "మీ పురుషులు పోతే మేమ్ము పిల్లలను పుట్టించుతాము" అంటూ నోళ్ళేసారు. నట్లల్లా దుర్భాషలాడారు.

ఇబ్రహీం

విసునూరు దేశముఖు కు విలువైన...

ఈదాడికి పూర్వం పదిరోజులనుండి అనాలు మూడు దేశముఖు కుట్రలు పన్నుతున్నా. ... లోవున్న తన ఏజంట్లు అబ్బసూ - ముస్లి కృష్ణారెడ్డి మొదలైనవారితో మంతనాళ్ళల్లాలి అనే సూర్యాపేటలో క్యాంపువేసిన మిలిట... అండగావుందనే ధైర్యంతో ప్రక్క గ్రామాలైన, కామారెడ్డిగూడెం ఆంధ్రమహాసభ అధ్యక్షులైన ... బీమ్లా కనకయ్య గారిని చంపడానికి 30 మంది రౌడీలను పంపాడు. కడవెండిలో కొమరయ్యను కాల్చిచంపిన ఏక్టారు అహమ్మదు దీనికి నాయకత్వం వహించాడు. కాని వారి ఆటలు సాగలేదు. ప్రజలు ఈరౌడీలకు ప్రజావ్యతిరేకులకు కొందరికి బుద్ధిచెప్పారు. ఈ వంకబెట్టి అబ్బసలీ వగైరా మిలిటరీ సహాయం అర్థించారు. విసునూరు దేశముఖు హైదరాబాదులో కూర్చొని కమ్యూనిస్టులు ఆంధ్రమహాసభ వారూ కలిసి తన మనుష్యులను పదిపన్నెండు మందిని చంపి వేశారని కరదల్లి ప్రచారం సాగించాడు.

కృష్ణారెడ్డి నాటకం

కాని పాతసూర్యాపేట వెంటరులో ప్రజలపై హత్యాకాండలో మునిగివున్న మిలిటరీ వెంటనే దేవరుప్పులమీదికి రాలేకపోయింది. ఈ లోపల బేతు కృష్ణారెడ్డి మొదలైన కొందరు (అబ్బసలీ మినహా) ఒక పెద్ద కపటనాటకం ఆడారు. తాము ఇదివరలో ప్రజలకు వ్యతిరేకంగా చేసిన చర్యలన్నిటికి పశ్చాత్తాప పడుతున్నామని, ఇకముందు తాముకూడా ఆంధ్రమహాసభతోపాటే వుంటామనీ, తమ్ము తేప్పుకోవలసిందని దొంగవినతులు చేయసాగారు. ప్రజలను ఈవిధంగా మోసగించి వారిపై అకస్మాత్తుగా దాడిచేయించాలని ఈ దేశముఖు ఏజెంట్ల ఎత్తు. ఈవిధంగా నాలుగైదు రోజులు నాటకమాడిన తర్వాత 16 వ తేదీరాత్రి మిలిటరీవచ్చిపడింది. పైనచెప్పిన అకృత్యాలన్నీ చేసింది.

బెల్లంపల్లి (నైజాం) బొగ్గుగనుల్లో రిజర్వుపోలీసుల దుండగాలు

[illegible] సంవత్సరము బొగ్గుగని కార్మికులు [illegible] చేసినాడు అప్పటినుంచి 25 మంది [illegible] పోలీసులను యిక్కడకు "శాంతిని [illegible] నిమిత్తము" రప్పించారు. కాని వీరి [illegible] వల్ల ప్రజలలో విపరీతమైన [illegible] యేర్పడుచున్నది.

[illegible] పోలీసుల బాధలవల్ల [illegible] నుంచి పాలు పెరుగు తేవడం మానే [illegible] ఇంకా పోయుగువూరినుంచి [illegible] ద్వారా కల్లును పాలిలోపదుకాణముకు [illegible] వుంటారు. ఈ రిజర్వుపోలీసులు [illegible] పూరివెదవలనే దాడిచేసి, [illegible] సొంతం త్రాగివేసేవారు. పైగా [illegible] యూనియన్ వాలంటీర్లు త్రాగివేశారని [illegible] చెప్పవిపిలవంత పెట్టేవారు. [illegible] కొన్ని అమీనుసాహెబుకు [illegible] విచారించి చర్య తీసుకున్నాడు.

రాత్రులు బజార్లలో అల్లరి

[illegible] రాత్రులందు శాంతిని కాపాడేటందు [illegible] త్రాగి ఆ స్త్రీలలో కార్మికులమీదపడి కొట్ట[illegible], అల్లరి చేయడము అప్పుడప్పుడు [illegible] జరుగుతుంది. నెలరోజుల క్రితము [illegible] చెందిన ఆమేవాడు తప్పత్రాగి [illegible] నిష్కారణంగా వావకొట్టాడు. [illegible] ముఖ్యులు దీన్ని చూచి సహించ[illegible] అధికార్లకు తెలిపారు. వెంటనే విచా[illegible] ఆ ఆమేవాడుని అక్కడనుండి [illegible]. కాని యింకా అక్రమంగానే [illegible] స్తూయున్నారు.

12-11-46 వుదయం మహమ్మదు [illegible] అనే రిజర్వు జవాను, బజారుకువెళ్ళి, [illegible] దుకాణంలో బెల్లం ఇవ్వ[illegible] కోరాడు. బెల్లం అయిపోయిందని సేట్ [illegible] శ్రీనివాసన్ చెప్పాడు. బెల్లం ఇవ్వ[illegible]నే కోపంమీద గ్రుడ్లు యెర్రజేసుకొని [illegible] వెళ్ళిపోయాడు. మరునటి [illegible] మంచిరాలకు పోవాలని శ్రీనివాసన్ [illegible] పోతూయుండగా, దారిలో [illegible] జవాను మహ్మదుఖాన్, తనకుముందు [illegible] బెల్లంలేదన్న కారణం పురస్కరించుకొని [illegible] కొట్టాడు. వెనకవస్తు యున్నలోటిప్రయా[illegible] అడ్డగించారు. దెబ్బలు తప్పించు[illegible] "బ్రతుకు జీవుడా" అని యింటిలో [illegible] వచ్చాడు. తనకు జరిగిన అన్యాయాన్ని, [illegible] అవమానాన్ని భరించలేక తోటివారితో [illegible] అమీనుసాహెబుకు మొరపెట్టు[illegible]న్నారు. తమలాంటివాళ్ళకుకూడా యీ [illegible] రిజర్వు పోలీసుల దౌర్జన్యాలవల్ల గౌరవంగా [illegible] అవకాశం వుండటంలేదని, పై [illegible] చర్యలు అరికట్టించమని చెప్పు[illegible]న్నారు. అమీన్‌సాహెబు దర్యాప్తు చేస్తు[illegible] తెలుస్తూయున్నది.

ఈ దుండగాలనుచేసే రిజర్వుపోలీసును [illegible], అనవసరంగా బెల్లంపల్లి ప్రజల [illegible] రుద్దబడిన రిజర్వు పోలీసుదళాన్ని తక్షణం తీసివేయాలి. ప్రజలంతా అందుకు ఆందోళన చేయాలి.

కాంపౌండరును తొలగించాలి

బెల్లంపల్లి బొగ్గుపనివారి ఆందోళన

బెల్లంపల్లి బొగ్గుకార్మికులంతా ఆసుపత్రికిగాను కంపెనీ హాస్పిటల్‌ను వినియోగిస్తున్నారు. రంగస్వామి అనే ప్రముఖుడు పై హాస్పిటల్‌లో [illegible]. ఆయన మూడు నాలు [illegible] యిక్కడనే [illegible], హాస్పిటల్‌లో కార్మి[illegible] పాలు, మాంసము, పప్పు, కూరగాయలు తన సొంతానికి వాడుకుంటూ పైగా కార్మికులమీద విపరీతంగా [illegible] చేస్తున్నాడు. అనవసరంగా [illegible] కార్మికులమీద [illegible]. ముందుగా వచ్చిన కార్మికుల ఎప్పటనే యుంచి, తరువాత వచ్చిన స్నేహితులకు మందులు ఇచ్చి పంపుతూ, అదేమని అడిగితే మీకు ముందు వచ్చినట్లు గుర్తులేదు మీ మొగాన వాతలు పెట్టుకురండి అని ఎగతాళిగా మాట్లాడతాడు. [illegible] సొంత వ్యాపారంమీద యున్న [illegible] పనిమీద లేదికనీ. కంపెనీ మందు వాని పైవేటు వైద్యం చేయడమే యితని సొంత వ్యాపారం. రాత్రి పూట వచ్చేమీద బెల్లంగిరిని కార్మికుని హాస్పిటల్‌కు తీసుకెళ్ళితే యీయననగారు [illegible], హాస్పిటల్‌లో పనిచేస్తున్న పాపాన [illegible] యీయననగారి యింటికి వెళ్ళి లేపాలి. రోగి ప్రమాద పరిస్థితిలో యున్నా [illegible] సముఖం [illegible] చెప్పి [illegible] రోగి మొహం చూస్తాడు. ఏమయ్యా అని అడిగితే [illegible] రాత్రివచ్చి నా నిద్రనంతా పాడుచేశా [illegible] విసుగ్గా మాట్లాడుతాడు. ఈ కంపౌండరు కొత్తగూడెం హాస్పిటల్‌కు బదిలీ చేయబడిన [illegible] 500 కార్మికులు సంత కాలతో, జనరల్ మానేజరుకు మెడికల్ ఆఫీసరుకు ఒకమహజరును పెట్టుతున్నారు.

మహాకోట్ల ఆంధ్రులనూ నైజాంకు బానిసలంచేయాలని కోరిక

([illegible])

గ్రామ పంచాయితీ దిగ్గరనుండి శాసన సభవరకూ, [illegible] అధికసంఖ్య ప్రాతినిధ్యం కావాలనీ, [illegible] ప్రత్యేక నియోజక వర్గాల పద్ధతిపై జరగాలనీ, ఇత్తిహాదుల్ ముస్లిమీన్ నాయకులు గొంతుచించుకుంటున్నారు. సంస్థానంలో ముస్లిముల సంఖ్య 1005 12 మంది. ముస్లిమేతరులు 1005888 మంది. ఈపరిస్థితిలో వీరిగొంతెమ్మ కోర్కె ఎంత అభివృద్ధి నిరోధకమైనదో వేరే చెప్పనక్కరలేదు.

సామ్రాజ్యవాదుల దాసానుదాసులు

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రథమ దాసుడైన నైజాంప్రభువు ముష్కరిపాలనను కాపాడడమే ఇత్తిహాదుల్ ముస్లిమీన్ నాయకుల ఆశయం. "స్వతంత్ర హైదరాబాద్" అన్న పేరుతో తక్కిన భారతదేశంనుండి యీ సంస్థానాన్ని వేరుచేసి, బ్రిటిష్ సామ్రాజ్యంతో సంబంధాలుగల దానిగా వుంచాలని వీరు కోరుతున్నారు.

రాయలసీమ జిల్లాలను, ఉత్తరసర్కారు జిల్లాలను, బీరారునూ (యివన్నీ నైజాం బ్రిటిష్‌వారికి ఒప్పగించు యిచ్చాడు) నైజాం సంస్థానంలో కలపాలని, యీ ఇత్తిహాదుల్ ముస్లిమీన్ నాయకులు కోరుతున్నారు. బందరు, విశాఖపట్నం రేవులను కోరుతున్నారు.

ప్రజావిద్రోహంలో అగ్రస్థానం

సంస్థానాధిపతులకు బ్రిటిష్‌సామ్రాజ్యవాదంచేసే ఉపదేశాలను, నైజాంనవాబు వినయవిధేయతలతో శిరసావహిస్తాడు. నైజాంనవాబు ఉపదేశాలను, అతివిశ్వాసులైన ఇత్తిహాదుల్ ముస్లిమీన్ నాయకులు శిరసావహిస్తారు. ఇదంతా [illegible] సంబంధంగం ఒక కుటుంబం:

1. "స్వతంత్ర హైదరాబాదు" అన్న ఇత్తిహాదుల్ ముస్లిమీన్ నినాదం, మన దేశాన్ని తన యిష్టవచ్చినట్లు వుంచుకొవడానికి తంటాలు పడుతూ సంస్థానాల్లో సైనిక ఆర్థిక స్థావరాలను ఏర్పరచుకుంటూన్న బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి బాగా వుపయోగపడుతూంది. తన కిమ్మతు మైన ఒడంబడిక భారతీయులతో కుదరకపోతే, తగిన స్థావరాలు ఏర్పరచుకున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదం సంస్థానాలకు "స్వాతంత్రం" యిస్తేమంది.

2. ఇత్తిహాదుల్ ముస్లిమీన్ ప్రజాస్వామ్య వ్యతిరేక నినాదం, ప్రజలను నైజాం నవాబు [illegible] వుంచడానికి తోడ్పడుతుంది.

3. వీరి మతోన్మాదం హిందూ - ముస్లిం కొట్లాటలను రెచ్చగొట్టి, నానాటికి తీవ్రమవుతూన్న కార్మిక, కర్షక, విద్యార్థి ఉద్యమాలను చీల్చి అణచడానికి నైజాంకు చక్కని అవకాశం యిస్తుంది.

4. పేదలకు వ్యతిరేకంగా ధనికులను బలపర్చే యీ సంస్థ విధానం, రైతులమీద జాగీర్‌దార్లు, దేశముఖులు, కార్మికులమీద పెట్టుబడిదార్లు నిరాటంకంగా దోపిడీ సాగించడానికి తోడ్పడుతుంది.

(5) వీరి ప్రజా పోరాట వ్యతిరేక విధానం నైజాం దివాను మీర్జా ఇస్మాయిలు, నైజాం సంస్థానంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం ప్రతినిధి గ్రిగ్సన్ ప్రజలపైసాగిస్తున్న బాసీలకు, రాక్షసకృత్యాలకూ దోహదమిస్తుంది.

వీరి ఆటలు సాగవు

ఇత్తిహాదుల్ ముస్లిమీన్ సంస్థలోక్కే నాయకత్వం అవలంబిస్తున్న విద్రోహ విధానాన్ని కొందరు నిమర్శించేవారు [illegible] దేరు తున్నారు. పర్బని (మహారాష్ట్రజిల్లా ప్రాంతం) లో ఒక ప్రముఖ ముస్లిమీన్ నాయకుడు, అద్యతనకు ఒక లేఖ వ్రాశాడు. అందులో నాయకత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాన్ని తీవ్రంగా ఖండించాడు. (తబ్లీక్ "పయాం" అనే ఉర్దూపత్రికలో ఈ నెల 12 వ తేదీన ప్రకటింపబడింది.)

ముస్లిం ప్రజాసామాన్యంలో కూడ వీరి మతోన్మాదపు నినాదాలు అంతగావనిచేయవు. ఎర్రజెండా నాయకత్వం వహించినచోటంతా ముస్లిం పెట్టుబడిదార్లపై పోరాటం సాగించడంలో, ముస్లిం కార్మికులే ప్రముఖపాత్రలో నిలబడుతున్నారు. విచ్ఛిన్నం చేయడానికి ఇత్తిహాదుల్ ముస్లిమీన్ ప్రయత్నించి విఫలమైంది.

ఒకప్పుడు పాదదుహా ముస్లిం కార్మికులు "నైజాం నవాబ్ జిందాబాద్" అని నినాదాలు చేసేవారు. కాని యీనాడు ఆ ముస్లిం కార్మికులే "విప్లవం వర్ధిల్లాలి" అని గర్జిస్తున్నారు.

300 కెమికల్ వర్కర్ల సమ్మె

బెల్లంపల్లిలోని, హైద్రాబాద్ కెమికల్సు వర్కుల్లో పనిచేసే 300 మంది కార్మికులు ఈనెల 11, 12 తేదీలలో సమ్మెచేశారు. కార్మికులు గత నాలుగేండ్లుగా తక్కువ జీతాలతోటే గిడువలేక [illegible] పుష్టియంలేక, మందియిన్ని, వైద్య సౌకర్యంలేక నానా బాధలనుభవిస్తూ యుద్ధానికిదోహదం అవసరమైన [illegible], పటిక మొదలగు కెమికల్సును [illegible] వుత్పత్తి చేస్తూ వచ్చారు. జీవితావసర వస్తువులన్నీ నాలుగైదు రెట్లు పెరిగినాయి, కార్మికులకిచ్చే రేట్లలో యిసుమంత పెరుగుదలలేదు. కరువు భత్యం అన్నమాటేలేదు. యిస్తూవుండే యిండ్లయినా, యుద్ధకాలంలో అనలేదు. రైల్వేలలో, బొగ్గుగనులలో యిచ్చే (డీర్‌గ్రెయిన్) చౌకధాన్యం యివ్వటం యిష్టంలేదు. వైద్యసౌకర్యం సెంపులనంగతి చూస్తే యెవరికైనా గుండె కరిగిపోతుంది.

ఈ కష్టాలను భరించలేక గతసంవత్సరం సెప్టెంబరు 21 తారీఖున పై కార్మికులు సమ్మెచేసి తమకష్టాలను కాంగ్రెస్ యూనియన్ నాయకులకు తెల్పుకోగా పై యూనియన్ నాయకులు, కాంట్రాక్టర్లు కలిసి, కార్మికులను పనిలోకి వెళ్ళేటట్లు చేశారు. కార్మికులు తమ యూనియన్‌ను విన్నవించుకొని తద్వారా మానేజిమెంటుకు తమ కష్టాలను తెల్పుకొన్నారు. మేనేజరు కష్టాలను తీరుస్తానన్నాడు. కాని సంవత్సరం దాటినా ముఖ్య కోర్కెలను యేమీ తీర్చలేదు. కార్మికులు ది 11-11-46 తారీఖున సమ్మె చేశారు. సమ్మె రెండురోజులు జోరుగా సాగింది. మేనేజరు కార్మికుల కష్టాలను విచారించక పోగా, ఫ్యాక్టరీకిపోలీసుల [illegible] ప్రక్కనవున్న కాంగ్రెస్ యూనియన్ నాయకుల సౌఖ్యం [illegible] కార్మికులనుపనిలోకి వెళ్ళేటట్టు, మానేజరును ఫ్యాక్టరీని తెరిచేటట్టు చేయగలిగారు. కార్మికులు సమ్మెను ఆపి, 12-11-46 రాత్రి పనిలోనికి ప్రవేశించారు.

మరునటిరోజు సాయంత్రం యూనియన్ ప్రెసిడెంటు డి. శేషగిరిరావుగారు మానేజరును కలుసుకొని కార్మికుల కష్టములను వెంటనే తీర్చవలెనని కోరగా, మానేజరుగారు ఏతంట్లలో సంప్రదించి కార్మికుల కష్టాలను తొలగించెదనని మానేజరుగారుచెప్పారు.

మానేజిమెంటు కార్మికుల న్యాయమైన హక్కులను తక్షణం నెరవేర్చకపోతే, కొంచి కాలంలోనే తిరిగి సమ్మె చేయవలసివస్తుంది.

కౌలుదార్ల సమస్య

రాష్ట్ర రైతు సంఘ వైఖరి

నండూరి ప్రసాదరావు,
(ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి)

మద్రాసు ప్రభుత్వం కవులుదార్ల విషయమైవివరాలు సేకరించడానికిప్రత్యేకోద్యోగిని నియమించినది. జమీందార్లు రైతులనుగాని, స్వంత కమతాలలోని కవులుదారులనుగాని శిస్తు మక్తాల బకాయీలకై తొలగించకుండా ఒక తాత్కాలిక శాసనాన్ని గావించింది. ఇందుతో జమీందార్లకు, భూస్వాములకు గంగ వెఱ్ఱులెత్తి కవులుదార్లపైన, రైతులపైన దాడి ప్రారంభించారు. వీరిని భూములనుండి వెళ్ళగొట్టటం, భూములను అమ్మివేయటం వగైరా అక్రమ చర్యలకు పూనుకున్నారు. దీనితో కవులుదార్ల సమస్య తీవ్రరూపం దాల్చింది. జమీందారీ అక్రమాల నెదుర్కొంటూ కవులుదార్లు వ్యవసాయకూలీలు భూములపై తమ హక్కులకొరకై పోరాటాలను సాగిస్తూవున్నారు. ఈ సమస్యపై ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంయొక్క వైఖరిఏమిటనీ, ఈసమస్యను పరిష్కరించుటకు ఎట్టిమార్గాన్ని చూపుతుందనీ చాలమంది ప్రశ్నిస్తున్నారు. కాబట్టి గత సెప్టెంబరులో జరిగిన రాష్ట్రసంఘ జనరల్‌బాడీ తీర్మానాన్ని ఈ సందర్భంలో రైతాంగంయొక్క దృష్టికి తెస్తున్నాను.

కవులుదార్ల సమస్య, కేవలం మక్తాలను తగ్గించటం, కవులు కాలపరిమితిని నిర్ణయించటం అన్న విషయాలతోనే తీరదు. బొంబాయిరాష్ట్రం, మధ్యపరగణాలు, హైదరాబాదు సంస్థానం మున్నగు అనేక ప్రాంతాలలో కవులుదార్ల చట్టములు గావింపబడినవి; కాని ఈసమస్య పరిష్కారం కానేలేదు. కౌలుదార్లబాధలు తీరనేలేదు. వారిసంఖ్య అంతకంతకూ పెరుగుతూనే వున్నది. కాబట్టి కవులుదార్లనేవారు ఎవరు? ఎట్లా పుట్టుకువస్తున్నారు? వీరికి భూమిపై ఎటువంటి హక్కులు కల్గజేయాలి? అన్న విషయాలన్నిటినీ సమగ్రంగా పరిశీలించాలి. కవులుదార్లసమస్య ఏర్పడుటకు కారణమైన మొత్తం వ్యావసాయిక సంబంధాలనే తరచి చూడాలి.

కౌలుదార్లు, భూమిపోయిన రైతులే.

ఈనాడు కౌలుదార్లుగా వున్నవారు, కేవలం నిరాధారులుగా ఏ ఆకాశమునుండియో ఊడిపడ్డవారుకారు. మన భారతభూమిలో భూమిలేని రైతు ఈనాడేగాని పూర్వం ఎన్నడూ వుండేవాడుకాదు. 1842 లో సెన్ససు కమీషనరుగానున్న థామస్‌మన్రో, భూమిలేని రైతు భారతదేశంలోనే లేడనివ్రాశాడు. అటువంటి అప్పుడు ఈ 100 సంవత్సరాలలోనూ, వ్యవసాయదారులలో 100కి 50 మందికిపైగా భూమిలేకపోవటం, వారు కవులుదార్లుగాను వ్యవసాయ కూలీలుగానూ ఉండవలసిరావటం ఎట్లావచ్చిందనీ చూడాలి.

ఈ విషయాన్ని తెలుసుకొనటం చాలా సులభమే. బ్రిటిష్ ప్రభుత్వం 1802 లో జమీందారీ పద్ధతిని 1820లో రైత్వారీ పద్ధతిని మనరాష్ట్రంలో ప్రవేశపెట్టింది. వీటితోబాటుగా ఇంకా ఇతర దోపిడీ పద్ధతులనుకూడా తెచ్చిపెట్టింది. కాపిటలిస్టు ఆర్థిక విధానంలో మన దేశం పంటలుకూడా అంతర్జాతీయ వ్యాపారంలోకి ఈడ్వబడి సరియగు మార్కెటింగు పద్ధతులులేక పంట ధరలు విపరీతంగా పడిపోతూవచ్చేవి. అంగుచే జమీందారీ దోపిడీకి గురియై లక్షలాది రైతులు భూములు పోగొట్టుకున్నారు. పట్టాదారులనే పేరేగాని, రైత్వారీ రైతులుకూడా ఇతర దోపిడీలకు గురియై, శిస్తుభారాన్ని మోయలేక భూములను పోగొట్టుకున్నారు. ప్రభుత్వమే ఈ విషయాలను అంగీకరించింది. అభివృద్ధికరమనుకొనే ఈ నూతన (రైత్వారీ) విధానాన్ని అనుసరించటంలో మనం ప్రాచీన సామాజిక సంబంధాలనూ, సాంప్రదాయాలనూ, నాశనంచేస్తున్నాము. హైందవ గ్రామీణ స్వపరిపాలనా వ్యవస్థను కూలగొట్టి చిరకాలానుగతంగా గ్రామానికంతకూ చెందుతూవున్న భూముల్ని ముక్కచెక్కలుగా వేరుచేసి రైతులకు పంచుతూ పన్నును ఒక్కొక్కని భూమిని బట్టియే నిర్ణయిస్తున్నామనుకొంటున్నాము; కాని యదార్థంలో మనం యిచ్చవచ్చినంత హెచ్చు మొత్తాన్నే పన్నుగా విధిస్తూ, మన ముందు అధికారంలోవున్న ముసల్మాను ప్రభుత్వంవలెనే రైతులను నిర్బంధంగా వాళ్ళ వృత్తికి బంధించి వుంచుతున్నాము; అధికంగా విధించబడిన పన్నుకు భయపడి పారిపోయిన రైతుల్ని తెచ్చి బలవంతంగా నాగేటికికట్టి దున్నించి పంటపండేవరకూ పన్నువసూలును నిలిపివుంచి, పండినదానినంతనూ పన్నులక్రిందలాగేసి, రైతుకు నాగలి ఎద్దులూ, విత్తులుమాత్రం మిగిల్చి, తరచుగా ఇవికూడా లేకుండా హరించివేసి, మళ్ళీ ఈ దౌర్భాగ్యవృత్తి పోకుండా విత్తుల్నికూడా మనమేయిచ్చి, వ్యవసాయాన్ని చేయిస్తున్నాము; ఈవృత్తి రైతులకొరకు కాదు. తమకోసమే ముసల్మాన్ ప్రభుత్వము చేయించింది; దానికి మనం ఏమాత్రం తీసిపోము." (1818 జనవరి 5 మద్రాసు రెవిన్యూబోర్డు మినిట్సు) సుప్రసిద్ధ చరిత్రకారులూ, ఆర్థికశాస్త్రవేత్తలూ వ్రాసిన గ్రంధాలనుండి, ఈ రైతాంగ దుస్థితినిగూర్చి అనేక ఉదాహరణలు ఎత్తిచూపవచ్చును.

బ్రిటిష్ పరిపాలనలోనే రైతు భూమి పోయింది

బ్రిటిష్ ప్రభుత్వం క్రొత్తగా తెచ్చిపెట్టిన దోపిడీ పద్ధతులలో ముఖ్యమైనది జమీందారీ, భూస్వామ్య పద్ధతులు; పన్నుల విధానం, వడ్డీవ్యాపారం. వీటివల్లనే అనేక లక్షలమంది రైతులు తమ భూములను పోగొట్టుకొని నేడు నిరాధారులైనారు. కొద్ది ఉదాహరణలు చూపితే యీ సత్యం బోధపడగలదు. కృష్ణాజిల్లాలో మూడుతాళ్ళపాడు, తటివర్రు, చిట్టిగూడూరు, పాములపాడు, మున్నగు గ్రామాలలో కౌలుదార్లు, వ్యవసాయకూలీలు అత్యధిక సంఖ్యాకులుగా ఉన్నారు. గత 25 ఏండ్లలోను తమ భూములను పోగొట్టుకొన్న రైతులే వీరు. గుడివాడ, బెజవాడ మార్వాడీలకు అనేక భూములున్నవి; బందరు, లింగాల, ఆకివీడు షాహుకార్లకు వేలకొలది ఎకరాల భూములున్నవి. ఇవన్నీ రైతుల భూములుకాదా? అనేక గ్రామాలలో ఈనాడు ఆ గ్రామాల రైతుల పట్టాభూమి తక్కువ; ఏ బస్తీలోనో లేక పొరుగూరులోనో ఉండే షాహుకార్లు, భూస్వాముల కుండే భూమి ఎక్కువ. ఇదంతా ఎట్లా జరిగింది? 1930 - 35 నాటి పరిస్థితులనే అవగాహన చేసుకుంటే ఈపరిణామమునకు కారణం తెలుస్తుంది. ఈనాడున్న దోపిడీ పద్ధతులవల్ల రైతులు దివాళా తీస్తున్నారు. వీరి భూములు జమీందారులు, పెద్ద భూస్వాములు, షాహుకార్లు మున్నగు వ్యవసాయేతరులు అగు వారి చేతుల్లోకి పోతూవున్నది. ఈ భూమిని పోగొట్టుకొన్న రైతులే తిరిగి ఆ భూములలోనే కౌలుదారుగానో, వ్యవసాయకూలీలుగానో బ్రతకవలసిన నికృష్ట పరిస్థితులు ఏర్పడుచున్నవి.

లెక్కలరూపంలో ఈ దుస్థితి స్పష్టముగా తెలుస్తుంది.

భారతదేశంలో వ్యవసాయకూలీలు

1885 లో	75,00,000	
1891 ,,	1,87,00,000	
1921 ,,	2,17,00,000	అనగా 100 కి 20
1931 ,,	3,35,23,000	అనగా 100 కి 33

మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయంపై బ్రతికే వారిలో 1000 కి.

	1901	1931
పనిచేయని భూస్వాములు కౌలుదార్లు, భూమిగలవారు ఇతర షాహుకార్లు వగైరా	20	50
పనిచేయు రైతులు	484	390
పనిచేయు కౌలుదార్లు, వ్యవసాయకూలీలు	496	549

ప్రతి కౌలుదారుయొక్క, వ్యవసాయకూలీయొక్క పూర్వ చరిత్రను తిరగవేస్తే. వీరు ఒకప్పుడు భూమిని కల్గివున్న రైతుగానూ, బ్రిటీషు పరిపాలనా ఫలితంగా, జమీందారీ, షాహుకారీ దోపిడీలవల్ల ఆ భూమిని పోగొట్టుకొని ఈ విధంగా కౌలుదారుగానూ, వ్యవసాయ కూలీగానూ జీవించవలసి వస్తూవున్నదన్ని తెలియగలదు.

20 వ శతాబ్దంలో ఈ దోపిడీ మరింత అధికమైంది. పెట్టుబడుదారీ ఆర్థిక విధానంవల్ల దాదాపు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి ఆర్థికసంక్షోభం రావటం, అందువల్ల రైతులే ముందుగా నాశనమవటం తటస్థించుతోంది. ఈనాటికి కూడా రైతులు ఈ దోపిడీ ఫలితంగా విశేషంగా భూములను పోగొట్టుకుంటున్నారు. (బ్యాంకింగు) ఎంక్వయిరీ కమిటీ రిపోర్టునుగాని, ఎకనమిక్ ఎంక్వయిరీ రిపోర్టునుగాని, సత్యనాధన్ రిపోర్టుగాని, కోర్టుఆఫ్ వార్డ్సు రిపోర్టులనుగాని, లాండు రెవిన్యూ సెటిల్మెంటు రికార్డులనుగాని, చూస్తే ఈ విషయం స్పష్టంగా తెలియగలదు. సత్యనాధన్ రిపోర్టుప్రకారం 1931-34 మధ్యకాలంలో 1, 03, 51, 000 ఎకరాల రైత్వారీ రైతుల భూ[illegible] వ[illegible]ణాలు, శిస్తులు, మున్నగునవి [illegible] వ[illegible]టకై చేతులు మారినవనీ, [illegible] 20,70,000 ఎకరాలు, ఫక్తు వ్య[illegible] తరులైన షాహుకార్లు మున్న[illegible] పోయిందనీ, ఇతంకన్న హెచ్చు పెద్ద భూస్వాములు, సోమరిపోతులుగా ఎచ్చటనో వుండే భూస్వాములు మున్నగువారికి పోయిందనీ తెలుస్తుంది. జమీన్ ప్రాంతంలో ఇంతకన్న ఎక్కువే పోయివుంటుంది. యీవిధంగా 1 కోటి ఎకరాలను ఒక్క నాలుగు సంవత్సరాలలోనేపోగొట్టుకొన్న రైతుల గతేమిటి? వారుకాదా ఈనాడు కౌలుదారుగానూ, వ్యవసాయ కూలీలుగానూ మనముందు ప్రత్యక్షమయ్యేది?

రైతుల భూమిని రైతులకు వప్పగించాలి

అందుచేత కౌలుదార్ల సమస్యను పరిష్కరించాలంటే ఈనాడు వ్యవసాయాన్ని దోచుకునే పద్ధతులన్నిటినీ అంతమొందించాలి. బ్రిటిషు ప్రభుత్వం ఏర్పరచిన శాసనాలనన్నిటినీ రద్దు చేయాలి. ఈ దోపిడీ శాసనాల ఫలితంగా భూమిని పోగొట్టుకొన్న రైతులకు తిరిగి భూమిని కల్గజేయాలి. ఈ శాసనాల బలంవల్ల భూములను కాజేసిన జమీందార్లు, భూస్వాములు, షాహుకార్లు మున్నగువారినుండి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం జేసుకోవాలి. తిరి[illegible] ఈనాడు న్యాయమైన పద్ధతులపై భూ[illegible] పంచబడాలి. సాగుజేసే వానికే భూమి[illegible]న్న హక్కును స్థిరపర్చాలి. తిరి[illegible] ఆ రైతుల చేతులలోనుండి [illegible]సరం లేనట్లుగా వ్యావసాయిక [illegible]లను ఏర్పర్చాలి. ఇందులకై ఆంధ్ర రైతుసంఘం ఈ క్రింది మార్గములను సూచిస్తున్నది.

(అ) జమీందారీ, మొకాసా, ఈనాందారీ మున్నగు పద్ధతులను రద్దుచేయాలి.

(ఆ) (ఏ) ఆసామివద్దనైనా 50 ఎకరముల మాగాణీభూమికిగాని, అందుకు సరిసమానమగు మెట్టభూమికిగాని మించి వున్నచో, ఆ హెచ్చుభూమిని ప్రభుత్వం తీసుకోవాలి. అందులకెట్టి నష్టపరిహారాన్ని ఇవ్వనవసరంలేదు.

(ఇ) ఈ విధంగా వశపర్చుకొన్న

(మిగతా 14 వ పేజీలో)

పంటలో పాతికపాలు కౌలురేటుగా ఉండాలి

(13 వ పేజీ తరువాయి)

భూములను, వడావా భూములను, సాగుకు లాయఖుగావుండే బంజరు భూములను, వ్యవసాయ కూలీలకు, పేదరైతులకు పంచిపెట్టాలి. ఈభూముల నిప్పటివరకే కౌలుకు చేస్తున్నారంటే, ఆ భూములను కౌలుదార్లకే శాశ్వత జిరాయితీ పట్టాలపై యిచ్చివేయాలి.

(ఈ) పైవిధంగా భూమి పునర్విభజన జరిగినవిమ్మట, రైతులుభూములను స్వయంగానే చేసుకోవాలి. అమ్మదలచినచో ప్రభుత్వానికే అమ్మాలి. ప్రభుత్వం ఆ భూములను భూమిలేని ఇతరులకు పంచిపెట్టగలదు.

(ఉ) భూమి మరల రైతుల చేతులలోనుండి పోకుండా వుండుటకూ, స్వంతసాగు లాభసాటిగాక కౌలుకిచ్చే పరిస్థితులు ఏర్పడకుండా వుండుటకూ, వ్యవసాయంపై గల బరువులన్నిటినీ తొలగించాలి. ఇందులకై 5 ఎకరాల మాగాణిగాని, అంతకు సరిపడు మెట్టగానిఅంతకులోపుభూమి గల్గియున్న పేద రైతులపై శిస్తులను వేయరాదు. వారిపైవున్న ఋణములను పూర్తిగా రద్దుగావించాలి. 3% వడ్డీరేటుపై చవుకగా పరపతి పుట్టునట్టి ఏర్పాట్లు గావించాలి. సరియగు మార్కెటింగు సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.

(ఊ)భూమి పునర్విభజన జరిగినప్పటికీ, కొంతమందికి భూమి ఉండకపోవచ్చును. కాబట్టి దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి నొందించాలి. ఈ నూతన పరిశ్రమలలో, భూమిలేనివారికి వృత్తులు కల్పించాలి. అందుకు వారికి టెక్నికల్ విద్యలు నేర్పే ఏర్పాట్లు విరివిగా గావించాలి.

ఈవిధంగా భూమి పునర్విభజనగావించబడి, నూతనవ్యావసాయిక సంబంధాలు ఏర్పరచినప్పుడేకౌలుదార్ల సమస్య దీనితోబాటు కూలీలసమస్య శాశ్వతంగా పరిష్కారంకాగలదు. ఈనాడు కౌలుకు చేస్తున్నవారికి ఆభూములపై స్థిరమగు హక్కు ఏర్పడగలదు. వ్యవసాయం నానాటికీ దిగదీయటం, రైతులు దివాళా తీయటం ఆగిపోగలదు. అందుకే ఇట్టి విప్లవ పరిష్కారమార్గమునకే రైతాంగం ఆందోళన చేయవలసి యున్నది.

ఈపద్ధతి ఏమీ అక్రమమైనదిగాని, వహజమైనదికాని కాదు. 150 ఏండ్లనుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు చేసిన ...న్ని తొలగించమనియే నేడు ...రేది. రైతులు పోగొట్టుకొనిన ...ను వారికి వాపసు చేయమనియే ...రేది. దోపిడీ శాసనాల బలంవల్ల జమీందార్లు, భూస్వాములు, వడ్డీవ్యాపారులువగైరాలుకాజేసినభూములను వారినుండి తిరిగి తీసుకోవాలనే వాంఛించేది. బ్రిటిష్ ప్రభుత్వంఏర్పరచిన పద్ధతులూ, శాసనాలు గనుక లేకపోతే, ఈభూములు రైతుల చేతులనుండి పోయేవా? జమీందార్లు, భూస్వాములు ఈవిధంగా వేలకొలది, లక్షలకొలది రైతుల భూములను కాజేయగల్గేవారా? కాబట్టి ఈ అన్యాయాన్నే సవరించాలి. రైతుల భూములను రైతులకు తిరిగి వప్పగించాలి.

అయితే ఇట్టి నూతన వ్యావసాయిక సంబంధాలు ఏర్పరచటానికీ, భూమిని పునర్విభజన గావిస్తానికి శాసనాలు చేసే లోగా, కౌలుదార్లకు పట్టిన నష్టమును, జమీందార్లు వగైరాలు జరుపకుండా వుండుటకై ప్రభుత్వం కొన్ని తక్షణ చర్యలు గైకొనాలి. ఇందులకై ప్రత్యేక శాసనాలు చేయ నవసరం లేకుండానే ఎక్జిక్యూటివ్ ఆర్డర్లను జారీ చేయవచ్చును. ఆ ఆర్డర్లు ఈ క్రిందివిధిగావుండాలి.

(క) జమీందారీ, మొఖాసా, అగ్రహారందార్ల స్వంత కమతాలని పిల్వబడే భూములలో నేడు సాగుచేస్తున్న కౌలుదార్లకు, పాలేర్లకు, ఆ భూములను శాశ్వత జిరాయితీ పట్టాలపై యిచ్చివేయాలి. ఆ భూములపై అతరాఫ్ జిరాయితీ శిస్తులే చెల్లాలి.

(ఖ) రైత్వారీ ప్రాంతాలలో పెద్ద భూస్వాములయొక్క (50 ఎకరముల మాగాణి, లేక అంతకు సరిపడు మెట్ట భూమికి పైన గలవారు) వ్యవసాయేతరులగు షాహుకార్లు, లాయర్లు మున్నగువారి యొక్క భూములను నేడు సేద్యం చేసే కౌలుదార్లను, పాలేళ్ళుగా వ్యవహరింపబడే వారిని తొలగించరాదు. వీరిపై ఈనాడున్న దావాలు సెక్షన్ 144, 145 వగైరాలు రద్దు కావాలి.

(గ) పండిన పంటలో వ్యవసాయ ఖర్చులు పోను, (ఖర్చు లనగా కూలి ఖర్చులే గాక, పశువుల మేత, పశువుల క్షీణత, పనిముట్ల అరుగుదల వగైరాలు కూడా) మిగిలిన పంటలో సగం మాత్రమే మక్తా రేటుగా వుండాలి.

(ఘ) పై తరగతుల క్రిందికి రాని వారు, అనగా సామాన్య రైతులు కౌలుకిచ్చి వున్నచో వారు మాత్రం మరల కౌలు కీయకుండా తామే స్వయంగా సాగుజేసుకొనే పద్ధతిపై ముందు సంవత్సరం భూమిని తీసుకోవచ్చును. ఈ సంవత్సరం వారికి చెల్లవలసిన మక్తా రేటును కౌలుదారుకు నష్టం కాని పరిమాణానికి తగ్గించాలి.

(చ) ఈనాడు కౌలుదార్లు సాగు చేస్తున్న భూములను, జమీందార్లు, భూస్వాములు, షాహుకార్లు మున్నగు వ్యవసాయేతరులు అమ్మటాన్ని నిషేధించాలి. ఇప్పటికే అట్లుచేసిన విక్రయాలు, యితర అన్యాక్రాంతములు చెల్లనివిగా రద్దుగావించాలి.

(ఛ) పేదరైతులపై పూర్తిగా శిస్తులను తీసివేయాలి. అప్పులపై మారటోరియం ప్రకటించాలి.

(జ) వ్యవసాయ కూలీలకు రోజు 1 కి రు 1 కనీసకూలిగా నిర్ణయించాలి.

సమగ్రమగు లాండు యాక్టు ప్యాసయ్యేలోగా ఇట్టి రక్షణలు చాలా అవసరం. లేదా భూస్వాములు వగైరాలు ఈనాడు కౌలుదార్లు చేసే భూములను అమ్మివేసి కౌలుదార్లహక్కులకు భంగం కల్గజేయటం జరుగుతుంది. రేపటినుండీ కౌలుదార్లు, భూమిని కొన్నవారు జుట్లూ జుట్లూ పట్టుకోవలసి వస్తుంది. జమీందార్లు బినామీపట్టాలను పుట్టించటం, ఇతరవిధాల అన్యాక్రాంతంచేయడం జరుగుతుంది ఎప్పుడోజరగటమేగాదు, ఇప్పటికే అనేకమంది భూస్వాములు, జమీందార్లు అగ్రహారీకులు ఇట్టి కుటిల యత్నాలను గావించివున్నారు. అందుచే ఇట్టి అక్రమాలు జరిగి, కౌలుదార్లుగా కూలీలుగా ఆ భూములను సాగుజేస్తున్నవారికి అన్యాయం జరగకుండా వుండాలంటే పై తాత్కాలిక రక్షణలు అత్యవసరం.

ఈనాడు సాగుజేసేవారందరికీ భూమి వసతిని కల్గజేయాలంటే రాష్ట్ర రైతుసంఘం సూచించినదే సరియైన మార్గం. జమీందారుల, భూస్వాముల, వ్యవసాయేతరుల భూమిని, బంజర్లను ప్రభుత్వము వశపరచుకొని, ఈనాడు భూమిలేనివారికి పంచిపెట్టాలి. ఇందువల్ల స్వయంగా సాగుజేసుకొనే, లేక సాగు చేసుకొనగోరే, సామాన్యరైతులకు ఎట్టి నష్టమూ కల్గదు. పైగా వారీనాడు కవులుకు ఇచ్చి, ఇతరుల కష్టఫలితాన్ని దోచుకోవలసిన పరిస్థితులను తొలగిస్తుంది, వ్యవసాయంపై వున్న బరువులను తొలగిస్తుంది.

రైతుసంఘం ఎల్లప్పుడూ రైతులే స్వయంగా సాగుజేసుకోవాలని కోరుతుంది. భూమిని కవులుకీయడమంటే ఇతరుల కష్ట ఫలితాన్ని దోచుకోవటమన్నమాట. ఈనాడు సామాన్యరైతులు కూడా తమ భూములను కవులుకు యిస్తున్నారంటే అందుకు కారణం స్వంత సాగు లాభసాటి కాకపోవడమే. అందుచేత వీరు కోరవలసినది వ్యవసాయానికి బరువులుగా వున్న పన్నులు, దొంగవ్యాపార పద్ధతులు, ఋణభారాలు మున్నగునవి తొలగాలనీ, నీటివసతులు ఎక్కువకావాలని, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు మున్నగునవి సరసమగు రేట్లకు అందించబడాలని, ఇట్టి పద్ధతి లేనంతకాలం తమ భూములు తమకేదక్కవనీ గుర్తించాలి. ఈనాడు మధ్యతరగతి రైతులు పేద రైతులుగాను, పేదరైతులు భూములు పోగొట్టుకొని కూలీలుగాను తయారవటానికి కారణాలను తొలగించుటలోనే తమ క్షేమం ఉందని గుర్తించాలి. అందుచేత ఈనాడు వ్యావసాయక పద్ధతులవల్ల దోపిడీకి గురియగుచున్న రైతులు, కౌలుదార్లు, కూలీలు అందరూ ఏకమై ఈ పద్ధతులను అంతమొందించుటకు, నూతన వ్యావసాయక సంబంధాలను ఏర్పరచుటకు కృషిజేయునట్లుగా రైతుసంఘం పాటుబడుతుంది.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ఈ పై పద్ధతులను ఆచరణలో సాధించుటకై కృషిచేస్తుంది. ఈనాడుఅనేక ప్రాంతాలలో జరుగుతూవున్న పోరాటాలను పూర్తిగా బలపర్చి, రైతాంగ హక్కులను కాపాడుటకై నిలబడుతుంది.

గొలుసులను తెంచుకొన

సుంకర సత్యనారాయణ

భూతలోర్విలో - నేడు
నిరుపేదలూ - శ్రామ
పరితప్తులూ - దాస్య
బాధితులు - బంధితులు
గొలుసులను తెంచుకొన
సంకెలను తీర్చుకొన
నిలచియున్నా రరుగోరా - దేశాన్ని
పిలుచుచున్నా రరుగోరా ॥

కడుదీక్షతో - కర్ష
కుడు లేచెరా - కార్మి
కుడు దూకెరా - చూకి
పరవాని - వగవాని
తరుముతూ తగులుతూ
గిరిగిని తన్నుతూ
నురుమాడుతున్నారిదే
గర్జించి
పరిమార్చుతున్నారిదే ॥

కనవేమిరా - బొగ్గు
గనివానిలో - చేతి
పనివానిలో - చిచ్చు
గనగనా - కణకణా
రగులుతూ రాజుతూ
పొగల నెగజిమ్ముతూ
భగభగా మండిందిరా
గగనాని
కెగబాకి యొరిసిందిరా ॥

నడిసీటిలో - నావి
కుడు లేచెరా - సైని
కుడు లేచెరా - శత్రు
వడలంగ - సడలంగ
బెదరి తారాడగా
చెదరి పరుగెత్తగా
రణరంగమున దూకిరీ
తనునిప్పు
కణములను గురిపించిరీ ॥

రగిలిందిరా - హైద
రా బాదునన్ - చూడ
రా, జ్వాలలన్ - నాలు
కలు జాచి - మెలివేసి
వినువీధి కానుతూ
విప్లవం లేపుతూ
చనెను తిరువాన్కూరదే
కాశ్మీర
జనులు తెచ్చిన ఉప్పిదే ॥

ఎటు జూచినా - మంట
లటు లేచెరా - మంట
లిటు వాలెరా - జ్వాల
లలముకొని - యల్లుకొని
నలుదిశల ప్రాకుతూ
పెళ పెళార్భటులతో
పొంగు లెగవెర విప్లవం
శంఖాన్ని
పూరించెరా విప్లవం ॥

జల విప్లవం - దవా
నల విప్లవం - హిమా
చల విప్లవం - ఇలా
తల మదర - కనుబెదర
జయ గీతములతోడ
జయ ధ్వానములతోడ
విప్లవం లేచిందిరా
చెయి గలిపి
విజయమందగ రమ్మురా ॥

యువకులు దేశాభ్యుదయానికి వెలుగు చుక్కలు

కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యకలాపాలు

తాతినేని సూర్యప్రకాశరావు,

(కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యదర్శి)

జాతీయోద్యమపు వెల్లువపొంగి పల్లారిన రోజులవి. యువకులంతా ప్రభుత్వపు దమననీతికి వ్యతిరేకంగా ప్రతిఘటనకై తహతహ లాడే దినాలవి. పాత నాయకత్వాన్ని ముందుకు నడుపుటకు యువక నాయకత్వం అవుసరమైన ఘడియలవి. 1930-31 లలో జైళ్ళకు వెళ్ళిన యువక దేశభక్తులకు ఉత్తర దేశ విప్లవ కారులతో సంబంధాలేర్పడ్డాయి. సామ్రాజ్యవాద ప్రపంచంలో ఆర్థిక మాంద్య మేర్పడి, ప్రజల జీవిత పరిమాణం తారుమారైంది. శాసనోల్లంఘనోద్యమం విఫలమైన ఫలితంగా భారతజాతంతా నిస్పృహలో మునిగివుంది. యిదే కాలంలో పంచవర్ష ప్రణాళికను జయప్రదం చేసుకుంటూ ఏ ఒడుదుడుకులూ లేకుండా ప్రపంచ భూభాగంలో ఆరవవంతైన సోవియట్ రష్యా సోషలిస్టు సమాజమువైపు పురోగమిస్తోంది. తెల్లప్రభుత్వపు అవినీతివల్ల విముఖులైన యువక దేశభక్తులకు సోవియట్ యూనియన్ ఆదర్శాలు, ప్రజల విజయాలు, ఉత్సాహాన్ని రేకెత్తించాయి.

జైలునుండి విడుదలైన యువకులు నిర్మాణయుక్తమైన ప్రజాపోరాటాలను నడపటానికి, అందులకు బాసటగా యువకలోకాన్ని నిలపటానికి యువజన సంఘాలను నిర్మించుటకు పూనుకొన్నారు. ప్రథమ ఆంధ్రరాష్ట్ర యువజన మహాసభ 1935 సెప్టెంబరులో విశాఖపట్నంలో జరిగింది. దీనికి అనుబంధ సంస్థగా నవంబరులో కృష్ణాజిల్లా యువజన సంఘం స్థాపించబడింది. ఆ నాటినుండి యువకుల సర్వతోముఖాభివృద్ధికి జిల్లా సంఘం కృషి చేస్తోంది.

ఒలెంపిక్ పోటీలు

ఆంధ్రుల జాతీయ ఆట 'చెడుగుడు'ను ప్రధానంగాతీసుకొని, 1939 నుండి తాలూకా జిల్లా ఒలెంపిక్ పోటీలు జరుపుతూవచ్చాం. ఆటలోని అవినీతిని పోగొట్టి వేలకొలది యువకులు అదే పుత్సాహవంతమైన హాబీటగా యువజన సంఘంద్వారా అభివృద్ధి పర్చాం. ఆటలో టెక్నిక్ అభివృద్ధి పర్చుటకు, ఆటగాండ్రలో విశాలభావం పెంపొందించుటకు పెడన, దావాజీ గూడెంలలో శిక్షణా శిబిరము లు నడుప బడినవి. ప్రత్యేకంగా "ఆటల నిబంధనలు" అనేపుస్తకాన్ని ప్రచురించాం. నిర్మాణపద్ధతి, ఆటగాండ్రలోతృప్తి 'విశాలభావం' పెంపొందించుటకు 'లీగాట్' పద్ధతిపై ఒలెంపిక్ పోటీలు జరుపబడుతున్నాయి. పట్టణ యువకుల్లోగూడా 'చెడుగుడు' ఆటంటే 'మోటు' ఆట అనే భావం పోగొట్టి, ఎంతో శ్రమనిచ్చి, సమిష్టితత్వాన్ని పెంపొందించే ఆటగాదు గ్రింపజేశాం, అందుచేతనే జిల్లాలో నైతిక పతనమును, గ్రామాలమధ్య స్పర్ధలను పెంచే గోట్లి పొటేళ్ళ పందేలు; వ్యాపారదృష్టితో నడుపబడే ప్రయివేటు టోర్నమెంట్సు నిరుత్సాహపరుపబడి, పందల కొలదిగ్రామాల్లో, వేలకొలది ఆటగాండ్రతో టీములు నెలకొల్పబడినవి. యీసంవత్సరం జరిగిన సంక్రాంతి పోటీలలోనూ, తాలూకా ఒలెంపిక్ పోటీలలోనూ, 150 టీములూ 1800 మంది ఆటగాండ్రూపాల్గొన్నారు. జిల్లాలో పేరెన్నికగన్న ఆటగాండ్రు మిక్కిలినేని బలరామయ్య (కోలవెన్ను), కృష్ణమూర్తి (యలమర్రు), నార్ల రామారావు (కాటూరు), లాంటి వారు గూడా పోటీలలో పాల్గొని, తగిన విధంగా సహాయం జేస్తున్నారు.

80 గ్రామాలలో తీరిక సమయాలలో నిత్యమూ ఆటలు ఆడుతున్నారు. 'ఆల్ రౌండు స్పోర్ట్సుమన్' గా ప్రతి ఆటగాడూ అభివృద్ధి పొందుటకు 'దేహదార్ఢ్య పోటీలు' గూడా యీసంవత్సరం ప్రవేశ పెట్టబడినవి. 200 మందివరకూ పాల్గొన్నారు. జిల్లా 8 కేంద్రాలలో తాలింఖానాలు నెలకొల్పి 108 మంది నిత్యమూ వ్యాయామం చేస్తున్నారు. మేటి బలాఢ్యుడైన కోడి రామమూర్తి వర్ధంతులు జరుపుతూ వారివారసులుగా వ్యాయామ కళను అభివృద్ధిపర్చుతున్నాం.

వయోజన విద్యా ప్రచారం;

గ్రంథాలయోద్యమం

1941 జూన్, 13 వ తారీఖున యువజన విద్యార్థి సంఘాలు సాగిస్తున్న వయోజన విద్యా ప్రచారమును అభివృద్ధినిరోధక అడ్వైజరీ ప్రభుత్వం నిషేధించింది. అయినా నిరుత్సాహ పడక 'రాత్రి బడుల' ద్వారా వేలకొలది ప్రజల్లో అక్షరాస్యతా ప్రచారం చేస్తున్నాం. యీ సంవత్సరం జిల్లా సంఘ అధ్యక్షులు వెంకట కృష్ణారావుగారు రచించిన "మన పాఠాలు" అనే సిలబస్ను ఆధారం చేసుకొని, రాత్రి బడుల కార్యక్రమం కొనసాగిస్తున్నాం. 120 కేంద్రాలలో 2500 మంది నిత్యమూ హాజరై సెప్టెంబరు నుండి నవంబరు వరకూ రాత్రి బడులలో చదువు కొంటున్నారు. 95 గ్రామాలలో గ్రంథాలయాలు, 110 పఠన మందిరాలు; 50 గ్రామాలలో వార్తలు చెప్పుట; 15 గోడపత్రికల ద్వారా వార్తల ప్రచారం మొదలగు కార్యక్రమం జరుపబడుతోంది.

నాట్యకళ

33 గ్రామాలలో గ్రామ ప్రజానాట్య మండలులు యేర్పడి "ప్రతిమ" "ఐక్యత" "పాలేరు" లాంటి సమస్యా నాటకములు; "వరవిక్రయం" "అపనింద" లాంటి సాంఘిక నాటకములు ప్రాక్టీసు చేసి వేలకొలది ప్రజల్లో ప్రదర్శిస్తున్నాము. "ముందడుగు" నాటకమును 8 గ్రామ సమాజములు 65 వేల మందిలో ప్రదర్శించి, జమీందారీ ప్రజల కర్తవ్యాన్ని ప్రబోధించారు. ఒక్క శివశేశ్వరపురం సమాజమే 28 వేల మందిలో ప్రదర్శించింది. యీ ప్రదర్శనం వల్ల ప్రజల్లో వస్తోన్న అనుకూలతకు జమీందారీ హితులైన అడ్వైజర్లు అదరి ఫిబ్రవరి 1 న నిషేధించారు. కళా ప్రదర్శనాల ద్వారానే కోడూరి అచ్చయ్యగారిలాంటి ఉత్తమ నటులతో పరిచయ మేర్పడింది.

30 గ్రామాలలో భజనలు, కోలాటములు కార్యక్రమం జరుగుతూఉంది. వివిధ కళాస్వరూపాల ద్వారా ప్రజల కర్తవ్యాన్ని గుర్తింపజేస్తూ వైజ్ఞానిక దళాలు ప్రచారం చేస్తున్నాయి. కళా దృష్ట్యా గూడ దళాలు ఎంతో ఉన్నతస్థితికి పోతూవున్నాయి. యిందుకు జిల్లా, రాష్ట్ర ప్రజానాట్య మండలి వారి ప్రోత్సాహం ఎంతోవుంది.

పండగలలో దురభ్యాసాల నిర్మూలన

వైజ్ఞానిక దళాల ప్రచారం, అక్షరాస్యతా ప్రచారం వివిధ ఉద్యమాల అభివృద్ధి మూలంగా ప్రజల్లోని మూఢాచారాలు, అనాచారాలు, క్రమంగా సన్నగిల్లి పోతున్నాయి. సంక్రాంతి, దసరాలవంటి పండుగలపేరుతో జరిగే జూదాలు, అనాచారాలుపోయి ప్రజలు వుత్సాహంగా పండుగలు జరుపుతున్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే మహిళలు ముగ్గులతో, బాలురు పాటలు, ఆటలతో, యువకులు ఒలెంపిక్ పోటీలూ, వైజ్ఞానిక ప్రదర్శనాలతో, రైతులు ఎడ్ల పోటీలతో రాత్రిళ్ళు బహిరంగసభలూ, ప్రదర్శనాలతో వేడుకగా జరుపుతున్నారు. ఇలా 58 కేంద్రాలలో బ్రహ్మాండమైన ఉత్సవంగా యీ సంవత్సరం జరిగింది.

సంఘ సంస్కర్తలైన 'వీరేశలింగం వర్ధంతి' జరుపుతూ వారి ఆదర్శాలను సభల మూలలా ప్రహసనాల ద్వారా, సభల ద్వారా ప్రచారం చేస్తున్నాం. వెనుకబడిన బందరు తాలూకాలో గూడా వితంతు వివాహాలు సరియైనవేనని గుర్తిస్తున్నారు. అంతేగాక ఏ ప్రమాదం సంభవించినా "ఏలమ్మోరో మహిమ" అనుకొని బంతుబలులు, ఇతర అనాచారాలుఅట్టహాసాలుచేసే పెద్దలుగూడా తమ మూఢవిశ్వాసాలకు స్వస్తిజెప్పి విజ్ఞమైన కారణాలు గ్రహిస్తున్నారంటే, ఇతర రాజకీయోద్యమాల కృషితోబాటు జిల్లాలో యువజనసంఘాల కృషిగూడా గర్వించదగినంతగా ఉంది.

వలంటీర్లుగా యువకుల కృషి

వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, అంటువ్యాధులు చెలరేగినప్పుడు నివారణోపాయాలను తెలుసుకొని ప్రజల ఆస్తి, ప్రాణాలను కాపాడుతున్నారు. మహాసభలలో, తిరునాళ్లలో, గ్రామాలలో దొంగల భయం వున్నప్పుడు వలంటీర్లుగా పనిజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కరువుకు కారణభూతులౌతున్న దొంగవర్తకుల హృదయాలలో ముల్లుకుల్లా మెసలుతూ తీవ్రంగా కృషిచేస్తున్నారు.

రాజకీయ ఆందోళన

ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి, విశాలాంధ్రావశ్యకతను గూర్చి 18 కేంద్రాలలో యువజన సభలు జరుపబడినవి. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికుల్లోనూ, రైతుల్లోనూ, విద్యార్థుల్లోనూ, సంస్థానప్రజల్లోనూ వస్తున్న వెల్లువను గుర్తిస్తూ, యువకుల పాత్రనుగూడా గుర్తింపజేస్తూ సభలద్వారా, కరపత్రాలద్వారా తీవ్రంగా ప్రచారం చేయబడుతోంది. రాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడినతర్వాతగూడ పౌరసత్వహక్కులపై దాడి, కార్మికులపై కాల్పులను నిరసిస్తూ ప్రచారం జరిగింది. ఇలా ప్రతిదశలోను యువకుల్లో దేశస్వాతంత్ర్యం పట్ల తగిన ఆసక్తిని పెంపొందిస్తూ దేశభక్తులుగా, ప్రజాసేవకులుగా అభివృద్ధిపరుస్తూ జిల్లాసంఘం 11 సంవత్సరాలనుండి కృషి చేస్తోంది.

మంత్రులవద్దకు రాయబారం

వలంటీర్ కోర్పై, వయోజన విద్యపై, "ముందడుగు" ప్రదర్శనంపై నిషేధాలు తొలగించాలనికోరుతూ, కాంగ్రెసు మంత్రులవద్దకు జిల్లాసంఘం తరఫున రాయబార కమిటీ జూన్లో పంపబడినది.

మె మొరాండములపై మంత్రులు యిచ్చిన సమాధానాలు ఇవి :

"అవసరంవచ్చినప్పుడు పోలీసులే శాంతియుతంగా సభలను, గ్రామాలను రక్షిస్తారు, వారు కోరితే 'యువజనసంఘాలు' వలంటీర్లుగా కృషిచేయవచ్చు." అని ప్రధాని ప్రకాశంగారువలంటీర్ కోర్పై నిషేధం తొలగించడనేదానికి సమాధానం పంపారు.

"రాజకీయాలులేకుండా వయోజన విద్యా ప్రచారం జరపండి. యేమీరాకుండా నేను చూస్తాను." అని హామీ యిచ్చారు అవినాశలింగంగారు.

"వర్గవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రదర్శనలను ఎందుకు ప్రదర్శించాలి? అయినా 'ముందడుగు' నాటకంలో అసభ్యకరంగా సంభాషణలున్నాయి." అని న్యాయశాఖ మంత్రి భాష్యంగారు అడ్వైజర్ల కారణాల్ని బలపరచారు.

పోలీసు తుపాకులకు వ్యతిరేకంగా గుండె నిచ్చిన ప్రకాశంగారు ప్రజాసేవకు తమ సోదరులపైకంటే ప్రభుత్వపు పోలీసులపై విశ్వాసముంచటం; గాంధీజీ నిర్మాణ సూత్రాలలో ఒకటైన వయోజనవిద్యపై నిషేధం తొలగించుటకు కాంగ్రెసుమంత్రి అవినాశలింగంగారు హామీనివ్వకపోవటం; తెలుగుభాషరాని అరవ మంత్రి భాష్యంగారు తెలుగు నాటకాలలో ఉత్తమశ్రేణికి చెందిన 'ముందడుగు'ను అవహాస్యంచేయటం ప్రతి దేశభక్తుని చీకాకు పరుస్తాయి.

ముగింపు

బాలసంఘాలద్వారా బాలురలో క్రమశిక్షణ ఆటలు, పాటలు, చదువు లందు శ్రద్ధాసక్తులుగ చేస్తున్నారు. ఆరోగ్యవంతులైన ఉత్తమ పౌరులుగా అభివృద్ధి గావటానికి తగిన విధముగా కృషి చేస్తున్నారు.

330 గ్రామాలలో 11,000 మంది సభ్యులుగల జిల్లా సంఘంగా అభివృద్ధి అయింది. తగిన విజ్ఞానం లేక యువకులు నైతికంగా చెడి అనేక దుర్వ్యసనాలకు గురియైన వారెందరో యువజన సంఘాల కృషి వలన సంస్కరింపబడి ఉత్తమ పౌరులుగా దేశభక్తులుగా రాణించుచూవున్నారు.

కాంగ్రెసు మంత్రివర్గం నిర్బంధవిధానాన్ని ఆపుచేయాలి ★

పౌరసత్వ హక్కులను కాపాడాలి

(6 వ పేజీ తరువాయి)

న్యాయమైన హక్కుల కొరకు పోరాడుతున్న ఎస్. ఐ. రైల్వే, కోయంబత్తూరు బట్టలమిల్లు, మునిసిపల్ మొదలగు కార్మికులపైన అక్రమ నిర్బంధ విధానాన్ని ప్రయోగించటం కాంగ్రెసు యొక్క స్వాతంత్ర ఆశయానికీ ప్రజాతంత్ర లక్ష్యాలకూపూర్తిగావ్యతిరేకమని చాటింది. సామ్రాజ్యవాదానికి, ధనికవర్గ యజమానులకు కాంగ్రెసుమంత్రి వర్గాలు యీవిధంగా చూపెడుతున్న లొంగుబాటుతనం ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలహీనపర్చి పరాయిప్రభుత్వం యొక్క అధికారాన్ని శాశ్వత పరుస్తుందని హెచ్చరిస్తూ, ప్రజాకార్యక్రమాన్ని అమలుజరుపవలసిందనీ, దానికి అడ్డువచ్చే ధనికవర్గాలను ప్రజాఉద్యమాల అండతో అరికట్టి కార్మికుల హక్కులను అంగీకరించేట్టు వారిని లొంగతీయ వలసినదనీ, కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరడమైనది. కార్మికులపై ప్రయోగించిన కాల్పులకు కారణమైన పోలీసు అధికార్లను డిస్మిస్‌చేయాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం మివ్వాలని, డిస్మిస్‌చేయబడిన కార్మికులను తిరిగి పనులలో పెట్టించవలెనని కాంగ్రెసు మంత్రివర్గాన్ని కోరింది.

ఎస్. ఐ. రైల్వే కార్మికుల పోరాటం రైల్వేబోర్డు కుట్రను పటాపంచలు చేసింది

రైల్వేబోర్డు తీసుకున్న 6 నెలల గడువు అయిన తర్వాత రైల్వే కార్మికుల కోర్కెలను యెగగొట్ట దల్చి, అనుకూల పరిస్థితులను యేర్పాటు చేసుకొనుటకు యావద్భారత రైల్వే కార్మికుల ఆందోళనను నాశనం చేయదల్చుకున్నది. ఈ విధంగా ముమ్మందు రైల్వే కార్మికుల దేశవ్యాపిత పోరాటం లేకుండా చేయుటకు యెత్తు ఎత్తింది. దీనికి గాను బలమైన యూనియన్ అయిన ఎస్. ఐ. రైల్వే లేబరు యూనియన్‌మీదదాడిసాగించింది. ఎంక్వాయిరీ హక్కును రద్దుచేయించి యూనియన్ మిలిటెంట్ల నందరిని డిస్మిస్ చేయించింది. దీనిని యెదుర్కొని నెల రోజులు పైగా హోరాహోరీగా పోరాడి తమ హక్కులను కాపాడుకోడమే కాకుండా, మొత్తం రైల్వే వుద్యమం మీద రైల్వేబోర్డు దాడి పడనివ్వకుండా కాపాడిన ఎస్. ఐ. రైల్వే వీర కార్మికుల్ని అభినందించారు. ఈ చరిత్రాత్మక పోరాటంలో వీరమరణం చెందిన కార్మికుల త్యాగాన్ని ప్రశంసించారు.

రైల్వే కార్మికులు తమ హక్కుల కొరకు సాగించు పోరాటంలో మిగతా కార్మికులంతా పూర్తితోడ్పాటుగా నిలబడవలెనని కోరడమైనది.

సంస్థాన కార్మికుల పోరాటాలు సంస్థాన ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలే

హైద్రాబాదు, మైసూరు, తిరువాన్కూరు సంస్థానాలలో ఆర్థికహక్కుల పౌరసత్వ హక్కులకొరకు తీవ్రపోరాటాలు సాగిస్తున్న సోదర కార్మికులకు ఆంధ్ర కార్మికులు హృదయపూర్వక సానుభూతి తెలిపారు. వారిపై ఆ సంస్థాన ప్రభుత్వాలు సాగిస్తున్న హింసాకాండను తీవ్రంగా ఖండించారు. తమ దైసంధిన పోరాటాలద్వారా సంస్థాన ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాతంత్ర ప్రభుత్వాలకొరకు సాగుతున్న ప్రజా పోరాటాలకు దోహదమిస్తున్న సంస్థానాల కార్మికులను అభినందించారు.

కార్మికవర్గ వ్యతిరేకచట్టాలను ప్రవేశపెట్టకూడదు!

రాష్ట్రాలలోని కాంగ్రెసుమంత్రివర్గాలు తాత్కాలిక జాతీయ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దేశరక్షణచట్టంలోని 81 'ఏ' రూలును ఆధారం చేసుకొని మధ్యవర్తి పరిష్కారాన్ని నిర్బంధపర్చే కార్మిక తగాదాల శాసనాలను ప్రవేశపెట్టినయి. వీటి ప్రధాన వుద్దేశ్యం కార్మికుల సమ్మె హక్కును నాశనం చేయటం.' ఇంతే కాకుండా కార్మికసంఘాలలోని ఐక్యతను నాశనంచేయుటకు సహాయపడే డిపార్టుమెంటువారీ, సెక్షన్లవారీ సంఘాలను ఒకదాని కొకటి పోటీగా ప్రోత్సహించే ట్రేడుయూనియన్ రికగ్నిషన్ శాసనం ప్రవేశపెట్టబడింది. రాష్ట్ర ట్రేడుయూనియన్ కౌన్సిలు సమావేశం పైశాసనాలను వెంటనే రద్దుపర్చి, కార్మికుల జీవిత పరిస్థితులను చక్కబర్చే శాసనాలను వెంటనే తీసుకు రావలసినదని, వారి సమ్మెహక్కును కాపాడవలసినదని కాంగ్రెసు మంత్రివర్గాలను కోరింది.

హిందూ ముస్లిం వైషమ్యాలకు గురికాబోకండి

బ్రిటిషు సామ్రాజ్యవాదుల నూతన బానిస రాజ్యాంగ ప్రణాళిక వల్ల ప్రేరేపిత మగుతున్న హిందూ ముస్లిం వైషమ్యాలు, కొట్లాటలు, కార్మిక సంఘాలను చీల్చి వాటి పోరాట శక్తిని నాశనంచేసి, యజమానులకు బలం చేకూరుస్తాయి. కాబట్టి, ఆ కొట్లాటలకు గురి కాకుండా, కార్మికవర్గ ఐక్యతను పెంపుచేసుకుంటూ తమహక్కుల కొరకు సాగించు పోరాటంలో ఐక్యంగా నిలబడవలసిందని ఆంధ్ర కార్మికులను ట్రేడ్ యూనియను కౌన్సిలు కోరింది. బెంగాలు, బొంబాయి హిందూ - ముస్లిం కొట్లాటలలో ఐక్యగామునిలబడి వీటిని రెచ్చగొట్టుతున్న యిరుపక్షాల వారిని ధైర్యంగా యెదుర్కొన్న అచ్చటి కార్మికులను ప్రశంసిస్తూ, అదే ఐక్యతా పంథాను అనుసరించవలసినదని ఆంధ్ర కార్మికులను కోరింది. తమ వర్గ ఐక్యతను కాపాడుకుంటూ, స్వాతంత్ర వుద్యమ అభివృద్ధికి అవసరమైన ప్రజా ఐక్యతను నిర్మించటంలో, హిందూ-ముస్లిం వైషమ్యాలను నిర్మూలించటంలో ప్రధానపాత్ర వహించవలసినదని కోరింది.

మద్రాసు మంత్రివర్గ వస్త్ర వుత్పత్తి పంథా ఆంధ్ర అభ్యుదయానికి అరిష్టదాయకం

ప్రజలందరికి గుడ్డకరువు, కార్మికుల నిరుద్యోగసమస్య తీవ్రమగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, గుడ్డలమిల్లులను విరివిగా స్థాపించటంలో తోడ్పడి యీ సమస్యలను పరిష్కారం చేయవలసినది పోయి, గుడ్డల మిల్లులస్థాపనను నిషేధించి మద్రాసు మంత్రివర్గం ఖద్దరు స్కీమును అమలుజరుప పూనుకోవటం వల్ల, గుడ్డ కరువును, నిరుద్యోగాన్ని మరింత తీవ్రపరుస్తున్నది. పరిశ్రమలను అభివృద్ధిపరచి రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోవటానికి బదులు చేతివృత్తులకాలం నాటికి తీసుకుపోయి, రాష్ట్రాన్ని నిర్వీర్యపర్చటంతప్ప మరేమీకాదని కాంగ్రెసు మంత్రివర్గాన్ని హెచ్చరిస్తూ ఖాదీ స్కీముపై ప్రజలధనాన్ని వృధాగా వెచ్చింపవద్దని, గుడ్డల మిల్లులను స్థాపింపచేసి దొంగమార్కెట్టును నిర్మూలించి చవుక ధరలకు ప్రజలందరికిగుడ్డ సప్లయి చేయించవలసిందని, కోరింది. కార్మికులకు నిరుద్యోగభీతి లేకుండా చేయవలసినదని కోరింది.

డిసెంబరు 1 నిర్బంధవిధాన వ్యతిరేక దినోత్సవం

మద్రాసు రాష్ట్రంలో హైద్రాబాద్, మైసూరు, తిరువాంకూర్ సంస్థానాలలో కార్మికులపై ప్రయోగింపబడుతున్న నిర్బంధవిధానాన్ని అరికట్టి పౌరసత్వ హక్కులను సాధించవలెను. దీనికిగాను కార్మికులనే కాకుండా, ప్రజానీకాన్నంతటినీ సమీకరించవలసిన అవసరం ఎంతేని వున్నది. ప్రజాతంత్రమైన కార్మికశాసనాల కొరకు, గుడ్డలమిల్లుల నిషేధానికి వ్యతిరేకంగా కార్మికవర్గం ఆందోళనచేయవలసిన అవసరంఉన్నది. దీనికిగాను డిసెంబరు 1 న అన్ని కేంద్రాలలోను సభలు, వూరేగింపులు జరిపి ప్రజానీకాన్ని సమీకరించవలసినదని అనుబంధసంఘాల నన్నిటిని ఆదేశించడమైనది.

విద్యార్థి కాంగ్రెస్

(6 వ పేజీ తరువాయి)

కిచ్చుట తావీయకండి. రాజకీయాభిప్రాయములున్న యెడల చర్చించుకుందాం. కాని వాటి పేరుతో నిరంకుశ ప్రిన్సిపాళ్ళకు బానిసలమయ్యే ఐక్యతా వ్యతిరేక పంథాను అనుసరించవద్దు. మీ నాయకత్వంయొక్క పంథాను మార్చండి! మీ అభీష్టమును వ్యతిరేకించి నాయకత్వం యెట్లు నడువగలదు?

విద్యార్థులకు విజ్ఞప్తి

బందరు, గుంటూరు, పిఠాపురములలో విద్యార్థులం ఐక్యమయ్యాం. విద్యార్థికాంగ్రెస్, ఫెడరేషన్‌లమధ్యగల అభిప్రాయభేదములు మనకడ్డురాలేదు. జయించాం. కాని మనముందు యింకా ఎన్నో సమస్యలున్నవి. డిటెన్షన్ల సమస్యలు యింకా తేలలేదు. మనం పోరాటాలు నడిపి జయించినచోట్ల గూడ మనమీ రోజున చీలిపోతామా. మనపై విరుచుకు పడవామని నిరంకుశ అధికార్లు ప్లానులు తయారుచేస్తున్నారు మనము చీలిపోయి నిరంకుశ అధికారులకు లొంగుటా? లేక నేడు సాధించిన ఐక్యతను ముందుకు తీసుకొని పోవటమా? ఇవే మనముందున్న సమస్యలు.

సిండికేటు మనలపై కత్తిగట్టింది. మన పోరాటములను మొగ్గలోనే తుంచివేయమనితీర్మానించింది, అవసరమైనచో, పోలీసులసాయం తీసికొనమని ప్రిన్సిపాళ్ళ నుత్సాహ పరచింది. విజయవంతంగా 10 సం॥ల నుండి మన ప్రాథమిక హక్కుల కొరకు పోరాడిన ఆంధ్ర విద్యార్థులు సిండికేటు బెదిరింపులకు బెదురుతారా? సిండికేటు తీర్మానమును ఆచరణలో పాతిపెట్టించవలసిన సమయం రాలేదా? ఈ కార్యక్రమమును అమలుజరుపుటకు విద్యార్థి కాంగ్రెసు నాయకత్వంయొక్క ఐక్యతా వ్యతిరేక పంథా ఉపకరించుతుందా? మనహక్కులను సాధించుటకు తోడ్పడుతుందా? మన మాచరించవలసినది విద్యార్థి కాంగ్రెసు నాయకులు చూపే అనైక్యతా కార్యక్రమమా, లేక ఐక్యతతో పోరాడి జయించిన బందరు, గుంటూరు, పిఠాపురం విద్యార్థులుచూపించిన బాటనా?

ప్రతి విద్యార్థి ఈ సమస్యలపై తన అభిప్రాయమును వెలిబుచ్చవలసిన సమయం వచ్చినది. విద్యార్థులకొరకు కృషిచేసే ఏ సంస్థఅయినా మీఅభిప్రాయములను గమనించక తప్పదు. మీరు లేనివిద్యార్థిసంఘం మాలోలేదు. విద్యార్థి ఫెడరేషన్ విద్యార్థుల నందరిని ఐక్యపర్చు కార్యక్రమమును అనుసరించుతుంది. విద్యార్థి కాంగ్రెసు నాయకత్వం విచ్ఛిన్నంచేయ ప్రయత్నించినా, విద్యార్థులను తమ హక్కుల కొరకు జరుపు పోరాటములలో ఐక్యపర్చు కృషి సల్పుతుంది. ఇట్టి కార్యక్రమములో పాల్గొనవలసినదిగా ప్రతివిద్యార్థికి విజ్ఞప్తి చేయుచున్నాము.

విదేశాల్లో బ్రిటన్, అమెరికాల జోక్యాన్ని అరికట్టుటకు

సోవియటు ప్రయత్నం

యుద్ధం ముగిసి ఇన్నాళ్ళు గడచినా బ్రిటిష్, అమెరికన్ సేనలు గ్రీసు, ఇండొనీషియా, చైనా మొదలైన మిత్రరాజ్యాల్లో తిష్ఠవేసి ఉన్నాయి. గ్రీసు, చైనాల్లో స్థానిక అభివృద్ధి నిరోధక వర్గాలకు, ప్రజాస్వామిక వర్గాల నణచడానికి అన్నివిధాల తోడ్పడుతున్నాయి. ఇండొనీషియాను తిరిగి డచ్చి సామ్రాజ్యవాదుల బానిసను చేయటానికి ప్రయత్నిస్తున్నాయి. అంతేకాదు, ప్రపంచంపై తమ సామ్రాజ్య పెత్తనాన్ని స్థాపించడానికి ఐస్లాండు మొదలైన అనేక ప్రాంతాల్లో విమాన, నౌకా, సైనిక కేంద్రాలను స్థాపించుతున్నారు. ప్రపంచ శాంతికి భంగకరమైన ఈ పరిస్థితిని తొలగించడానికి సోవియటు కృషి చేస్తూంది. ఈ ఉద్దేశంతోనే మిత్రరాజ్య సమితిలో ఒక తీర్మానం పెట్టింది. మొన్న 20 వ తేదీన రాజకీయ కమిటీలో ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మాలొటావ్ యిలా మాట్లాడారు :

"యుద్ధం ముగిసి చాలకాలమయింది. ఈ సరికి, వివిధప్రాంతాలనుండి మిత్రరాజ్య సేనలన్నిటినీ ఉపసంహరించి ఉండవలసింది. కాని, అలా జరుగలేదు. కొన్ని మిత్రరాజ్యాల సేనలు వివిధ దేశాల్లో వున్నాయి. ఆ దేశాల అంతరంగిక విషయాల్లో అనవసర జోక్యంకలిగించుకుంటున్నాయి. అంతేకాదు. ఈ మిత్రరాజ్యాలు ఇతర దేశాల్లో బలమయిన విమాన,నౌకాకేంద్రాలను నిర్మించుకొన్నాయి. సుస్థిరశాంతిని అభిలషిస్తున్న వారందరికీ ఇది చాల ఆందోళన కలిగిస్తుంది.

"వెనుకటి శత్రుదేశాల్లో ఉన్న సేనలను గురించి చింతలేదు. అక్కడ ఆ సేనలు ఉండవలసిన అవసరం ఉంది.

"కాని, కొన్ని మిత్రదేశాల్లోకూడ ఈ సేనలుంటున్నాయి. మాజీ శత్రు దేశాల్లోను, వాటితో రవాణామార్గం కాపలాకు అవసరమైనచోట్ల తప్ప ఇంకెక్కడా ఒక్క మిత్రరాజ్య సైనికుడు కూడా ఉండవలసిన పని లేదు.

అవసరం తీరినవెంటనే సోవియటు సేనలను తొలగించారు

"యుద్ధ అవసరాలు తీరినవెంటనే నార్వే, యుగోస్లావియాల నుండి సోవియటు సేనలను తొలగించాము. మే మూడవతేదీ నాటికి చైనాలో ఒక్క సోవియటు సైనికుడు కూడా మిగలలేదు. మే నెల ప్రారంభం వరకే ఇరాన్‌ను పూర్తిగా ఖాళీచేశాం. పోలెండులో మాత్రం జర్మనీతో రాకపోకలను కాపాడ్డానికి కొంతసేన ఉంచాము. ఈ విషయమై పోలెండుకు మాకూ ఏలాంటి అభిప్రాయ భేదాలూ కలుగలేదు. ఉత్తర కొరియాలో మిత్రరాజ్యాలతో ఒడంబడిక ననుసరించే కొన్ని సేనలను ఉంచాము.

బ్రిటన్ అమెరికా సేనలు

"కాని, యుద్ధం ముగిసి ఇంతకాలమయినప్పటికీ యూరప్, ఆసియా, దక్షిణఅమెరికాల్లో, మాజీ శత్రుదేశాలు కానిచోట్లకూడా బ్రిటిష్ అమెరికన్ సేనలింకా ఉన్నాయి. ఈ రెండు దేశాల సేనలు, విమానకేంద్రాలు ప్రపంచమంతటా ఉన్నాయి. ముఖ్యంగా అట్లాంటిక్, పసిఫిక్‌రంగాల్లో ఇంకా ఉన్నాయి.

"కొన్నిదేశాలు (అమెరికా మొదలైనవి) అర్కిటిక్ మహాసముద్రం మీదికికూడా దృష్టి మరల్చుతున్నాయి.

"ఈవిధంగా, మాజీ శత్రుదేశాలు కాని ఇతరదేశాల్లో వున్న తమ సేనల వివరాలను ఆయాదేశాలు భద్రతాసంఘానికి తెలుపవలసిందని సోవియటు ప్రభుత్వం ఆగస్టులో ఒక ప్రతిపాదన చేసింది.

"ఈఅంశంయొక్క రాజకీయ ప్రాధాన్యత మాట అలా వుంచండి. మిత్రరాజ్య ప్రణాళిక ననుసరించి మిత్రరాజ్యసమితి క్రింద కొంతసైన్యం ఉంచవలసిఉంది. మిత్రరాజ్యసమితి మిలిటరీ కమిటీ ఈ విషయం ఆలోచిస్తూంది. దీనికోసమైనా పైవివరాలను భద్రతా సంఘానికీ, మిలిటరీకమిటీకి తప్పకుండా తెలుపవలసివుంది.

"మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అమెరికా ప్రతినిధి ఆస్టిన్ సోవియటు ప్రతిపాదనను వ్యతిరేకించలేదు. పైగా, స్వదేశంలోఉన్న సేనల వివరాలుకూడా తెలుపాలని అన్నాడు. సోవియటు ఇందుకు సిద్ధమే. ఈవిధంగా సోవియటు అమెరికాలు తమ సేనలను గురించిన వివరాలు తెలుపడానికి సిద్ధంగా ఉన్నాయి" అని చెప్పి, మాలొటోవ్ తన ప్రతిపాదనను వినిపించాడు.

ప్రతిపాదన


"మిత్రరాజ్యసమితి సభ్యులు ఒక నెల రోజుల్లో ఈదిగువ విషయాలపై వివరాలను భద్రతా సంఘానికి తెలుపవలసిందని జనరల్ అసెంబ్లీ కోరాలి.

"1. మాజీ శత్రుదేశాలు కానిదేశాల్లో తమ సైన్యాలు ఎక్కడెక్కడ, ఎంతెంత ఉన్నాయి.

"2. మాజీ శత్రుదేశాల్లోకూడా తమతమ సైన్యాలు ఎక్కడెక్కడ, ఎన్నెన్ని ఉన్నాయి?

"3. మాజీ శత్రుదేశాల్లోనూ, ఇతరదేశాల్లోను విమాన, నౌకా కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఆ కేంద్రాలకు చెందిన సైన్యంలో పరాయి మిత్రరాజ్యాల సేనలెన్ని?

"4. నవంబరు మొదటి తేదీనాటి పరిస్థితులను తీసుకొని పైవివరాలను తెలియజేయాలి.



మాలొటావ్

"ఈ వివరాలన్నీ మనమందరం భద్రతా సంఘానికి తెలపాలి. ఇందుకు నిరాకరించడం తగదు. ఇతర దేశాల్లోవి మన సేనలను గురించి వివరాలను మన మిత్రరాజ్య సమితి నుండి మరుగు పరచడం ఎందుకు? భద్రతా సంఘం తన విధుల నన్నిటిని చక్కగా నెరవేర్చడానికి ఈ వివరాలవసరం. అంతేకాదు. శాంతి, అంతర్జాతీయ భద్రతలకు కూడా ఇది అవసరం" అని మాలొటావ్ అన్నారు.

ప్రజావాంఛ ఫలితమే అగ్రరాజ్య ఐక్యత

దానిపై దెబ్బ శాంతికి భంగకరం



విషిన్‌స్కీ

అమెరికన్ సామ్రాజ్యవాదుల ప్రోద్బలంతో ఆస్ట్రేలియా, క్యూబా ప్రతినిధులు వీటోసూత్రాన్ని మిత్రరాజ్య సమావేశంలో చర్చకులాగారు.

సోవియటుప్రతినిధి విషిన్‌స్కీ ఈచర్చలో పాల్గొంటూ ఇలా అన్నాడు :

"ఇక్కడ కొంతమంది ప్రతినిధులు అంటున్న మాటల, చేస్తున్న చర్యల ఉద్దేశం వారు చెబుతున్నది మాత్రమేకాదు. వారి అసలు ఉద్దేశం అగ్రరాజ్యాలమధ్యనేడున్న ఐక్యతను భగ్నం చేయడమే. శాంతికిభంగం కలిగించేవారిని ఓడించగలశక్తి అగ్రరాజ్యాలకే వుందని వీరికితెలుసు. ఆ శక్తిని కుంటుపరచడమే వీరిఉద్దేశ్యం.

ప్రపంచ ప్రజల వాంఛ

ప్రపంచ ప్రజలు అగ్రరాజ్య ఐక్యతను కోరుతున్నారు. అన్నిదేశాల కార్మికులు, కర్షకులు, సైనికులూ, అన్నివర్గాలవారూ ఈఐక్యతను ఏకకంఠంతో కోరుతున్నారు. గతచరిత్రలోని అనర్థకాలు తిరిగి ప్రాప్తించకుండా వుండాలంటే ఈఅగ్రరాజ్య ఐక్యత అత్యవసరమని గుర్తించారు. కాబట్టేవారలా కోరుతున్నారు. ఈ ప్రపంచ ప్రజావాంఛ బలమే, మాలోమాకు సిద్ధాంత విభేదాలున్నప్పటికీ ఐక్యతను నెలకొల్పింది. మాలో మాకు రాజకీయ, సిద్ధాంతవిభేదాలుండవచ్చు. కాని, కార్యాచరణలో మాకు ఐక్యతఉన్నంత కాలం అగ్రరాజ్యాలు ముందుకే సాగుతుంటాయి.

"అగ్రరాజ్యాలమధ్య ఈఐక్యతేలేకపోతే కలిగే కల్లోలంలో ప్రాణాలర్పించి, రక్త మోడ్చవలసిన భారంపడేది ఈప్రపంచప్రజా సామాన్యం మీదనే. అందువల్లనే అగ్రరాజ్యాలమధ్యవున్న ఈ ఐక్యతవిచ్ఛిన్నం కాకుండాఉండాలని వారువాంఛిస్తున్నారు. ఈ ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి జరుగుతూన్న కుట్రలు నెరవేరజాలవని ఖచ్చితంగాచెబుతున్నాను. ప్రపంచ శాంతిని పూర్తిగా భగ్నం చేయడానికే ఈ కుట్రలు జరుగుతున్నాయి.

మిత్రరాజ్యసమితి అధికారానికి అండ

"అగ్రరాజ్యాలమధ్య ఐక్యతలేనిది మిత్రరాజ్య సమితి బలమయిన సంస్థగా ఉండలేదు. లోగడ నానాజాతిసమితి ఒకటిరెండు ప్రత్యేక ప్రభుత్వాల చేతిలో కీలుబొమ్మ అయిపోయినది. అందువల్లనే ప్రపంచశాంతిని కాపాడలేక పోయింది. మిత్రరాజ్యసమితి విషయంలో ఆ పొరబాటు జరగడానికి వీల్లేదు. అగ్రరాజ్యాల ఐక్యతను ప్రాతిపదికగా తీసుకొని, మిత్రరాజ్యా లన్నిటిమధ్య ఐకమత్యాన్ని నెలకొల్పడానికే తన సర్వశక్తులను వినియోగిస్తానని సోవియట్ యూనియన్ ప్రతిజ్ఞ చేస్తూంది. ఆదృష్టితోనే, మిత్రరాజ్య ప్రణాళికలోని సూత్రాలను సోవియటు ఎల్లప్పుడూ బలపరుస్తూంది.

వ్యతిరేకుల నిజతత్వం

"ఈనాడు చిన్నరాజ్యాలపేరిట కొందరు, అగ్రరాజ్య ఐక్యతకు ముఖ్యసాధనమయిన వీటో అధికారాన్ని దారుణంగా విమర్శిస్తున్నారు. ఆస్ట్రేలియా, క్యూబా, ఫిలిప్పైన్స్, హాలెండు ప్రతినిధులు వీరిలో ముఖ్యులు. అగ్రరాజ్యాలమధ్య ఐక్యత అనవసరమని చెప్పగల సాహసం వారికిలేదు. అందువల్ల పరోక్షంగా వీటోపై దాడి సాగిస్తున్నారు.

"ఈ వీటో సూత్రాన్ని మొట్టమొదట రూజ్వెల్టు క్రైమియా సమావేశంలో సూచించాడు.

"ఇప్పుడీవీటోసూత్రంరద్దుకావాలంటేవారు, దానికి బదులుగా ఏమి సూచిస్తారు? ఈ అధికారాన్ని తరుచుగా కాకుండా, మితంగా ఉపయోగించాలని కొందరంటున్నారు. (అమెరికా వాదన.) ఇదేదో మరలవీ, ఎక్కువగా ఉపయోగిస్తే అరిగిపోయి, చెడిపోతుందని వీరి భయం కాబోలు.

"ఈ సూత్రాన్ని ఖండిస్తున్నవారిలో ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి ఇవాటూ, ఇతర ఆస్ట్రేలియా ప్రతినిధులు ప్రధానులు. కాని, శాన్ ఫ్రాన్‌సిస్కో సమావేశానికి ముందు, వాషింగ్టన్ సమావేశంలో ఈ సూత్రాన్ని బలపరిచినవారిలో ఈ ఇవాట్ ఒకరు. శాన్ ఫ్రాన్‌సిస్కోలో అతను ప్లేటు పూర్తిగా మార్చివేశాడు."

వీటో అధికారాన్ని ఖండిస్తున్న ఈ ఆస్ట్రేలియా ప్రతినిధులే, ఫాసిస్టు ఫ్రాంకోను కాపాడడానికి భద్రతాసంఘంలో ఎలా ప్రయత్నిస్తున్నారో విషిన్‌స్కీ ఉదహరించాడు.

వీటోసూత్రాన్ని ఇండియా బలపరిచింది

'వీటో' సూత్రంయొక్క ప్రాధాన్యతను గుర్తించి ఇండియా ప్రతినిధి కె. పి. యస్. మీనన్ ఇలా మాట్లాడాడు:

"సిద్ధాంతరీత్యా, యీ అధికారం ప్రజాతంత్ర పద్ధతిగా పైకి కనబడకపోయినా, యీనాటి అంతర్జాతీయపరిస్థితుల్లో ఇదితప్పనిసరి.

"యుద్ధకాలంలో అగ్రరాజ్యాల మధ్య ఉండిన ఐక్యతను, శాంతికాలంలోకూడా కొనసాగింప జేయాలనే, ఉద్దేశంతోనే వీటో సూత్రం అమలు జరుపబడింది.

"కొంతమంది ఈ అధికారాన్ని ఉపయోగిస్తున్నారంటే, యీనాడు అంతర్జాతీయ రంగంలోఉన్న కలతలవల్లనే అది జరుగుతూంది. అవి తొలగిపోతే వీటో అవసరమే తగ్గిపోతుంది.

"ఈలోగా ఈకలతలను ఇంకా తీవ్రం చేయగలఏవవీ చేయకుండా ఉండడం రాజకీయ వేత్తల, ముఖ్యంగా పత్రికల విధి.

"వెనుకటి నానాజాతిసమితి చేసిన పొరపాటు లేవీ మనం చేయకుండా ఉండేలా జాగ్రత్తపడాలి."

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ఆశయాలు

మారిస్‌థోరే వివరణ

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మారిస్‌థోరే 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' విలేఖరితో ఈ దిగువ విషయం తెలిపాడు.



"ఆర్థికంగా జర్మనీ యూరప్‌లో ప్రప్రథమ స్థానం ఆక్రమించాలని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఈవాదనను మేము పూర్తిగ తృణీకరిస్తున్నాము. రూర్ ప్రదేశాన్ని (జర్మన్ పరిశ్రమలకు వెన్నెముక) అంతర్జాతీయం చేయాలనీ, సార్ ప్రాంతాన్ని ఫ్రెంచి ఆర్థిక వ్యవస్థలో చేర్చాలనీ, మా కోరిక. జర్మనీలో ఫాసిజాన్ని సమూలంగా నాశనం చేయాలి. మిలిటరీ దురాక్రమణ విధానం అక్కడ తిరిగి తలెత్తకుండా, ఆయుధ పరిమితిని అమలుజరపాలి.

బ్రిటన్‌తో స్నేహం

"బ్రిటన్ ఫ్రాన్సులమధ్య స్నేహసంబంధాలు బాగుపడాలనే మాకమ్యూనిస్టుపార్టీ కోరుతూంది. ఈ రెండు దేశాలూ, ఒకరి క్షేమాన్ని ఒకరు గుర్తించడంద్వారా, జర్మనీ సమస్యను న్యాయంగా పరిష్కరించడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది.

"ప్రస్తుతం బ్రిటన్ రూర్ రాష్ట్రపు బొగ్గును ఫ్రాన్సుకు సప్లయి కాకుండా ఎందుకు అరికడుతూందో, ఫ్రాన్సు పునర్నిర్మాణానికి అవిధంగా ఎందుకు అవాంతరాలుకలిగిస్తూందో మాకే అర్థంకావడంలేదు.

ప్రజాస్వామ్య స్థాపన

"ప్రభుత్వ నిర్వహణలో, ఇప్పటి పార్లమెంటరీ పద్ధతుల్లోనే ప్రజాతంత్రాన్ని నెలకొల్పడానికి, ప్రజాతంత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి, కమ్యూనిస్టుపార్టీ తోడ్పడింది. తద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. ఎక్కడో ఒకటి రెండు చోట్ల తప్ప, ఈనాడు ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం ఉరకలేస్తూంది. 1917 లో రష్యాలో, సోషలిజాన్ని నెలకొల్పడానికి కమ్యూనిస్టుపార్టీ విప్లవం సాగించక తప్పిందికాదు. కాని, ఈనాడు ఇతర మార్గాల్లోకూడా సోషలిజాన్ని స్థాపించగల అవకాశాలు కనబడుతున్నాయి. ఏవి ఎలాగున్నా, ఈవిషయంలో ప్రతిదేశమూ స్థానిక పరిస్థితులనుబట్టి, మార్గాలాలోచించాలి. ప్రజాసామ్యంలో ఉన్నతస్థాయికి, అభివృద్ధికి, సమాజంలో అందరికీ న్యాయం కలిగించడానికి, తమకు తగినమార్గాన్ని ఫ్రెంచి ప్రజలే నిర్ణయించుకోగలరని మేము మొదటినుండీ చెబుతూవచ్చాము. అభివృద్ధివిరోధకులతో పోరాటం లేనిది అభివృద్ధి శూన్యమని చరిత్రచాటుతూంది. అభివృద్ధికిమార్గం పూలబాటకాదు; శ్రమపడాలి. చెమటోడ్చాలి. ఎన్నో అవాంతరాలను గడచిపోవాలి."

ఇటలీలో సోషలిస్టు - కమ్యూనిస్టు ఐక్యత

అక్టోబర్ 27 వ తేదీన ఇటలీలో కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీలు రోమ్‌నగరంలో ఒక ఒడంబడిక చేసుకొన్నాయి. ఆ ఒడంబడికి, ఈ క్రింది కార్యక్రమానికై కృషిచేయాలని ఉద్దేశింపబడింది.

(1) ఇంకా మిగిలివున్న ఫాసిస్టుశక్తులను పూర్తిగా నిర్మూలించడం. ఫాసిస్టురాజ్యాన్ని పునరుద్ధరింపజేసే ప్రయత్నాలన్నిటినీ ఎదుర్కొని పోరాడటం. (2) ప్రజాతంత్ర రిపబ్లిక్‌ను స్థిరపరచి రక్షించడం. పౌర హక్కులను కాపాడటం. (3) పరిశ్రమలలో సంస్కరణలు తీసుకురావడం. పెద్దపెద్దబ్యాంకులు గుత్తపరిశ్రమలు మొదలయిన వాటిని ప్రభుత్వపరం చేయడం. ప్రభుత్వోద్యోగుల నియామకంలో మార్పు తేవడం, పరిశ్రమలలో పనివారలతివసంఘాలను నియమించడం. (4) పెద్ద పెద్ద ఎస్టేట్లను రద్దుచేసి భూమిని పంచడం. సహకార పద్ధతులపై వ్యవసాయక్షేత్రాలలో ఉత్పత్తిని పెంపొందించడం. (5) ప్రస్తుత జీవితప్రమాణాన్నిబట్టి కాయకష్టంచేసే కార్మికులకు, మేధస్సుతోపనిచేసే వారికి జీతాలు హెచ్చించాలి. పెన్షన్లు ఈయాలి: (6) కార్మికులకు అందరికీ పని చూపించుతూ, కనీస జీతాన్ని నిర్ణయించుతూ ఒక కార్మిక చట్టాన్ని తీసుకురావడం. అవిధంగా కార్మికునికి మానవుడుగా వుండవలసిన గౌరవాన్ని కల్గించడం. (7) కార్మికులయొక్క జీతాలవిలువను, పెన్షనువిలువను, చిన్న చిన్న పెట్టుబడుల విలువను రక్షించాలి. (నోట్ల ముమ్మరంవల్ల వీటివిలువతగ్గి వీరు బాధపడుతున్నారు.) అందుకు ఇటలీ నాణెం విలువ పడిపోకుండాచూడాలి ఇందుకైధనవంతులపై కఠినంగా పన్నులు వేయాలి. పెట్టుబడిదారుల పెట్టుబడినుండి 'లెవీ' వసూలు చేయాలి. (8) ఇటలీ తనపన్నుల విధానంలో మార్పు చేవాలి. దేశంమొత్తంమీద ఉత్పత్తిస్థాయిని హెచ్చించాలి. ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందేటట్లుగా, తన విదేశాంగనీతిని నిర్ణయించుకోవాలి. అంతర్జాతీయశాంతిభద్రతలను కాపాడేటటువంటి, ప్రపంచమంతటా కార్మికసంఘాల ప్రజల ఐక్యతను రక్షించేటటువంటివిదేశాంగ విధానం అవలంబించి ఇటలీ శాంతిని కాపాడాలి.

పార్లమెంటరీ వ్యవహారాలను చూడటానికి, ఒక్కొక్కపార్టీనుండి ముగ్గురు ప్రతినిధులతోగూడిన, సోషలిస్టు - కమ్యూనిస్టు కేంద్రసంఘం ఒకటి ఏర్పడుతుంది. సోషలిస్టు మంత్రులూ కమ్యూనిస్టు మంత్రులూ తమ మీటింగులకు తమతమ పార్టీకార్యదర్శులను ఆహ్వానించి సమిష్టిగా అందరూ చర్చించుతారు. రానున్న ఎన్నికలకు దేశమంతటా, స్థానిక సమన్వయ కమిటీలను ఏర్పరచుతారు. ఇలా ఏర్పరచిన కమిటీలే మ్యునిసిపల్ ఎన్నికలలో అభ్యర్థుల పేర్లను నిర్ణయించాలి.

ఈఒడంబడిక, సోషలిస్టుల కమ్యూనిస్టుల మధ్య ఇదివరకున్న మైత్రిని మరింత బలపరిచింది. ఇటలీ ఫాసిజంనుంచి విముక్తి అయిన నాటినుంచీ, రెండుపార్టీల పలుకుబడి క్రిందనున్న కార్మిక సంఘాలలోనూ సోషలిస్టులూ కమ్యూనిస్టులూ కలసి పనిచేస్తున్నారు. ఈనాటి ఒడంబడిక మరింత సత్ఫలితాలను కల్గించుతుంది.

గత జూన్ ఎన్నికలలో సోషలిస్టులూ కమ్యూనిస్టులు 100కి 40 వోట్లు సంపాదించారు. వచ్చే వేసవిలో జరుగనున్న ఎన్నికలలో సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఎక్కువ విజయాలను సాధించుతారనుట స్పష్టం. ఇటీవల జరిగిన మ్యునిసిపల్ ఎన్నికల విజయమే ఇందుకు నిదర్శనం. ఇటలీ మ్యునిసిపల్ ఎన్నికలలో సోషలిస్టు-కమ్యూనిస్టులు అఖండ విజయం సంపాదించారు. (వివరాలింకారాలేదు.)

ఈ ఎన్నికల ఫలితాలేమి తెలియజేస్తున్నాయి? ఇటలీలో బ్రిటిష్ - అమెరికన్ సామ్రాజ్యవాదులు అవలంబించే విధానం దెబ్బతిన్నది. బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదులు, కమ్యూనిస్టులనుండి సోషలిస్టులను విడదీయాలని ప్రయత్నించారు. తమ సామ్రాజ్యవాద పంథాను అమలు జరిపించడానికి ఇటలీలో క్రిస్టియన్ డెమాక్రటిక్ పార్టీపై పెద్ద ఆశలు పెట్టుకొన్నారు. కాని బ్రిటిష్ అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆటలు సాగవని యీ ఎన్నికల ధోరణి తెలియజేస్తుంది.

ఇంతేగాక, ట్రీస్టీ విషయమై ఇటలీ ప్రభుత్వం నేరుగా యుగోస్లావియాతో చర్చించడం కూడా ఇదే వ్యక్తపరుస్తోంది.

ఇటలీలో కార్మికవర్గ ఐక్యత, భవిష్యత్ ఇటలీ పురోభివృద్ధికి ఒక ఆశారేఖ.

దక్షిణాఫ్రికా భారతీయసమస్య

అంతరంగిక సమస్య అని స్మట్సు బుకాయింపు

న్యాయ, రాజకీయ ఉపసంఘంలో విజయలక్ష్మి పండిట్ జవాబు

న్యూయార్కు, నవంబర్ 21

మిత్రరాజ్యసమితి న్యాయ, రాజకీయ ఉపసంఘం ముందు, దక్షిణాఫ్రికాలో భారతీయులపట్ల ఆ దేశ ప్రభుత్వం ఎలా అమానుషంగా ప్రవర్తిస్తున్నదీ విమర్శించుతూ,విజయలక్ష్మీ పండిట్ ఉపన్యసించారు.

"ఇది ఒక్క న్యాయచట్టాలకు సంబంధించినది మాత్రమే కాదు. ఈ సమస్య రాజకీయ సమస్య. ఇది రెండు దేశాలకు సంబంధించినది మాత్రమే కాదు: దాదాపు ఇది ప్రపంచ సమస్య.

"ఇది ఏదో గృహ వ్యవహారం అనీ, అక్కడే సర్దుబాటు చేసుకొంటే సరిపోతుందనీ, అనుకోడం పొరబాటు. మిత్రరాజ్యాలు తమ సమిష్టి జ్ఞానాన్ని ఉపయోగించి, న్యాయంకోసం ధర్మంకోసం పాటుబడాలి. ఇందుకు తమ రాజనీతిజ్ఞతను ప్రకటించాలి.

"దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను మిత్రరాజ్య అసెంబ్లీయే చర్చించాలని మేము ఎందుకు కోరుతున్నామంటే, దక్షిణాఫ్రికా చేసిన 'మాలపల్లి'బిల్లు, మిత్రరాజ్య ప్రణాళికనే ఉల్లంఘించుతోంది. ఇంతేగాక ఆ చట్టం, మిత్రరాజ్యసభ్యులయిన రెండుదేశాలమధ్య అప్పుడే స్నేహసంబంధాల వినాశగొట్టింది.

"భారతదేశంలో పరిస్థితులకన్న దక్షిణాఫ్రికాలో పరిస్థితులు బాగున్నవన్న వాదనలో అర్థంలేదు. భారతదేశంలోని పరిస్థితులకన్నా, దక్షిణాఫ్రికాలో పరిస్థితులు బాగున్నాయంటూ, తెల్లవారికి మరికొన్ని జాత్యహంకార హక్కులను ఈయమనడం సబబుకాదు.

"భారత దేశంలోని సాంఘిక మతాచారాలను మేముసమర్థించడంలేదు. వాటిని పోగొట్టడానికే మేం కృషిచేస్తున్నాం. కాని, దక్షిణాఫ్రికా ప్రభుత్వంవలె సమర్థించు కోడంలేదు. ఇండియాలో అంతర్ధానమయిపోతున్న సాంఘిక దురాచారాలను ఉదాహరణగా చూపించి, దక్షిణ ఆఫ్రికాలో పాతదురాచారాలను నిలబెట్టడంగాని, కొత్తవి తెచ్చిపెట్టడంగాని సమర్థనీయంకాదు.

"తమదేశంలో తమ దేశస్థుల విషయమై ఎలాంటి చట్టాన్నైనా దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసుకోవచ్చుననే లీగల్ వాదన సమర్థనీయంకాదు. ఎందువల్లనంటే, 'మాలపల్లి' బిల్లువల్ల ఆఫ్రికా, ఇండియాల మధ్య స్నేహ సంబంధాలు తెగిపోయాయి. ఇంతేగాక, ఈ వివాదం జాతి విద్వేషానికి చెందినది. ఒకజాతి తనన్యాయమైన హక్కుల గురించి పోరాడుతోంది. మరొకజాతి అన్యాయమైన దురహంకారపు కోరికలను కోరుతోంది. ఈ సమస్య ఇండియా, దక్షిణాఫ్రికాలకు మాత్రమే సంబంధించినదిగా గాకుండా విస్తృతమైనది.

"దక్షిణాఫ్రికా భారతీయులు, దక్షిణాఫ్రికా దేశీయులు కాదని మేమనడంలేదు. అంతమాత్రాన వారిపట్ల మాకు నైతికంగా రాజకీయంగా గలబాధ్యతలను వదలుకోలేము. ఇండియానుండిమొదటవెళ్ళిన భారతీయులను వారికీ వారి తర్వాత సంతతికి సమానహోదా సమానహక్కులూ ఉంటాయనేపంపించారు.

"మొదట భారతీయులను వేరుగాఉంచే మూత్రాన్ని ట్రాన్స్‌వాల్‌లో ప్రవేశ పెట్టినప్పటినుండీ, మేముదానిని వ్యతిరేకించుతూనేవచ్చాం. ఇలా భారతీయులను అస్పృశ్యులుగాచూడటం మాజాతీయ ప్రతిష్ఠకుభంగకరమే. అయినా ఇదొక్కటేగాదు మేము చూచేది. ఇలా భారతీయులను వేరుగాఉంచడం అనేది సామాన్యమానవ పౌరహక్కుకే భంగకరం. తన ఇష్టం వచ్చిన చోట, తనకున్న సాధన సంపత్తితో నివసించడానికే వీలులేకుండా వ్యక్తిస్వాతంత్ర్యాన్ని ఇదిభంగపరచుతుంది."

తర్వాత స్మట్సు తన చర్యలను సమర్థించుకొంటూ పెద్ద ఉపన్యాసం గావించాడు. దక్షిణాఫ్రికా సమస్య కేవలం అంతరంగికమైనదనీ, దానిపై తీర్పు చెప్పగల అధికారం మిత్రరాజ్యసమితికి లేదనీ, స్మట్సు వాదించాడు. దక్షిణాఫ్రికా భారతీయుల స్థితి, భారతదేశంలోకన్నా ఎంతో బాగున్నదట.

ఈ విషయాన్ని అంతర్జాతీయ న్యాయస్థానముందుపెట్టి, ఇది "అంతరంగిక విషయం" అవునో కాదో తీర్పు చెప్పించాలి అని తీర్మానం ప్రతిపాదించాడు.

దీనిపై అధ్యక్షుడు, మిత్రరాజ్య రాజకీయ లీగల్ కమిటీల ఉపసంఘాన్ని ఒక దానిని వేయాలని సూచించాడు.

ఈ సూచనను మాన్‌విలిస్కీ తీవ్రంగా ఎదిరించాడు. ఈ సమస్యపై తక్షణం చర్చించడం అవసరం అన్నాడు. దక్షిణాఫ్రికా ప్రభుత్వం మిత్రరాజ్య ప్రణాళికలోని అనేక సూత్రాలను ఉల్లంఘించింది అని అన్నాడు. తక్షణమే దీనిపై చర్చించడం సమితికి క్షేమకరం అని అన్నాడు.

వైట్ రష్యా ప్రతినిధి, మాన్విలిస్కీని బలపరిచాడు. భారతీయులకు దక్షిణాఫ్రికాలో జరుగుచున్న అవమానాలను ఖండించాడు. మాలపల్లి చట్టాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం రద్దుచేసుకొని మిత్రరాజ్య ప్రణాళికను అది గౌరవించాలనికోరాడు. చాగ్లా చేసిన ప్రతిపాదనను బలపరచుతున్నామన్నాడు.

తర్వాత చైనా, యుగోస్లావియా, ఈజిప్టు, ఇరాన్ ప్రతినిధులు, ఇండియాను బలపరచుతూ ఉపన్యసించారు

ఎట్టి నిర్ణయం తీసుకోకుండా సభ వాయిదా వేయబడింది.

నైజాం దుష్ప్రచారానికి జన్మభూమి దోహదం

మనసోదరులు 90లక్షలమంది తెలంగాణా ప్రజలు నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా చావు బ్రతుకుల సమరం సాగించుతున్నారు. బ్రిటిషు ఆంధ్రలో బ్రిటిషుసామ్రాజ్యవాదుల బానిసత్వానికి వ్యతిరేకంగాపోరాడుతున్న మనం తెలంగాణా సోదరులకు తోడ్పడటం మనవిధి.

దారుణ హత్యాకాండ

1938-39 లో మైసూరు దివానుగావుండి మీర్జా యిస్మాయిల్ అచటి సంస్థాన ప్రజావుద్యమాన్ని అణచడానికి చేసినకుట్రలు, దారుణచర్యలు మనకందరకు తెలపినవే. ఐ. సి. యస్. వుద్యోగి, బ్రిటిషుసామ్రాజ్య వాదులకు నమ్మినబంటు ఆతడు.

చైతన్యం పొందుతున్న తెలంగాణా ప్రజలపైన సర్ మీర్జా ఇస్మాయిల్ దారుణ హత్యాకాండ ప్రారంభించాడు. రైతాంగాన్ని పీడించే దేశముఖులు, జాగీర్దారులతో కలసి, నైజాం పోలీసులు కడవెండి, బాలేముల, పాత సూర్యాపేట గ్రామాలలో తుపాకులు పేల్చారు. 4 గురు ప్రాణాలు బలిగొన్నారు. చాలమందిని గాయపరిచారు. వందలకొలది ప్రజాసేవకులను అరెస్టు చేస్తున్నారు. ఆకునూరు, మాచిరెడ్డిపల్లి వగైరా చోట్ల తెలుగు ఆడపడచులను మానభంగం చేశారు. పాత సూర్యాపేటలో ఒక స్త్రీని చెట్టుకు కట్టి హింసించారు. 100 మంది ఆంధ్రమహాసభ నాయకులపైన డిటెన్షను వారంట్లు వున్నాయి. 1000 మంది పైగా కార్యకర్తలపై కేసులు జరుగుతున్నాయి.

దేశముఖులకు, జాగీర్దార్లకు వ్యతిరేకంగా రైతులు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులు, నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణాప్రజలు సాగించుతున్న పోరాటాలను చూచి, సర్ మీర్జా యిస్మాయిల్ గాభరా పడుతున్నాడు. ప్రజల ఐకమత్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నాడు.

సర్ మీర్జా యిస్మాయిల్ కుట్రలు

సర్ మీర్జా ఒకవైపున ప్రజా పోరాటాలను అణచడానికి మిలటరీదళాలను ప్రయోగించుతున్నాడు. రెండోవైపున స్టేట్ కాంగ్రెసునాయకులను ప్రజావుద్యమాలనుండి దూరంచేయడానికి మంతనాలు చేస్తున్నాడు.

అక్టోబరు నెలలో సమావేశమై స్టేట్ కాంగ్రెసు, సంస్కరణలకు వ్యతిరేకంగా సత్యాగ్రహం జరపాలని తీర్మానించింది. సంస్థాన ప్రజల ఒత్తిడి, తెలంగాణాలో నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజాపోరాటాలవల్ల స్టేట్ కాంగ్రెసు అఖిల భారత కాంగ్రెసునాయకులు, సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు డాక్టర్ పట్టాభిగారు సర్ ఇస్మాయిల్‌తో రాజీబేరాలకు ప్రాకులాడుతున్నా వారి వలహాలను త్రోసిపుచ్చింది. సత్యాగ్రహ తీర్మానం చేసింది.

కాని మీర్జాఇస్మాయిల్ తన విచ్ఛిన్న

'జన్మభూమి' మన జన్మభూమికే ద్రోహం చేస్తూంది

ప్రయత్నాలను అంతటితో వదలలేదు. విమానంపైన ఢిల్లీకి పరుగెత్తాడు. నెహ్రూ, గాంధీజీలతో రాయబారాలు జరిపాడు.

కాంగ్రెసునాయకుల లొంగుబాటు

స్టేటుకాంగ్రెసు అధ్యక్షులైన స్వామీ రామానంద తీర్థను, మితవాద నాయకులైన వైద్యా, రామాచారి, మాడపాటి రామచంద్రరావు వగైరాలను కాంగ్రెస్ హైకమాండు ఢిల్లీకి పిలిపించింది. బ్రిటిషు సామ్రాజ్యవాదులతో రాజీబేరాలు సాగించుతున్న కాంగ్రెసు హైకమాండుకు, హైదరాబాద్ సంస్థానంలో ప్రజా విప్లవంరావడంయిష్టంలేదు. బ్రిటిషువారి బంటు సర్ యిస్మాయిల్‌తో రాజీచేసికోమని స్టేటుకాంగ్రెసుపైన ఒత్తిడి తెచ్చారు. స్టేటు కాంగ్రెసు సత్యాగ్రహం వాయిదా వేసింది. రామానందతీర్థ ప్రజాస్వామ్య సూత్రాన్ని భావి ఆశయంగా అంగీకరించితే చాలని ప్రకటించాడు. నిపుణుల కమిటీ సంస్కరణలు తయారుచేయాలనీ, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని క్రమంగా సాధించుకుంటామనీ చెప్పుకున్నారు.

దీనినిబట్టి ఒకటి స్పష్టంగా తేలుతుంది. కాంగ్రెసు హైకమాండు రగుల్కొనుచున్న సంస్థాన ప్రజాపోరాటంపైన చన్నీళ్ళు చల్లింది. దీని ఫలితంగా స్టేటు కాంగ్రెసు నాయకులు బాధ్యతాయుత ప్రభుత్వంకోసం సత్యాగ్రహ పోరాటం మానివేసింది. సర్ మీర్జా ఇస్మాయిల్ దయాదాక్షిణ్యాలకోసం ఎదురుచూస్తూకూర్చుంది. కనీసం నైజాం నిరంకుశత్వానికి బలిఅవుతున్న ప్రజలకు సానుభూతయినా ప్రకటించలేదు. దౌర్జన్యాలను ఎదిరించి పోరాడుతున్న ఆంధ్రమహాసభకు అభివందనాలైనా తెలుపలేదు.

కారణం ఏమిటి? సర్ మీర్జాకు కోపం వస్తుందేమోనని భయం! రాజీ బేరాలు చెడిపోతాయేమోనని జంకు!

మతకలహాలకు ప్రయత్నం

సర్ మీర్జా ఒకవైపున స్టేటుకాంగ్రెసుతో, కాంగ్రెసు హైకమాండుతో రాజీ మంతనాలు సాగించుతున్నాడు. రెండోవైపున ఇత్తిహాదుల్ ముస్లిమీనుల ద్వారా మతకలహాలు రెచ్చగొట్టి ప్రజాపోరాటశక్తులను విచ్ఛిన్నం చేయాలని నైజాం ప్రభుత్వం కృషిచేస్తూంది. ఔరంగాబాదులో, వరంగల్లులో యీ విధమైన ఘటనలను రెచ్చగొట్టారు. ఔరంగాబాద్‌లో ఇది ఒకని మరణానికి కూడా కారణమయింది. ఇలా రెచ్చగొట్టబడే మతకలహాల రక్తంలో ప్రజా విప్లవాన్ని ముంచివేయాలని నైజాం ప్రభుత్వం కుట్ర చేస్తూంది. నైజాం నిరంకుశత్వం అంతమొందాలని కోరేవారందరూ ఆంధ్రాభి

మానం తమ హృదయంలో లేశమైనా వున్నవారంతా యీ కుట్రలను బట్టబయలు చేయాలి, సర్ మీర్జా ఎత్తుల లోని ప్రమాదాన్ని, నైజాం ప్రభుత్వ దుండగాలను ప్రజలందరికి చాటాలి. తెలంగాణా సోదరులకు సాధ్యమైనంత సహాయం చేకూర్చవలసి వుంటుంది.

నిరంకుశత్వానికి 'జన్మభూమి' దోహదం

కాని దురదృష్టవశాత్తు తెలుగుపత్రికలు నైజాంలోని మన తెలంగాణా సోదరులు జరుపుతున్న వీరోచిత పోరాటాల వార్తలను ప్రకటించడంలేదు. అచట ప్రజలకు ఇచటి ప్రజలం చేయవలసిన కనీస ధర్మాన్ని నెరవేర్చడం లేదు. నైజాం ప్రభుత్వం అసోసియేటెడ్ ప్రెస్‌ద్వారా బాలేముల కాల్పుల గురించి అబద్ధపువార్త ప్రచారం చేస్తే దానినే ప్రకటించాయి. తరువాతనైనా సత్యం తెలసికోడానికి ప్రయత్నించలేదు. కనీసం సవరణనైనా వేయలేదు.

"జన్మభూమి" ఔరంగాబాద్ మతకలహవార్తను, బాలేముల వార్తను కలగా పులగం చేసి నైజాం ప్రభుత్వానికి అనుకూలపడేలాగా వేసింది. కమ్యూనిస్టులు ఆయుధాలతో దాడి చేయడం వల్ల పోలీసుల కాల్పవలసి వచ్చిందని ప్రకటించి నైజాం ప్రభుత్వానికి ఏజెంటుగా పనిచేసింది. ఒక కోటి తెలంగాణ సోదరులకు ద్రోహం చేసింది.

దేశముఖ్‌ల ఏజన్సీ

17 వ తేదీ "జన్మభూమి" పత్రికలో 14 వ తేదీన సూర్యాపేట నుంచి వచ్చినట్లుగా ఒక వార్త ప్రకటించబడింది. దానికి 'నైజాంలో కమ్యూనిస్టుల దారుణ కృత్యాలు' అని హెడ్డింగు పెట్టింది. సూర్యాపేటలో కాంగ్రెసు కార్యకర్తలపై కమ్యూనిస్టులు కర్రలతో దాడిచేశారని వార్తాసారాంశం.

"వెలుగుతున్న పెట్రొమాక్సు లైటును పగలగొట్టి; గాంధీ, నెహ్రూ, సుబాస్ పటముల చితుకగొట్టిపోయినట్లు తెలియవస్తోంది" అని కల్లిబొల్లి వార్తను ప్రకటించింది.

అనేకచోట్ల ప్రజలపై పోలీసులు కాల్పులు కాలుస్తూంటే, తెలుగు పడుచులను అవమానం చేస్తూంటే ఆవార్తలను గమనించటానికి, ప్రాముఖ్యమిచ్చి ప్రకటించి సోదర తెలంగాణా ప్రజలకు సాయం చేయాలని బుద్ధికితోచని 'జన్మభూమికి' యీ అబద్ధాలను ప్రకటించడం ఆశ్చర్యంగావుంది. దీనికి కారణం ఏమిటి? ఆవార్తనే సాకల్యంగా పరిశీలించితే అసలు రహస్యం బయటపడుతుంది. చూడండి:

"గడ్డం నారాయణరెడ్డి దేశముఖుగారి యింటి తలుపులపై కర్రలతో గొట్టారట"

"కొత్తగూడెం ఇంద్రసేనారెడ్డి దేశముఖ్ గారినీ, జి. సీతారాంరావుగారిని, అక్కినపల్లి వీరభద్రయ్యగారిని చంపెదమని బెదిరించినట్లు శ్రీ మేకా కనకయ్యగారి యింటిపైకిపోయి రెండు జెండాలను కట్టినట్లుకూడా తెలుస్తోంది." అని వార్త.

ఈ వార్తలో పేర్కొన్నవారంతా దేశముఖులు, వారి యేజంట్లు. అనగా యిచటి జమీందారులవలెనే తెలంగాణాలో నైజాం ఏజెంట్లుగా వుండి రైతాంగాన్ని దోచుకొంటున్న దేశముఖుల పక్షం వహించుతూంది "జన్మభూమి". కమ్యూనిస్టులు ఆ దేశముఖులను బెదిరించుతున్నారని తెలియవస్తున్నట్లు వార్త ప్రకటించింది. ప్రజలను దోచుకుంటూ నైజాం నిరంకుశత్వానికి దోహదం చేసే దేశముఖులకు 'జన్మభూమి' 'కాంగ్రెసు కర్తల' బిరుదులను ప్రదానం చేసింది. దేశముఖులకు ముఖపత్రంగా పనిచేసింది.

19 వ తేదీ సంపాదకీయంలో జన్మభూమి యింకో అడుగు ముందుకు వేసింది. సర్. మీర్జా ఇస్మాయిల్‌కు లొంగి సత్యాగ్రహ వుద్యమాన్ని ఆపివేసినందుకు స్టేటు కాంగ్రెసును అభినందించింది.

"స్టేట్ కాంగ్రెసు రాజకీయ నేతృత్వాన్ని ప్రకటించి ఈ పాచికను విసిరింది. దీని బదులు పాచికను విసరవలసినది సర్ మీర్జా ఇస్మాయిల్. ఈ పాచికను-ఆయన ప్రజలకు మిత్రుడు. విసురుతాడో లేక ఒక ప్రతీపవాదిగా వాదతాడో చూడవలసి వుంది" అని ముగించింది.


సర్ మీర్జా తనపాచికను యిదివరకే ప్రయోగించాడు. స్టేటు కాంగ్రెసును కాంగ్రెసు హైకమాండునుకూడ బుట్టలో వేసుకున్నాడు. ప్రజా పోరాటాలను నడుపుతున్న ఆంధ్ర మహాసభపైన, కమ్యూనిస్టుపార్టీపైన, తెలంగాణా ప్రజలపైన పోలీసులను, మిలటరీని పుసిగొల్పాడు. తెలంగాణా ప్రజలస్వాతంత్ర్య సమరాన్ని మత కలహాలలో ముంచివేయాలని కుట్రలు పన్నుతున్నాడు.

ప్రజా పోరాటాలను వదలి రాజీ బేరాలు సాగించుతూ, నైజాం దయాధర్మభిక్షంకోసం ఎదురుచూస్తున్న స్టేట్ కాంగ్రెసు, సైన్యాలకు దూరంగా కూర్చున్న సేనానివంటిది. ప్రజావుద్యమాలను విచ్ఛిన్నం చేయడానికి పూనుకొన్న సర్ మీర్జా యిస్మాయిల్‌కు, రక్తపిపాసికి, ప్రజలకు మిత్రుడు అని బిరుదు యిచ్చి "జన్మభూమి" పత్రిక తెలంగాణా ప్రజలకు ద్రోహం చేస్తూంది.

దేశముఖులను కాంగ్రెసు కార్యకర్తలు'గామూ, మన తెలుగు ప్రజలపై దారుణ హింసాకాండ జరుపుతున్న సర్ మీర్జాను ప్రజలకు మిత్రుడు'గానూ చిత్రించిన "జన్మభూమి" పత్రిక తెలుగు ప్రజలమాతన్న జన్మభూమికే ద్రోహం చేస్తూంది.

— మద్దుకూరి చంద్రశేఖరరావు

వేవెల్ చేతిలోని వేట కుక్కలు






ధర్మాపురం వాలంటీర్ దళం 17 వ తేదీన దేవరుప్పులపై దాడిసల్పినప్పుడు ఆగ్రామస్తులకు సహాయంవెళ్ళి పోరాడారు ←

★

17 వ తేదీన దేవరుప్పుల ప్రజలకు సహాయం చేయడానికి వెళ్ళిన కదవెండి వాలంటీర్ దళం. వీరిలో ఒకడైన మందడి సోమిరెడ్డి తుపాకికాల్పులవల్ల చనిపోయాడు. →







(1) దండా ముత్తయ్య (నింగారం) 16 వ తేదీ పాతసూర్యాపేటవద్ద మిలిటరీ కాల్పులవల్ల కాలు విరిగిపోయింది. (2) కామారెడ్డిగూడెం వాలంటీర దళం దేవరుప్పుల ప్రజలకు సహాయంవెళ్ళారు. మొదటివాడు ఆ గ్రామ ఆంధ్రమహాసభ అధ్యక్షుడు ఓబ్బా కనకయ్య. ఈ యనపైనే 11 తేదీ దేశముఖురౌడీలు హత్యాప్రయత్నం చేశారు. 3 వ వాడు పాపిరెడ్డి-17 వ తేదీ కాల్పులలో మరణించాడు.

Edited, Printed & Published by Katragadda Ragopala rao at the Prajasakti Press, Moghalarajapuram, Bezwada.
Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE